వాసవి
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం : fb.com/vaartha Digital
Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
23-5-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 111 పేజీలు: 12 వెల: 6.50


ఇడి అన్ని హద్దులు దాటేసింది: 'సుప్రీం'

కేరళలో మళ్లీ విజృంభిస్తున్న కరోనా

5లో



గురువారం విజయవాడలో జీవ వైవిధ్యంపై ప్రచురించిన పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న డి.సిఎం పవన్

# ప్రతి జిల్లాలో బయో డైవర్సిటీ పార్కు

## ప్రతి గ్రామంలో పల్లెవనం

### సనాతన ధర్మం మతోన్మాదం కాదు: డిప్యూటీ సిఎం పవన్

**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రకృతిని పరిరక్షించుకుంటేనే మనం ఉంటాం. చెట్లు తొలగించడం కాదు. ప్రతిఒక్కరు మొక్కలు నాటడం అలవాటు చేసుకోవాలి. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, అటవీ పర్యావరణశాఖ మంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. ప్రకృతి నుంచి తీసుకోవడం కాదు. ఇవ్వడానికి అలవాటు పడాలని పిలుపునిచ్చారు. నేటి సమాజంలో ప్రకృతి నుంచి తీసుకోవడమే కానీ ఇవ్వడం

>>2

# పంటలవారీగా సాగు ప్రణాళిక

- డిమాండ్ ఉన్న పంటలనే రైతులు వేయాలి
- హెచ్డీ బర్లే పొగాకుకు ఈ యేడాది క్రాప్ హాలిడే
- ప్యూర్ జ్యూస్‌లపై జిఎస్టీ తగ్గింపునకు కృషి: సిఎం చంద్రబాబు

**విజయవాడ, మే 22, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో పంటల సాగు అనేది జాతీయ, అంతర్జాతీయ మార్కెట్ల డిమాండ్‌కు అనుగుణంగా జరగాలని, ఇందుకు సంబంధించి పంటల వారీ సాగు ప్రణాళికపై వ్యవసాయ శాఖ ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఏ పంటలు ఎంతమేర విస్తీర్ణంలో సాగు చేయాలో రైతులకు ముందే చెప్పడం వల్ల డిమాండ్‌సప్లయ్ మధ్య సమతూకం ఉంటుందన్నారు. అలాగే కేవలం డిమాండ్ ఉన్న పంటల్ని మాత్రమే సాగు చేస్తే రైతులు నష్టపోకుండా పోకుండా ఉంటారని అన్నారు. క్రాప్ ప్లానింగ్ అనేది చాలా శాస్త్రీయంగా జరగాలని, జాతీయ అంతర్జాతీయ పరిణామాలు, మార్కెట్లు, దిగుబడులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆర్టీజీఎస్, వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. వ్యవసాయ రంగంలో రైతులు ఎదుర్కొంటున్న స్వల్పకాలిక, దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం క్యాబినెట్ సబ్ కమిటీ దృష్టిపెట్టాలన్నారు. కమిటీలోకి కొత్తగా మంత్రులు గొట్టిపాటి రవికుమార్, రామానాయుడును సభ్యులుగా తీసుకున్నారు. పొగాకు, కోకో, మామిడి, ధాన్యం రైతుల సమస్యలపై సిఎం క్యాంపు కార్యాలయంలో గురువారం అధికారులు, మంత్రులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు.

**అవసరాన్ని బట్టి ప్రభుత్వం ద్వారా కోకో కొనుగోళ్లు :** రైతుల దగ్గర ఉన్న కోకో పంట నిల్వలను కేజీ రూ. 500కు కంపెనీల ద్వారా కొనుగోళ్లు జరిపేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. రూ.500 కన్నా తక్కువకు రైతులు పంట అమ్మాల్సిన అవసరం లేదని... అవసరమైతే ప్రభుత్వం ద్వారా నేరుగా కొనుగోళ్లు జరపాలని చెప్పారు. ప్రస్తుతం 1,200 మెట్రిక్ టన్నుల నుంచి 1500 మెట్రిక్ టన్నుల కోకో నిల్వలు ఉన్నాయని... వీటిలో 600 మెట్రిక్ టన్నులు మాత్రమే రైతుల దగ్గర ఉన్నాయని వాటిని మాత్రమే కొనుగోళ్లు చేయాల్సి ఉందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు.

**హెచ్డీ బర్లే పొగాకు నిల్వల వివరాల నమోదు :** సుమారు 20,000 మిలియన్ కేజీల మేర రాష్ట్రంలో రైతుల దగ్గరున్న హెచ్డీ బర్లే పొగాకు నిల్వలను కొనుగోళ్లు చేసేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులకు నిర్దేశించారు. డిమాండ్ లేనందున రైతులు నష్టపోకుండా ఉండడానికి ఈ ఏడాది హెచ్డీ బర్లే పొగాకు రకానికి క్రాప్ హాలిడే ప్రకటిస్తున్నట్టు అధికారులు చెప్పారు. రైతుల దగ్గర హెచ్డీ బర్లే రకం పొగాకు నిల్వలు ఎంత ఉన్నాయనే దానిపై యాప్ ద్వారా కచ్చితమైన వివరాలు



సేకరించాలని చెప్పారు. టొబాకో బోర్డులో ఇందుకు సంబంధించి సెల్ ఏర్పాటు చేసి రోజువారీ కొనుగోళ్ల వివరాలను నమోదు చేస్తున్నామని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. మరోవైపు హెచ్డీ బర్లే, వైట్ బర్లే రకాలను టొబాకో బోర్డులో చేర్చాల్సిందిగా ముఖ్యమంత్రి ఇప్పటికే కేంద్ర వాణిజ్య శాఖ మంత్రికి

>>2

# రాష్ట్రంలో సంక్షేమం ఊసేలేదు..

## విజయసాయిరెడ్డి అమ్ముడుపోయారు: మాజీ సిఎం జగన్

**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ఖజానాను ప్రైవేట్ వ్యక్తులకు తాకట్టు పెట్టారని మాజీ సిఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆరోపించారు. వైకాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఇందులో భాగంగా అయన రాష్ట్రంలో జరుగుతున్న వివిధ అంశాల మీద ఆయన ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లుతెలిపారు. ఆయనవివిధంశాలపై ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ,వాటికి సంబంధించి పవర్ పాయింట్ ప్రజంటేషన్ చేసారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇక నాణేనికి రెండో వైపులా.. కూటమి ప్రభుత్వం గురించి ప్రజలకు వాస్తవాలను తెలియజేసే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న సచివాలయం, అసెంబ్లీ భవనాలు సరిపడా ఉన్నప్పటికీ, 53 లక్షల చదరపు అడుగుల పైచిలుకు విస్తీర్ణంతో కొత్త నిర్మాణాలు చేపట్టాల్సిన అవసరం ఏముందని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అనవసరపు వ్యయంతో పాటు, కాంట్రాక్టులు కట్టబెట్టి ఆర్థిక ప్రయోజనాలు పొందడానికే ఈ భారీ నిర్మాణాలకు తెరలేపుతున్నారని ఆరోపించారు. ప్రస్తుతం తాత్కాలిక అసెంబ్లీ, సచివాలయం ఆరు బ్లాకుల్లో

>>2



# 26కు 'సీమ'లోకి రుతు పవనాలు!

## భారీ వర్షసూచన

**విజయవాడ,మే 22,ప్రభాతవార్త ప్రతినిధి:** నైరుతి రుతుపవనాలు మే 23 లేదా 24 నాటికి కేరళలోకి ప్రవేశించడానికి అత్యంత అనుకూల పరిస్థితులు ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపింది. 26 నాటికి రాయలసీమ మీదుగా ఆంధ్రాలోకి ప్రవేశిస్తాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇకపోతే వచ్చే 2,3రోజుల్లో రాష్ట్రంలో పలుచోట్ల భారీ వర్షాలు కురుస్తాయని తెలిసింది.తూర్పు మధ్య అరేబియా సముద్రం మీదుగా ఉత్తర కర్ణాటక-గోవా తీరాల నుండి కోస్తాంధ్రవరకు సముద్ర మట్టా

>>2

# ఢిల్లీలో సిఎం చంద్రబాబు

## రెండు రోజులు పర్యటన, నేడు పలువురు కేంద్ర మంత్రులతో భేటీ

**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు రెండ్రోజుల పర్యటన కోసం అమరావతి నుంచి ఢిల్లీకి గురువారం బయలుదేరి వెళ్లారు. శుక్రవారం ఈ నెల 23వ తేదీన ఏడుగురు కేంద్ర మంత్రులతో సీఎం భేటీ కానున్నారు. రాష్ట్రానికి సంబంధించి పలు ప్రాజెక్టులు, కేంద్ర పథకాలపై మంత్రులతో చర్చించి సహకారం కోరనున్నారు. అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, నిర్మలా సీతారామన్, ప్రహ్లాద్ జోషి, అశ్వినీ వైష్ణవ్, సిఆర్ పాటిల్, జితేంద్ర సింగ్‌లతో ముఖ్యమంత్రి భేటీ కానున్నారు. డిఫెన్స్ పరిశ్రమలు, స్పేస్ మాన్యుఫాక్చరింగ్ పరిశ్రమలు, ఎలక్ట్రానిక్ తయారీ పరిశ్రమలు, పోలవరం బనకచర్లకు కేంద్ర సాయం, ప్రతి ఇంటికీ తాగునీరు, రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టులు, తదితర అంశాలపై సీఎం చంద్రబాబు కేంద్ర మంత్రులతో ప్రధానంగా చర్చించనున్నారు. సిఎం ఢిలీ పర్యటన షెడ్యూల్ ఉదయం 10గంటలకు పునరుత్పాదక ఇంధనశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషితో సిఎం భేటి కానున్నారు. ఉదయం 11 గంటలకు రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సమావేశం కానున్నారు.

మధ్యాహ్నం 12 గంటలకు జలశక్తిశాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో, మధ్యాహ్నం ఒంటిగంటకు సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్‌తో సమావేశంలో పాల్గొంటారు. సాయంత్రం 3గంటలకు ఆర్థికశాఖ మంత్రి

>>2






గురువారం రాజస్థాన్‌లోని బికనీర్‌లో కర్ణిమాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ప్రధాని మోడీ

## పంటలవారీగా సాగు ప్రణాళిక

>> లేఖ రాశారు. అలాగే ఈ వారం తన ఢిల్లీ పర్యటనలో కేంద్ర మంత్రులతో రైతాంగ సమస్యలపై చర్చిస్తానని సిఎం తెలిపారు.

**మ్యాంగో జ్యూస్ వినియోగం పెంచేలా చర్యలు**

మ్యాంగో పల్ప్‌కు సంబంధించి ఆర్డర్లు రాకపోవడంతో మామిడి రైతులు ఆందోళన చెందకుండా తక్షణమే పల్ప్ ప్రాసెసింగ్ కంపెనీలు కొనుగోళ్లు జరిపేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. అయితే పాతనిల్వలు కంపెనీల దగ్గర మిగిలి పోవడంతో కొత్తగా కొనుగోళ్లు చేయడానికి ఆస్కారం లేకుండా పోయిందని అధికారులు వివరించారు. అలాగే పల్ప్ ప్రాసెసింగ్ కంపెనీలకు బ్యాంకులు రుణాలు ఇవ్వకపోవడం కూడా ఇందుకు కారణమైందన్నారు. ఈ సమస్య పరిష్కారానికి పల్ప్ ప్రాసెసింగ్ కంపెనీలకు బ్యాంకులు రుణాలు ఇచ్చేలా అధికారులు చూడాలని సిఎం అన్నారు. ప్యూర్ జ్యూస్‌లపై సైతం కేంద్ర ప్రభుత్వం 40 శాతం జీఎస్టీ విధించడంతో మామిడి కొనుగోళ్లు మందగించాయని... ప్యూర్ జ్యూసెస్‌కు జీఎస్టీ తగ్గించేలా కేంద్రంతో సంప్రదింపులు జరపాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. అలాగే మ్యాంగో పల్ప్ జ్యూస్ వినియోగం పెంచేందుకు మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు అందించడంతో పాటు... తిరుమలకు వచ్చే భక్తులకు టిటిడి మ్యాంగో జ్యూస్ అందించే అంశాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి సూచించారు.

**వరి, టొమాటా రైతుల సమస్యపైనా చర్చ**

టొమాటో పంట గురించి కూడా ముఖ్యమంత్రి చర్చించారు. రాష్ట్రంలో టొమాటో ప్రాసెసింగ్ యూనిట్లు పెరిగేలా ప్రోత్సహించి... రైతులు ఆశించిన ధర వచ్చేలా చూడాలని అధికారులకు ముఖ్యమంత్రి చెప్పారు. మరోవైపు ధాన్యం సేకరణలో ఎలాంటి సమస్య లేదని, ఏ ప్రాంతాల్లో అయితే తడిచిన ధాన్యం ఉందో వాటిని కూడా కొనుగోలు చేశామని అధికారులు ముఖ్యమంత్రికి చెప్పారు. ఈ సమీక్షలో మంత్రులు అచ్చెన్నాయుడు, నాదండ్ల మనోహర్, గొట్టిపాటి రవి, రామానాయుడు, పయ్యావుల కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

**ఢిల్లీ బయలు దేరిన వెళ్ళిన సిఎం చంద్రబాబు**

గురువారం తన వ్యక్తిగత కార్యాలయంలో వివిధ సమీక్షలు,సమావేశాల్లో పాల్గొన్న సిఎం చంద్రబాబు సాయంత్రం ఢిల్లీ బయలు దేరి వెళ్లారు. ఢిల్లీలో ఆయనకు ఎపికి చెందిన కేంద్రమంత్రులు కూటమి ఎంపీలు ఘనస్వాగతం పలికారు.అక్కడ నుంచి ఆయన జనపథ్‌లోని తన నివాసగృహానికి చేరుకున్నారు.ఈ రాత్రి అక్కడే బస చేసారు.ఈ నెల 23న ఢిల్లీలో ఏడుగురు కేంద్రమంత్రులతో చంద్రబాబు భేటీకానున్నారు.,ఈ నెల 24న నీతి ఆయోగ్ పాలక మండలి భేటీకి హాజరవుతారు.తిరిగి 24న ఢిల్లీ నుంచి నేరుగా సీఎం కుప్పం వెళ్లనున్నారు.

## బయో డైవర్సిటీ పార్కు

>> అలవాటు లేకుండా పోయిందని అన్నారు. ప్రకృతిని రక్షించుకుంటే.. ప్రకృతి మనల్ని రక్షిస్తుందని తెలిపారు. మన రాష్ట్రంలోనూ అటవీ భూములు ఆక్రమించుకునే వారు ఉన్నారు... కొత్తగా అడవులు సృష్టించాలన్న ఆలోచన ఉన్నవారు కరవయ్యారన్నారు. జీవ వైవిధ్యాన్ని కాపాడేందుకు మన ఇంటి నుంచే మొదటి అడుగు వేయాలని కోరారు. జీవ వైవిధ్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం తరఫున ప్రతి జిల్లాలో ఒక బయో డైవర్సిటీ పార్కు, ప్రతి గ్రామంలో ఒక పల్లెవనం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గురువారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ పర్యావరణం అంటే కేవలం మొక్కలకు సంబంధించిన విషయం కాదు. అది మన జీవన శైలి. ప్రకృతిని పరిరక్షించుకుంటేనే పర్యావరణ సమతౌల్యం సాధ్యపడుతుంది. ప్రకృతి పరిరక్షణకు మనం ఏమైనా చేయాలి అనుకుంటే ముందుగా ఉన్నదాన్ని చెడగొట్టకుండా ఉంటేచాలు. నా వరకూ నేను 8 ఎకరాల పొలంలో దున్నడం మానేసి అక్కడ సహజంగా మొక్కలు పెరిగే ఏర్పాటు చేశాను.మన సంస్కృతి చెప్పే వసుధైక కుటుంబం ప్రతి జీవికి బతికే హక్కు కల్పిస్తుంది. జీవ వైవిధ్యాన్ని పరిరక్షించుకోవడానికి మన వంతు మనం చిన్న చిన్న పనులు చేస్తే చాలు. ప్రకృతి విధ్వంసం ప్రమాదకరం. దాన్ని సరిదిద్దుకోకపోతే సమస్త మానవ జాతి నష్టపోతుంది. మొక్కలు నాటితే దాన్ని ఆధారంగా చేసుకుని ఎన్నో జీవులు వస్తాయి. మనతో పాటు సమస్త జీవరాశులు బతకాలన్నదే జీవ వైవిధ్యం తాలూకు సారాంశం. జీవ వైవిధ్యాన్ని పెంచడం మనందరం బాధ్యతగా స్వీకరించాలి.మన పూర్వీకులు చెట్లను పూజించే వారు. నదులను దేవతలుగా భావించేవారు. సనాతనధర్మం అంటే మతోన్మాదం కాదు.. ప్రకృతిలో మమేకమయ్యే జీవన విధానం. ప్రకృతిని కాపాడుకోవడం మన బాధ్యత. మనిషి చేసే విధ్వంసం ఊహించని స్థాయిలో ఉంది. తూర్పు కనుమలలో మనకున్న శేషాచలం, నల్లమల, పాపికొండలు జీవ వైవిధ్యానికి నిలయాలు. అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్రతి జిల్లాలో ఒక బయో డైవర్సిటీ పార్కు, ప్రతి గ్రామంలో ఒక పల్లెవనం ఏర్పాటు చేస్తాం. ప్రతి ఒక్కరు తమవంతు బాధ్యతగా మొక్కలు నాటాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి బయో డైవర్సిటీ బోర్డు ఛైర్మన్ నీలాయపాలెం విజయకుమార్, ఏపీటీఎస్ ఛైర్మన్ మోహన్ కృష్ణ, బోర్డు మెంబర్ సెక్రెటరీ రామకృష్ణ, అటవీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.అనంతరాము, ఏపీ ఎఫ్.డి.సి. ఎండీ ఆర్.పి. ఖజురియా తదితరులు పాల్గొన్నారు.

## స్లీపర్ సెల్స్‌పై విచారణ చేయండి

### డిజిపికి హైకోర్టు ఆదేశం

**విజయవాడ,మే 22,ప్రభాతవార్త ప్రతినిధి:** పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో రాష్ట్రంలో 'స్లీపర్ సెల్స్'గా వ్యవహరిస్తున్న వ్యక్తులను గుర్తించేందుకు విచారణ జరపాలని డిజిపిని హైకోర్టు ఆదేశించింది. పిటీషనర్లు సమర్పించిన వివరాలను పరిగణనలోకి తీసుకొని స్లీపర్‌సెల్స్ పై విచారణ జరిపి,నివేదిక ఇవ్వాలని స్పష్టం చేసింది.తదుపరి విచారణను వాయిదా వేసింది. లిటిగేషన్ పిటిషన్ లో ప్రతివాదిగా ఉన్న ఎన్ఐఎకు కూడ నోటీసులు జారీ చేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.హరినాథ్ ఈ ఉత్తర్వులిచ్చారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం కేంద్ర నిఘా వర్గాల సమాచారం ప్రకారం... పాకిస్తాన్-ఐఎస్ఐకి చెందిన పలువురు స్లీపర్ సెల్స్‌గా భారత్‌లో ఉన్నారని, అందులో కొందరు నంద్యాల, గుంటూరు, కడప తదితర ప్రాంతాల్లో ఆశ్రయం పొందుతున్నారని పేర్కొంటూ న్యాయవాది ఎస్.గౌతమి ప్రొద్దుటూరుకు చెందిన ఎ.శివకుమార్ హైకోర్టులో వ్యాజ్యాలు దాఖలు చేశారు.

### తల్లికి వందనం రూ.15వేలు

## వచ్చేనెల జమ

**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర విద్యార్థులకు కూటమి ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. తల్లికి వందనం కింద కుటుంబం చదువుకుంటున్న పిల్లలందరికీ ఒక్కొక్కరికి రూ.15వేల చొప్పున బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా వాగ్దానంచేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఓ విద్యా సంవత్సరం కూడ ముగిసింది. ఇంకా తల్లికి వందనం పథకం క్రింద డబ్బు జమ చేయక పోవడంపై పలు విమర్శలు వస్తున్నాయి. స్కూళ్లు తెరిచేలోగా తల్లుల అకౌంట్‌లోకి రూ.15వేలు జమ చేయను న్నట్లు ప్రభుత్వం తెలిపింది. సంక్షేమ పథ కాల వార్షిక క్యాలెండర్ విడుదల చేయాలని సిఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు.అందులో ఏనెలలో ఏ పథకం అమలు చేస్తామనే వివరాలు ప్రజలకు తెలియచేయాలని అన్నారు. తల్లికి వందనం పథకం కింద స్కూళ్లు తెరిచేలోగా విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాల్లోకి రూ.15వేలు జమ చేస్తామని సిఎం చంద్రబాబు అన్నారు.

## సిఎం చంద్రబాబు

>> నిర్మలా సీతారామన్‌తో సిఎం భేటీ కానున్నారు. సాయంత్రం 4 గంటలకు కేంద్ర హోంమంత్రి అధ్యక్షతన కొత్త క్రిమినల్ చట్టాల అమలుపై సమీక్షకు హాజరుకానున్నారు. రాత్రి 9గంటలకు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీశాఖ మంత్రి అశ్వినీవైష్ణవ్‌ను కలవనున్నారు. 24న భారత్ మండపంలో జరిగే నీతిఆయోగ్ పాలక మండలి సమావేశానికి సీఎం, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ హాజరుకానున్నారు.



కల్నల్ మన్‌ప్రీత్‌సింగ్‌కు కీర్తిచక్ర పురస్కారం మరణానంతరం గురువారం న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో వారి కుటుంబసభ్యులకు ప్రదానం చేస్తున్న రాష్ట్రపతి ముర్ము

## అబద్ధపు హామీలతో పనిచేస్తున్న ప్రభుత్వం

### మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

**ఒంగోలు, మే 22, ప్రభాతవార్త :** మాయ మాటలు, అబద్దపు హామీలతో చంద్రబాబునాయుడు ప్రభుత్వం రాష్ట్రంలో పని చేస్తుందని మాజీ మంత్రి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రీజియన్ కోఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావు అన్నారు. ఒంగోలులో వైసీపీ జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో రైతుల పట్ల కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో వ్యవసాయం దండగా అని మాట్లాడిన చంద్రబాబునాయుడు మాటకి తగినట్టుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంలో రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో మార్క్‌ఫెడ్ ద్వారా రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డిది అని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన గిట్టుబాటు ధరలు కల్పించాలని ఆయన కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పొగాకు రైతులకు సరైన గిట్టుబాటు ధర కల్పించి పొగాకు రైతులను ఆదుకోవాలని కోరారు. లేని పక్షంలో రైతుల ఆగ్రహానికి కూటమి ప్రభుత్వం గురి కాక తప్పదని హెచ్చరించారు. పొగాకు రైతులకు అండగా నిలిచేందుకు ఈనెల 28వ తేదీన వైసీపీ పార్టీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి పొదిలి పట్టణానికి రానున్నారని తెలియజేశారు. వైసీపీ జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పొగాకు రైతులు గిట్టుబాటు ధరలు లేక ఆందోళన చెందుతున్న తరుణంలో పొగాకు రైతులకు అండగా నిలిచేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తమ పోరాటాన్ని చేస్తుందని అందులో భాగంగా ఈనెల 28వ తేదీ పొదిలి పట్టణానికి జగన్‌మోహన్‌రెడ్డి రానున్నట్లు ఆయన తెలిపారు. పొదిలి నందు పొగాకు వేలం కేంద్రాన్ని ఆయన పొగాకు రైతులతో కలిసి పరిశీలిస్తారని జిల్లాలోని పొగాకు రైతులతో పాటు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి కోరారు.

## జమ్ముకాశ్మీర్ మాజీ గవర్నర్‌పై సిబిఐ ఛార్జ్‌షీట్!

**శ్రీనగర్, మే 22:** కిరు జలవిద్యుత్ ప్రాజెక్టులో రూ.2,200 కోట్ల సివిల్ పనుల కేటాయింపులో అవినీతి ఆరోపణలపై జమ్మూ కశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్‌తో పాటు మరో ఐదుగురిపై గురువారం కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ) చార్జిషీట్ దాఖలు చేసింది. మూడేళ్ల దర్యాప్తు తర్వాత సీబీఐ తన నివేదికను ప్రత్యేక కోర్టుకు సమర్పించింది. జమ్మూ కశ్మీర్ ప్రభుత్వ అభ్యర్థన మేరకు సీబీఐ ఏప్రిల్ 2022లో కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. సత్యపాల్ మాలిక్ ఆగస్టు 2018 నుంచి అక్టోబర్ 2019 వరకు జమ్మూ కశ్మీర్ గవర్నర్‌గా కొనసాగారు. ఈ వైపు సీబీఐ చార్జిషీట్ దాఖలు చేసిన తర్వాత ఆయన ఆసుపత్రిలో చేరారు. ఈ విషయాన్ని ఆయన సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. తాను ఎవరితోనూ మాట్లాడలేని స్థితిలో ఉన్నానని ఇన్‌స్టా పోస్ట్‌లో పేర్కొన్నారు. తనకు చాలామంది శ్రేయోభిలాషుల నుంచి ఫోన్‌కాల్స్ వస్తున్నాయని.. వాటికి తాను సమాధానం చెప్పలేకపోతున్నానన్నారు. మాలిక్ 2018 ఆగస్టు 23 నుంచి 2019 అక్టోబర్ 30 వరకు జమ్మూ కశ్మీర్ గవర్నర్‌గా ఉన్నారు. కిరు జల విద్యుత్ ప్రాజెక్టుకు సంబంధించిన రెండు ఫైల్స్‌ను అప్రూవ్ చేసేందుకు తనకు రూ.300కోట్ల లంచం ఆఫర్ చేశారని ఆయన వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. గతేడాది సిబిఐ సోదాల తర్వాత తనపై వచ్చిన అవినీతి ఆరోపణలను ఆయన ఖండించారు. తానే ఫిర్యాదు చేస్తే తన ఇంట్లో సోదాలు నిర్వహించడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. తనపై వచ్చిన ఆరోపణలను ఆయన ఖండించారు. అవినీతికి పాల్పడిన వారిపై దర్యాప్తు చేయడానికి బదులుగా సీబీఐ తన నివాసంపై దాడులు చేసిందని మాలిక్ పేర్కొన్నారు.

## ప్రభుత్వ వైద్య కళాశాలలకు ఎన్ఎంసి నోటీసులు

**విజయవాడ,మే 22,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో సుమారు 15 ప్రభుత్వ వైద్య కళాశాలల్లో బోధకుల కొరత,ఇతర లోపాలపై జాతీయ వైద్య కమీషన్(ఎన్ఎంసీ) సంజాయిషీ నోటీసులు జారీ చేసింది. ఇతర రాష్ట్రాల్లోని కళాశాలలకూ ఇదే విధంగా నోటీసులు పంపింది. రాష్ట్రంలోని కళాశాలలకు వచ్చిన నోటీసుల్లో డిపార్ట్‌మెంట్ల వారీగా ప్రొఫెసర్లు/ట్యూటర్ల కొరతను ప్రధానంగా ప్రశ్నించింది. క్లినికల్ అండ్ పారా క్లినికల్ విభాగాల్లో ఫాకల్టీ తక్కువగా ఉండటంపై ఆక్షేపణ తెలియచేసింది. నిర్ణీత సంఖ్యలో పడకలు లేవని, విద్యార్థులకు శరీర నిర్మాణాన్ని నేర్పించేందుకు మృతదేహాలు తగిన సంఖ్యలో లేవని, మైనర్,మేజర్ శస్త్రచికిత్సన గురించి వివరాలు సమర్పించలేదని, అనుభవంలేని భోధకులున్నారంటూ ఆయా ప్రిన్సిపాళ్లకు పంపిన నోటీసుల్లో ఎన్ఎంసి స్పష్టం చేసింది. ఈ నెల 5నుండి నోటీసులు వస్తున్నట్లు ఓ ప్రిన్సిపాల్ తెలిపారు.విజయవాడ లోని ప్రభుత్వ వైద్య కళాశాలలోని 19 డిపార్ట్‌మెంట్లలో ఫ్యాకల్టీ/రెసిడెంట్/ట్యూటర్లు తక్కువగా ఉండటంపై వివరణ కోరింది. భోధన సిబ్బంది ఆదాయ వివరాలు డిక్లరేషన్‌ద్వారా సమర్పించకపోవడంపై పలుకళాశాలలను తప్పుబట్టింది. ఎస్వీఎంసీ(తిరుపతి) వారు పంపిన కమ్యూనిటీ మెడిసిన్ వీడియో ఫైలు తక్కువ సైజులోపంపాలని పేర్కొనడం గమనార్హం. ప్రిన్సిపాళ్లు ఇచ్చే వివరణలకు అనుగుణంగా ఎన్ఎంసి తదుపరి చర్యలు తీసుకోనుంది. వివరణలు సంతృప్తికరంగా లేకుంటే, కిందటేడాది మాదిరిగానే జరిమానా విధించే అవకాశం ఉంది.

## కొత్త రేషన్ కార్డులకు వివాహ ధ్రువీకరణ పత్రం తప్పనిసరి కాదు..

### రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల

**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** కొత్త రేషన్ కార్డు పొందాలంటే వివాహ ధృవీకరణ పత్రం తప్పనిసరి అంటూ జరుగుతున్న ప్రచారంపై ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందించారు. రేషన్ కార్డుల జారీకి ఎట్టి పరిస్థితుల్లోనూ పెళ్లి సర్టిఫికెట్ గానీ, పెళ్లి పత్రిక గానీ, వివాహానికి సంబంధించిన ఫొటోలు గానీ అవసరం లేదని ఆయన తేల్చి చెప్పారు. ఈ విషయంలో క్షేత్రస్థాయిలోని సిబ్బంది ఎలాంటి పొరపాట్లకు తావివ్వకూడదని ఆదేశించారు. విజయవాడ సివిల్ సప్లై భవన్ నందు పౌర సరఫరా శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డు కోసం ఎవరు దరఖాస్తు చేసుకున్నా తప్పనిసరిగా స్వీకరించాలన్నారు, ఏవైనా సందేహాలుంటే క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని అధికారులకు సూచించారు.రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన పనిలేదని మంత్రి నాదెండ్ల భరోసా ఇచ్చారు. దరఖాస్తు అందిన 21 రోజుల్లోగా సమస్యను పరిష్కరించి కార్డులు జారీ చేస్తామని ఆయన స్పష్టం చేశారు. విజయవాడలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్ పలు కీలక విషయాలను వెల్లడించారు.రాష్ట్రంలో అర్హులైన 4.24 కోట్ల మందికి జూన్ నెలలో ఉచితంగా రేషన్ కార్డులు (స్మార్ట్‌రైస్‌కార్డులు) జారీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఇందుకు సంబంధించిన పూర్తి సమాచారం తమ వద్ద సిద్ధంగా ఉందని, పంపిణీ ప్రక్రియలో ఎలాంటిలోపాలు లేకుండా చర్యలుతీసుకుంటున్నామని అన్నారు. ప్రభుత్వం సామాన్యులకు మరింతచేరువగా ఉంటూ, సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగుతోందని చెప్పారు. ఇందులో భాగంగానే క్యూఆర్ కోడ్‌తో కూడిన స్మార్ట్ రైస్‌కార్డులను అందిస్తామని, దీనికోసం వివిధ ప్రభుత్వ శాఖలు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేస్తున్నాయని వివరించారు.కుటుంబ సభ్యుల్లో ఎవరినైనా వయసుతో నిమిత్తం లేకుండా రేషన్ కార్డులో చేర్చుకునే వెసులుబాటు కల్పిస్తున్నట్లు మంత్రి మనోహర్ తెలిపారు. అయితే, కార్డు నుంచి పేర్ల తొలగింపునకు మాత్రం ప్రస్తుతం మరణించిన వారి వివరాలను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు. అంతేకాకుండా, రేషన్ కార్డులో కుటుంబ పెద్ద (హెడ్ ఆఫ్ ది ఫ్యామిలీ) పేరు మార్చుకునేందుకు కూడా అవకాశం కల్పిస్తున్నామన్నారు. కార్డులో నమోదైన తప్పుడు వివరాలను సరిచేసుకునేందుకు గతంలో ఉన్న జాయింట్ కలెక్టర్ స్థాయి వరకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, ఇకపై తహసీల్దార్ స్థాయిలోనే పరిష్కరించుకునేలా సులభతరం చేశామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. రేషన్ కార్డులు దాఖలు చేసే ప్రక్రియలో ప్రజలు ఎదుర్కొంటున్న సాంకేతిక సమస్యలను పరిష్కరించుటకు గాను కొంత వెసులుబాటును కల్గించబడును.ప్రభుత్వం వారు తీసుకున్న నిర్ణయం అత్యంత సున్నితమైనందున, లబ్దిదారులకు ఎటువంటి అసౌకర్యము కల్గకుండా నిత్యావసరసరుకుల పంపిణీ నిర్వహించాన్నారు.ప్రజా పంపిణీ వ్యవస్థకు సంబందించి ప్రస్తుతం అమల్లో ఉన్న మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్ల ద్వారా సరుకులను పంపిణీ చేసే విధానాన్ని నిలిపివేస్తూ, గతంలో మాదిరిగానే చౌక ధర దుకాణాల ద్వారా నేరుగా సరుకులను పంపిణీ చేసే విధానాన్ని పునరుద్ధరించేందుకు వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు పౌర సరఫరాల శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.రేషన్ కార్డుదారులు ఇచ్చిన ఫీడ్బ్యాక్ ప్రకారం 25 మంది నిత్యావసర సరుకులు అందకపోవడం, 26 మంది ఎండియు ఆపరేటర్లు అధిక ధరలు వసూలు చేయడం వంటి ఫిర్యాదులు చేశారు. అదనంగా, ప్రతి మూడు ఎండియు ప్రాంతాలను 15 -17 రోజుల్లో మాత్రమే కవర్ చేయడం, వస్తువుల మళ్లింపు (288 కేసులు నమోదు), మరియు ఆపరేటర్ల కొరత వంటి సమస్యలు ఈ పథకం రద్దుకు కారణాలయ్యాయి. దీపం2 పథకం క్రింద మొదటి ఫేజ్‌లో దాదాపు 99, 700 మంది లబ్దిపొందారు. ఉచిత గ్యాస్ సిలిండర్ సౌకర్యాన్ని వినియోగించుకోవడం జరిగింది. దీపం2 ఫేజ్ టూ అమల్లో బాగంగా ఇప్పటికే దాదాపు 70 లక్షల మంది ఉచిత గ్యాస్ సిలిండర్ కోసమై బుక్ చేసుకోవడంజరిగింది.ఫేజ్3లో ముందుగానే గ్యాస్ రాయితీ సొమ్మును లబ్దిదారులఖాతాలో జమయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## రాష్ట్రంలో సంక్షేమం ఊసేలేదు..

>> సుమారు 6 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్నాయని జగన్ గుర్తుచేశారు. అన్ని హెచ్ఓడీ కార్యాలయాలు, సచివాలయంలోని సిబ్బంది మొత్తం కలిపినా 12 వేల మందికి మించి లేరని, వారంతా ఇప్పటికే ఉన్న 6 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలోనే విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. అలాంటప్పుడు, కొత్తగా 53 లక్షల 57 వేల 389 చదరపు అడుగుల విస్తీర్ణంలో సచివాలయం, హెచ్ఓడీ కార్యాలయాలు నిర్మించాల్సిన ఆవశ్యకత ఏముందని ఆయన నిలదీశారు. సిబ్బంది సంఖ్య పెరగనప్పుడు, ఇంత భారీ విస్తీర్ణం ఎందుకు? ప్రస్తుతం ఉన్న భవనాలు సరిపోవా? అని జగన్ ప్రశ్నించారు. హైదరాబాద్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ కట్టించిన నూతన సచివాలయం కూడా అన్ని హెచ్ఓడీ కార్యాలయాలతో కలిపి 8 లక్షల 58 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలోనే ఉందని జగన్ పోల్చి చెప్పారు. అంతకంటే చాలా రెట్లు అధిక విస్తీర్ణంలో ఎపిలో సచివాలయం నిర్మించాల్సిన అవసరం ఎందుకొచ్చిందని ఆయన అన్నారు. కేవలం అమరావతిని ఇలాగే కొనసాగించాలని, తద్వారా నిరంతరాయంగా కాంట్రాక్టులు పొందుతూ, ఆర్థిక లబ్ధి పొందాలనేదే ఈ ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోందని వైఎస్ జగన్ విమర్శించారు. అలాగే మనం యుద్ధం చేస్తోంది చంద్రబాబుతోనే కాదు.. చెడిపోయిన కొన్ని సామాజిక మాధ్యమాలతో అంటూ వ్యాఖ్యానించారు.

రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డిపై మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ మీడియా సమావేశంలో సంచలన ఆరోపణలు చేశారు. విజయసాయిరెడ్డి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుకు పూర్తిగా లొంగిపోయారన్నారు., ఆయన కూటమికి మేలు చేసేందుకే కీలక నిర్ణయాలు తీసుకున్నారని జగన్ ధ్వజమెత్తారు. "విజయసాయిరెడ్డి లాంటి వ్యక్తులు చేసే ప్రకటనలకు ఏం విలువ ఉంటుంది? ఆయన చంద్రబాబుకు లొంగిపోయిన మరో వ్యక్తి" అని తీవ్రస్థాయిలో విమర్శించారు. రాజ్యసభ సభ్యుడిగా విజయసాయి రెడ్డికి ఇంకా మూడున్నర సంవత్సరాల పదవీకాలం మిగిలి ఉందని, అయినప్పటికీ కేవలం చంద్రబాబు నేతృత్వంలోని కూటమికి ప్రయోజనం చేకూర్చేందుకే ఆయన తన పదవికి రాజీనామా చేశారని జగన్ ఆరోపించారు.ప్రస్తుత పరిస్థితుల్లో వైకాంగ్రెస్‌పార్టీకి తగినంత ఎమ్మెల్యేల బలం లేనందున, విజయసాయిరెడ్డిని మళ్లీ రాజ్యసభకు పంపించే అవకాశం లేదన్న విషయం ఆయనకు కూడా తెలుసని జగన్ అన్నారు. "తన రాజీనామా వల్ల చంద్రబాబు కూటమికి మేలు జరుగుతుందని తెలిసి, తన మూడున్నరేళ్ల పదవీకాలాన్ని ఆ కూటమికి, ప్రలోభాలకు లోనై అమ్ముకున్నారు. అలాంటి వ్యక్తి ఇచ్చే స్టేట్మెంట్లకు ఏం విలువ ఉంటుంది?" అని జగన్ ప్రశ్నించారు.

**స్కాములకు అడ్డాగా రాష్ట్రం**

రాష్ట్రంలో లిక్కర్, ఇసుక, క్వార్ట్జ్, మైనింగ్, సిలికా వంటి అన్ని రంగాల్లో మాఫియాలు రాజ్యమేలుతున్నాయని జగన్ ఆరోపించారు. మైనింగ్ నుంచి రాష్ట్రానికి ఒక్క రూపాయి కూడా రావడం లేదు. చంద్రబాబు ప్రైవేట్ వ్యక్తులకు దోచిపెడుతున్నారు. 4గంటల పీక్‌అవర్ కోసమంటూ 24 గంటలకు యూనిట్‌కు రూ.4.60 చొప్పున విద్యుత్ కొనుగోలు ఒప్పందం చేసుకున్నారు. మా హయాంలో రూ.2.49కే విద్యుత్ కొన్నాం, రాష్ట్ర ఖర్చు తగ్గించాం. ఇప్పుడు విద్యుత్ కొనుగోలులోనూ పెద్ద స్కామ్ జరిగింది అని ఆయన వివరించారు. ఉర్సా అనేసంస్థకు బిడ్‌లేకుండా రూ.2 వేల కోట్ల విలువైన భూమిని అప్పనంగా కట్టబెట్టారని, అమరావతి పేరుతో దోపిడీ స్కాములకు పరాకాష్టగా నిలిచిందని జగన్ ఆరోపించారు. తాము కూటమి ప్రభుత్వం గురించి ప్రజలకు వాస్తవాలను తెలియజేసే ప్రయత్నం చేస్తున్నామని, తమయుద్ధం చంద్రబాబుతోనే కాకుండా, చెడిపోయిన ఎల్లో మీడియాతో కూడా అని ఆయన వ్యాఖ్యానించారు.

## వారం - వర్జ్యం

తేది : 23-05-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
వైశాఖ మాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
ఏకాదశి రా.10.26
ఉత్తరాభాద్ర మ.3.58
వర్జ్యం రా.2.51-4.19
దు.8.12-9.04, 2) మ.12.31-మ.1.23
శుభసమయం : ఉ.9.10-9.40
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** పాత మిత్రులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు. విందు, వినోదాలలో పాల్గొంటారు. వస్తుసేకరణ.

**వృషభం:** ఆర్థిక అభివృద్ధి సాధిస్తారు. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. దైవదర్శనాలు.

**మిథునం:** కుటుంబంలో సమస్యలు ఎదురైన అధిగమిస్తారు. పనులలో ఆటంకాలు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు.

**కర్కాటకం :** విలువైన వస్తువులు, పత్రాలు జాగ్రత్త అవసరం. ఉద్యోగాలలో స్థానమార్పులు వుంటాయి. ప్రయాణాలు.

**సింహం:** దూరప్రాంతాల నుండి శుభవార్తలు అందుకుంటారు. సభలు సమావేశాలలో చురుకుగా పాల్గొంటారు.

**కన్య :** ఉద్యోగయత్నాలు ఫలిస్తాయి. బాకీలు వసూలవుతాయి. జీవిత భాగస్వామి నుండి ధనలాభం పొందుతారు.

**తుల :** వ్యవహారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. అనుకోని ఖర్చులు పెరుగుతాయి. వాహనయోగం.

**వృశ్చికం:** జీవితభాగస్వామితో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

**ధనుస్సు:** మీలోని ప్రతిభ వెలుగులోకి వస్తుంది. అనుకోని అవకాశాలు లభిస్తాయి వాటిని సద్వినియోగం చేసుకోండి.

**మకరం:** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. వస్తులాభాలు.

**కుంభం:** సన్నిహితుల నుండి సహాయ సహకారాలు అందుతాయి. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. ఆధ్యాత్మికచింతన.

**మీనం :** ముఖ్యమైన కార్యక్రమాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. దూరప్రాంతాల నుండి శుభవార్తలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## 26కు 'సీమ'లోకి రుతు పవనాలు!

>> నికి 3.1 కి.మీ ఎత్తు వరకు ఆవర్తనం కొనసాగుతుందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ వెల్లడించారు. దీని ప్రభావంతో రాష్ట్రంలో మరోరెండు రోజులు మేఘావృతమైన వాతావరణంతో పాటు చెదురుమదురుగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. గంటకు 40-50కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశం ఉన్నందున హోర్డింగ్స్, చెట్ల క్రింద, శిథిలావస్థలో ఉన్న గోడలు, భవనాలు దగ్గర నిలబడరాదన్నారు. పిడుగులతో కూడిన భారీ వర్షాలు నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గురువారం రాష్ట్రంలో అక్కడక్కడ భారీవర్షాలు పడ్డాయి. విజయనగరం, పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు, గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో పలు చోట్ల మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. శుక్రవారం) అల్లూరి సీతారామరాజు జిల్లాలో మోస్తరు నుండి భారీ వర్షాలు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం,కోనసీమ,తూర్పుగోదావరి,పశ్చిమగోదావరి,కృష్ణా,ఎన్టీఆర్,పల్నాడు,నంద్యాల,కర్నూలు,అనంతపురం, వైఎస్సార్,చిత్తూరు,తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుండి మోస్తరు కురిసే అవకాశం ఉందన్నారు. మిగతా జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. బుధవారం రాత్రి 7 గంటల నాటికి అనకాపల్లి జిల్లా అచ్యుతాపురంలో 52 మి.మీ.,అనంతపురం జిల్లా చిన్నమూష్టురులో 51.5మి.మీ,అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో 50మి.మీ.,గుంటూరు జిల్లా ఫిరంగిపురంలో 48 మి.మీ., కృష్ణాజిల్లా గిలకలదిండిలో 47మి.మీ.,43 ప్రాంతాల్లో 30మి.మీ.,కు పైగా వర్షపాతం రికార్డయిందన్నారు. నైరుతి రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకే సమయం దగ్గరపడుతున్న కొద్దీ వాతావరణంలో మార్పులు కనిపిస్తున్నాయి. పరిస్థితి అనుకూలంగా ఉండటంతో ఇవి దక్షిణ అరేబియా సముద్రం ఈశాన్య బంగాళాఖాతంలో విస్తరించినట్లు వెల్లడించింది.

# ఆర్జీయుకెటిలకు 49,200 మంది దరఖాస్తు

**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** రాజీవ్ గాంధీ వైజ్ఞానిక, సాంకేతిక విశ్వవిద్యాలయం (ఆర్జీయుకేటీ) పరిధిలోని ఇడుపులపాయ, నూజివీడు, ఒంగోలు, శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీలలో 2025-26 విద్యాసంవత్సరంలో ప్రవేశాలకు 49,200 మంది దరఖాస్తు చేసుకున్నారు. నాలుగు ట్రిపుల్ఐటీలలో ఈడబ్ల్యు ఎస్ కోటాతో కలిపితే 4,400 సీట్లున్నాయి. ఒక్కో ట్రిపుల్ఐటీలో 1,100 సీట్లు ఉండగా, అన్ని సీట్లకు 49,200 మంది దరఖాస్తులు చేసుకున్నారు. ఇందులో తెలంగాణ, ఇతర రాష్ట్రాలకు చెందిన 3,100 మంది విద్యార్థుల దరఖాస్తు చేసుకున్నారు. వీరికి ఇక్కడ సీట్లు వచ్చినా ఎలాంటి రాయితీలు లేకుండా ఏటా రూ.1.50 లక్షల ఫీజుతో పాటు అదనంగా హాస్టల్ ఫీజు చెల్లించాల్సి ఉంది. ఎంపికైన విద్యార్థుల జాబితాను జూన్ 6న విడుదల చేయనున్నామని అధికారులు వెల్లడించారు.

# డి. సిఎం పవనన్నకు అభినందనలు : మంత్రి లోకేష్

**విజయవాడ,మే 22,ప్రభాతవార్త ప్రతినిధి:** కర్ణాటక నుండి ఏపీకి కుంకీ ఏనుగులు రప్పించిన నేపథ్యంలో డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌కు మంత్రి నారా లోకేష్ అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన పోస్ట్ చేశారు. ఉమ్మడి చిత్తూరుజిల్లాలో రైతు సోదరుల కష్టాలకు చెక్ పెట్టేందుకు కర్ణాటక నుంచి కుకీ ఏనుగులను రప్పించిన డిప్యూటీ సిఎం పవనన్నకు నా శుభాభినందనలు. యువగళం పాదయాత్ర సందర్భంగా ఏనుగుల విధ్వంసంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని పలమనేరు ప్రాంత రైతన్నలు నా దృష్టికి తెచ్చారు. అన్నదాతల ఇక్కట్లను తొలగించేందుకు పవనన్న ప్రత్యేకంగా చొరవ చూపి కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడి ఒప్పించారు.ఏపీ అవసరాలకు మరిన్ని కుంకీ ఏనుగులు ఇస్తామని హామీ ఇచ్చిన కర్ణాటక ప్రభుత్వానికి కృతజ్ఞతలు అని లోకేష్ పేర్కొన్నారు.

# డిజిటల్ విధానంలో స్త్రీనిధి రుణాల చెల్లింపు

## యాప్‌ను ప్రారంభించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్



గురువారం స్త్రీనిధి యాప్‌ను ప్రారంభిస్తున్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**సచివాలయం,మే 22,ప్రభాతవార్త:** పేదరిక నిర్మూలనలో భాగంగా పేద జీవనోపాధి అభివృద్ధికి అవసరమైన రుణాలు అందించడంలో కీలకపాత్ర పోషిస్తున్న స్త్రీనిధి ఆంధ్రప్రదేశ్, డిజిటల్ విధానం ద్వారా లబ్ధిదారులు రుణాలను చెల్లించే ప్రక్రియకు శ్రీకారం చుట్టింది.ప్రభుత్వ, బ్యాంకులు,ఇతర ఆర్థిక సంస్థలతో సహకరించి పేద మహిళలకు అవసరమైన రుణాలను మొబైల్ టెక్నాలజీ మరియు బయోమెట్రిక్ వంటి ఆధునిక సాంకేతిక పద్ధతుల ద్వారా 48గంటల్లోపు అందించేందుకు స్త్రీనిధి వర్గాలు చేపట్టింది.ఈ రుణాల చెల్లింపు ప్రక్రియను వేగవంతం చేయడానికి,ఆర్థిక వ్యవహారాల్లో పారదర్శత కొరకు మరియు చెల్లింపుల భద్రతా కోణంలో లబ్దిదారులు పురోగతిని సాధించడం కోసం స్త్రీనిధి మరియు యూనియన్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా రూపొందించినట్లు స్త్రీనిధి పేరుతో ఒక డిజిటల్ యాప్‌ను రూపొందించినట్లు స్త్రీనిధి మేనేజింగ్ డైరెక్టర్ హరిప్రసాద్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర సూక్ష్మ,చిన్న మధ్య తరహా పరిశ్రమలు మరియు గ్రామీణ పేదరిక నిర్మూలన సంఘం (సెర్ప్) మంత్రి,కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా నిర్వీర్యం అయిన సెర్ప్ విభాగానికి పూర్వ వైభవం తీసుకురావడానికి అధికారులు చేస్తున్న కృషిని అభినందించారు. నిరక్షరాస్యత వలన గ్రామాల్లో మహిళలు తాము పొందిన రుణాలను తిరిగి సాంప్రదాయ పద్ధతిలో చెల్లింపులు జరపడం వలన చాలా రోజుల సమయం వృధా కావడంతో పాటు,ఆర్థిక లావాదేవీలపై అవగాహన లోపం మరియు తాము ఎంత రుణాలను తిరిగి చెల్లించామో వంటి అంశాలపై స్పష్టత లేకపోవడం కారణంగా వారు మోసానికి గురికావొచ్చు తద్వారా వారిపై మరింత ఆర్థికభారం పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ సందర్భంగా ఒక స్వయం సహాయక సభ్యురాలు మంత్రి ఆధ్వర్యంలో యాప్ ద్వారా ప్రత్యక్షంగా యాప్ డౌన్‌లోడ్, లాగిన్ ప్రక్రియ, చెల్లింపు లావాదేవి చేసి చూపించారు.డిజిటల్ విధానంలో రీపేమెంట్ యాప్ తీసుకురావడాన్ని స్వాగతిస్తూ స్త్రీనిధి సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో భాగంగా యూనియన్ బ్యాంక్ జనరల్ మేనేజర్ భాస్కరరావు మాట్లాడుతూ డిజిటల్ పేమెంట్ యాప్‌లో యూనియన్ బ్యాంకును భాగస్వామిగా చేసుకున్నందుకు ఆనందంగా ఉందన్నారు. అనంతరం సెర్ప్ సీఈఓ వాకాటి కరుణ ఐఏఎస్ మాట్లాడుతూ స్త్రీనిధి,సెర్ప్ సంస్థలో అంతర్గా గమని,గ్రామీణ, పట్టణాల్లో ఉన్న పేద మహిళల ఆర్థికాభివృద్ధికి స్త్రీనిధి దోహదం చేస్తుందన్నారు. కార్యక్రమంలో స్త్రీనిధి,సెర్ప్ విభాగాలకు చెందిన అధికారులు, బ్యాంకు అధికారులు, స్వయం సహాయక సభ్యులు పాల్గొన్నారు.

# జగన్ చెప్పేవన్నీ అసత్యాలే: మంత్రి అనగాని సత్యప్రసాద్

**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** అసత్యాలకు అలవాటుపడ్డ జగన్ రెడ్డి నాలుక ఎటు తిప్పినా అబద్దాలనే మాట్లాడుతోందని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆరోపించారు. గత అయిదేళ్ళతో జనాన్ని నమ్మించి చివరికి శుష్క హస్తాలు చూపారన్నారు.గురువారం మీడియాతో అనగాని మాట్లాడుతూ జగన్ నిజం స్వరూపం తెలుసుకున్నాకే ఆయనను ప్రజలు అత్యంత ఘోరంగా ఓడించారన్నారు. ప్రజలు బుద్ధి చెప్పినప్పటికీ ఇంకా ఫేక్ బతుకు నుండి మాత్రం జగన్ బయటపడలేకపోతున్నారు. అప్పులు నుండి విద్యుత్ కొనుగోలు వరకు అన్నింటిపైనా అబద్దాలనే చెప్పారు. ఇష్టానుసారంగా అప్పులు



చేసి స్కీమ్ ల పేరుతో స్కామ్ లు చేసిన చరిత్ర జగన్ రెడ్డిదిఅప్పు తెచ్చిన ప్రతి రూపాయిని సంక్షేమంతోపాటు అభివృద్ధి కోసం ఖర్చు చేస్తున్నది చంద్రబాబు ప్రభుత్వం యాక్సిస్ ఎనర్జీతో యూనిట్ కు రూ. 5.12 చొప్పున ఒప్పందం చేసుకున్న జగన్ రెడ్డి రూ.2.10 కే ఒప్పందం చేసుకున్నట్లు నంగనాచిలా అబద్దాలు చెబుతున్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వంతో పోలిస్తే చంద్రబాబు ప్రభుత్వంలో రెవెన్యూ రాబడి 4.74 శాతం అధికం. కానీ జగన్ రెడ్డి మాత్రం అంకెల గారెడీ చేస్తున్నారు. అమరావతి రాజధానిపై ఇచ్చిన మాట తప్పి ప్రజలతో ఛీ కొట్టించుకున్నా బుద్ధిరాని జగన్ రెడ్డి ఇంకా విష ప్రచారం చేస్తున్నారు. జగన్ ఎన్ని అబద్దాలు చెప్పినా ప్రజలు నమ్మరన్నారు.సీఎం చంద్రబాబు ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రజలకు వివరించిన తరువాత కార్యచరణ చేపడుతున్నారన్నారు. సీఎం ఏ పనిచేసినా అందులో పారదర్శకత ఉంటుందన్నారు.

# క్రీడాకారిణి మౌనికకు మంత్రి ఆర్ధికసాయం



మోనికకు క్రీడా మంత్రి రాంప్రసాద్ ఇచ్చిన రూ.50వేల ఆర్ధిక చేయూతను అందిస్తున్న మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు ఫరూక్ షిబ్లీ ,అధికారులు

**విజయవాడ, మే 22,ప్రభాతవార్తప్రతినిధి:** వీరమాచినేని సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ (వీపీఎస్), విజయవాడలో చదువుతున్న నాలుగో తరగతి విద్యార్థిని వి.మోనిక 2025 మే 29 నుండి జూన్ 1 వరకు దుబాయ్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో జరగనున్న 3వ ఆసియన్ ఏరోబిక్స్ హిప్‌హాప్ ఛాంపియన్‌షిప్‌లో భారతదేశం తరఫున పాల్గొనబోతున్నది. ఆమెకు అంతర్జాతీయ క్రీడాపోటీ కోసం అవసరమైన వ్యయాన్ని తల్లిదండ్రులు భరించలేని పరిస్థితిని మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఫరూఖ్ షిబ్లీ రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్ళారు. తన సొంత నిధుల నుండి రూ.50,000/ను మోనికకు సచివాలయంలోని మంత్రి చాంబర్లో ఓఎస్డీలు కె విశ్వనాథం, ఏ. కోటేశ్వరరావు మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు ఫరూక్ షిబ్లీ చేతుల మీదుగా ఆర్థిక సహాయంగా అందజేశారు.మంత్రి చేసిన ఈ సహాయం పట్ల మోనిక తల్లిదండ్రులు ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. "దుబాయ్‌లో జరిగే ఛాంపియన్‌షిప్‌లో ఉత్తమ ప్రతిభ కనబరచి భారతదేశానికి గర్వకారణంగా నిలవాలనే సంకల్పంతో ఉన్నానని మోనిక తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసి, సియం చంద్రబాబు నాయుడు, మంత్రి రాంప్రసాద్ రెడ్డి, షిబ్లీకి ధన్యవాదాలు తెలిపారు.

# భోగాపురం ఎయిర్‌పోర్టు సిటీ సైడ్ డెవలప్‌మెంట్‌కు 500 ఎకరాలు

**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఏవియేషన్ హబ్ నిర్మాణంలో భాగంగా సిటీ సైడ్ డెవలప్‌మెంట్ కోసం 500 ఎకరాలు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జీవీఐఎఎల్ సంస్థకు 500 ఎకరాల భూ కేటాయింపునకు రాష్ట్ర కేబినెట్ ఇటీవలే ఆమోదం తెలిపింది. మంత్రుల కమిటీ సిఫార్సుల మేరకు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి ఈ భూ కేటాయింపునకు ఆమోదం తెలిపింది. మాస్టర్ ప్లాన్ ప్రకారం విమానాశ్రయ అభివృద్ధి కోసం 1,733 ఎకరాలు, జాతీయ రహదారి నుంచి విమానాశ్రయ అనుసంధానం కోసం 92 ఎకరాల మేర ప్రతిపాదన చేశారు. విమానాశ్రయంలో కార్గో ఏరియా కోసం 83.5 ఎకరాలు, నార్త్ టెర్మినల్ భవనం కోసం 98 ఎకరాలు, ఎయిర్ పోర్టు బౌండరీ కోసం 494 ఎకరాలు మేర ప్రతిపాదన చేశారు. నివాస ప్రాంతం, ఇతర అవసరాల కోసం 201 ఎకరాలు కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఏటా 36 మిలియన్ల మంది ప్రయాణికుల రాకపోకలకు వీలుగా మూడు దశల్లో అంతర్జా తీయ విమానాశ్రయ నిర్మాణానికి మాస్టర్ ప్లాన్ రూపొందించారు. మాస్టర్‌ప్లాన్ ప్రకారం 2,703 ఎకరాల్ని కేటాయించాల్సి ఉన్నా గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం 2,203 ఎకరాలను మాత్రమే విమానాశ్రయానికి కేటాయించింది. ప్రస్తుతం ప్రాజెక్టు వయబిలిటితోపాటు భవిష్యత్ అవసరాలు, సిటీ సైడ్ డెవలప్‌మెంట్ కోసం 500 ఎకరాలను కేటాయిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

# హైదరాబాద్ వెంకన్న ఆలయంలో జూన్ 2నుండి బ్రహ్మోత్సవాలు

**తిరుమల,మే 22 ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణ హైదరాబాద్ హిమాయత్‌నగర్‌లోని టిటిడి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో 20వ వార్షికోత్సవాలు జూన్ 2నుండి 7వరకు జరగనున్నాయి. ఈ వార్షిక బ్రహ్మోత్సవాల గోడపత్రికలను టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఆలయ ఎఇఒ యు.రమేశ్‌తో కలిసి ఆవిష్కరించారు. హిమాయత్‌నగర్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో జూన్ 2వతేదీ సాయంత్రం అంకురార్పణ, 3వతేదీ నుండి 7వరకు వాహనసేవలు జరుగుతాయి. వేసవినేపథ్యంలో ఆలయంలో భక్తుల సౌకర్యార్థం చలువపందిళ్ళు, తాగునీరు. ఆకర్షణీయంగా విద్యుత్ అలంకరణలు తదితర ఏర్పాట్లను అధికారులు సమిష్టిగా సమన్వయంతో చేపట్టాలని ఛైర్మన్ సూచించారు. జూన్ 3వతేదీ ఉదయం 6.30గంటల నుండి 8.45గంటల వరకు మిధునలగ్నంలో



ధ్వజారోహణం, 3వతేదీ ఉదయం 10నుండి 11గంటలవరకు శేషవాహనం, రాత్రి 8గంటలకు హనుమంతవాహనం, 4న ఉదయం 8.30గంటలకు సూర్యప్రభవాహనం, రాత్రి చంద్రప్రభ వాహనం, 5వతేదీ ఉదయం 8.30గంటలకు గజవాహనం, ఉదయం 10.30 గంటలకు శ్రీవారిశాంతి కల్యాణం, రాత్రి 8గంటలకు గరుడవాహనం, 6న ఉదయం రథోత్సవం, రాత్రి అశ్వవాహనం, 7న ఉదయం 11.30 గంటలకు చక్రస్నానం, సాయంత్రం 6గంటలకు పుష్పయాగం, రాత్రి 9గంటలకు ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. ఈ సందర్భంగా ప్రతిరోజూ ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం అన్నప్రసాద వితరణ జరుగుతుంది.

# పోలీసు కానిస్టేబుల్ నియామకానికి నోటిఫికేషన్

**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** పోలీస్ కానిస్టేబుల్ (సివిల్) (పురుషులు, మహిళలు), పోలీస్ కానిస్టేబుల్ (పురుషులు) పోస్టుల భర్తీకి సంబంధించి పోలీస్ విభాగంలో నియామకానికి సంబంధించిన నోటిఫికేషన్ ప్రకారం విడుదల చేసారు.

ఫిజికల్ మెజర్‌మెంట్స్ టెస్ట్,ఫిజికల్ ఎఫిషియెన్సీ టెస్ట్ డిసెంబరు 2024 నుండి ఫిబ్రవరి వరకు 13 జిల్లా ప్రధాన కార్యాలయాలలో నిర్వహించారు.

పై పోస్టులకు తుది లిఖిత పరీక్ష జూన్1 న నిర్వహించబడుతుంది. ఈ పరీక్ష ఒకే పేపర్ (ఆబ్జెక్టివ్ రకం) రూపంలో ఉంటుంది. అభ్యర్థులు అందరూ ఈ తుది పరీక్ష విశాఖపట్నం, కాకినాడ, గుంటూరు, కర్నూలు మరియు తిరుపతి కేంద్రాలలో నిర్వహించబడుతుంది. అభ్యర్థులు తమ హాల్ టిక్కెట్లు 23-05-2025 సాయంత్రం గంటల నుండి 31 వరకు వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. హాల్ టికెట్ డౌన్‌లోడ్ చేయడంలో ఏవైనా సమస్యలు వస్తే, అభ్యర్థులు హెల్ప్ లైన్ నెంబర్లు 9441450639/9100203323ను సంప్రదించవచ్చు, కార్యాలయ వేళల్లో ఇమెయిల్ పంపవచ్చు.

# ఆయాశాఖల పనితీరుపై పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సమావేశం


**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో పెండింగ్ ఆడిట్ పేరాలు,పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సిఫార్సులపై తీసుకున్న చర్యలపై గురువారం రాష్ట్ర అసెంబ్లీ కమిటీ హాల్లో పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ప్రెసిడెంట్ పులపర్తి రామాంజనేయులు అధ్యక్షతన పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పెండింగ్ ఆడిట్ పేరాలు,పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సిఫార్సులపై ఆయా శాఖలు తీసుకున్న యాక్షన్ టేకెన్ రిపోర్టులు(ఎటిఆర్)పై కమిటీ సమీక్షించింది.ఈసందర్భంగా పిఏసి కమిటీ ఛైర్మన్ పి.రామాంజనేయులు మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ శాఖల్లోని పెండింగ్ ఆడిట్ పేరాలపై సకాలంలో చర్యలు తీసుకుని పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. అంతే



గాక పిఏసి కమిటీ సిఫార్సులపై తీసుకున్న చర్యల నివేదికను కూడా సకాలంలో సమర్పించాలని సూచించారు. ఇంకా ఈసమావేశంలో వివిధ శాఖల వారీ పెండింగ్ ఆడిట్ పేరాలు, ఎటిఆర్‌లపై కమిటీ అధికారులతో సమీక్షించింది. ఈసమావేశంలో కమిటీ సభ్యులైన ఎంఎల్ఏలు, ఎమ్మెల్సీలు విష్ణుకుమార్ రాజు, ఆరిమిల్లి రాధాకృష్ణ, నక్కా ఆనంద బాబు, అశోక్ రెడ్డి, కోళ్ళ లలిత కుమారి,ఆర్ శ్రీరామ్,అరుణ కుమార్ మొండితోక పాల్గొన్నారు.ఈ సమావేశంలో ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ శరత్ చతుర్వేది, డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ సుష్మ రవిరాజ్,అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్యదేవర, అసెంబ్లీ ఉప కార్యదర్శి వణితా రాణి,వివిధ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్యకార్యదర్శులు, కార్యదర్శులు, శాఖాధిపతులు తదితర అధికారులు పాల్గొన్నారు.

# 20సూత్రాల అమల్లో నిర్మాణాత్మక మార్పులు: చైర్మన్ లంకా దినకర్

**సచివాలయం,మే 22,ప్రభాతవార్త :** లక్ష్యాలకు అనుగుణంగా 20సూత్రాల కార్యక్రమం అమల్లో నిర్మాణాత్మక మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఎంతో ఉందని ఆంధ్రప్రదేశ్ 20సూత్రాల కార్యక్రమం అమలు చైర్మన్ లంకా దినకర్ తెలిపారు.ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ కేంద్రానికి తాను రాసిన లేఖకు ప్రధానమంత్రి కార్యాలయం సానుకూలంగా స్పందిస్తూ ప్రత్యుత్తరం పంపడం జరిగిందన్నారు.గురువారం రాష్ట్ర సచివాలయంలోని తన చాంబర్‌లో పాత్రికేయులతో మాట్లాడుతూ 20సూత్రాల కార్యక్రమం అమల్లో నిర్మాణాత్మక మార్పులు చేర్పులు చేయాల్సిన అవశ్యకతను ఆయన వివరించారు. 20సూత్రాల కార్యక్రమాల అమల్లో 2006లో నాటి అవసరాలకు తగినవిధంగా మార్పులు చేర్పులు చేయడం జరిగిందని,అప్పటినుండి ఇప్పటి వరకూ అంటే గత 19సంవత్సరాల నుంచి 2006 నాటి విధానంలోనే కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రం నుండి మాస,త్రైమాసిక,అర్ధ సంవత్సర,సంవత్సర నివేదికలు పంపడం జరుగుతుందన్నారు.అయితే 2047 నాటికి అభివృద్ధి చెందిన దిశగా భారతదేశాన్ని తీర్చిదిద్దే సంకల్పంతో వికసిత్ భారత్ 2047 కార్యక్రమాన్ని దేశప్రధాని నరేంద్రమోడీ అమలు చేయడం జరుగుతుంటే,2047నాటి 15శాత వృద్ధి రేటుతో దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా



ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. 20సూత్రాల కార్యక్రమాల అమలు చైర్మన్‌గా ఇప్పటివరకు 24జిల్లాల కలెక్టర్లు,అధికారులతో వివిధ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథాకలు మరియు ప్రాజెక్టుల అమలు తీరుపై సమీక్ష చేయడం జరిగిందని,మిగిలిన రెండు జిల్లాల్లో కూడా ఈ నెలాఖరులోపు సమీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# తిరుమల సమాచారం

# రేపు డయల్ యువర్ 'టిటిడి ఇఒ'

**తిరుమల,మే 22ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చిన భక్తులకు వెంకన్న దర్శనంలోగానీ, వసతి కల్పనలో ఎదురైన అనుభవాలు, ఇబ్బందులు, తమతమ సూచనలు,సలహాలు తెలిపేందుకు తిరుమలలో 'డయల్ యువర్ ఇఒ' కార్యక్రమం రేపు (శనివారం) జరగనుంది. దేశవిదేశాల్లోని భక్తులు తమతమ ఫిర్యాదులు, సూచనలను శనివారం ఉదయం 9నుంచి 10గంటల వరకు 0877-2263261 నంబర్‌కు ఫోన్ చేసి నేరుగా టిటిడి ఇఒ శ్యామలరావుతో మాట్లాడే అవకాశం కలుగుతుంది. పరిపాలనపరమైన కారణాలతో గత కొంతకాలంగా ఈ కార్యక్రమం రద్దు చేసిన విషయం తెలిసిందే.





# 'జైశ్రీరామ్,శ్రీ ఆంజనేయం' నామంతో హోరెత్తిన తిరుమల

## హనుమజ్జయంతిన వేడుకగా అభిషేకాలు

**తిరుమల,మే 22 ప్రభాతవార్తప్రతినిధి:** గురువారం దేవదేవుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి నేత్రదర్శనం అద్భుతంగా కాంక్షించేరోజు ఏడు కొండలు 'జై శ్రీరామ్..శ్రీ ఆంజనేయం' నామంతో హోరెత్తింది. హనుమజ్జయంతి పర్వ దినాన ఆలయం పరిసరాలు గురువారం ఉదయం నుండి రాత్రివరకు "జైశ్రీరామ్"నినాదాలు ప్రతిధ్వనించాయి. ఉదయం తిరుమలలో మరో ప్రసిద్ధ క్షేత్రం అంజనాద్రిలోని "బాలాం జనేయ స్వామి ఆలయంలో బాలాంజనేయునికి, అంజ నాదేవికి అర్చకులు విశేషఅభిషేకాలు నిర్వహిం చారు. బాలాంజనే యస్వామికి ఉపచారాలు, పంచామృత్నపన తిరుమంజనం నిర్వహించారు. భక్తులు బాలాంజనేయస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.సింధూరం ధరించిన వారికి ఆయురారోగ్యాలు, అష్టయిశ్వర్యాలు, కీర్తి గడిస్తారని తెలిపారు.

**జపాలి హనుమాన్‌కు పట్టువస్త్రాలు :** తిరుమలలో పాపవినాశనం మార్గంలో జపాలి తీర్థంలో కొలువైన ఆంజనేయస్వామికి హనుమజ్జయంతిన టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు,టిటిడి అదనపు ఇఒ చిరుమామాళ్ళ వెంకయ్యాచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, విఎస్‌ఒ సురేంద్రతో కలసి టిటిడి తరపున పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం ఆలయ మహంతు సింధూర వస్త్రంతో ఛైర్మన్ నాయుడుని సత్కరించారు. జపాలి మహర్షి త్రేతాయుగంలో ఆకాశగంగలో స్నానం చేయడంతో హనుమంతుడు ప్రత్యక్షమై వరాలిచ్చారని,అనంతరం ఇక్కడ జాపాలి తీర్థంలో హనుమంతుని విగ్రహాన్ని ప్రతిష్టిం చారని తెలిపారు. ఇక్కడి స్వామివారిని భక్తులు దర్శించుకునేలా ఏర్పాట్లు చేశారు. శ్రీవారి ఆలయానికి ఎదురుగాఉన్న బేడి ఆంజనేయ స్వామి ఆలయంలో స్వామివారికి వేదమంత్రోచ్ఛ రణలతో ప్రత్యేక అభిషేకాలుచేశారు. స్వయంగా టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, ఇఒ సతీమణి పాల్గొని పూజలు నిర్వహించారు. అర్చకులు భక్తులకు ప్రసాద వితరణ చేశారు.



# భజన సంప్రదాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## యువతను భక్తిమార్గం వైపు నడిపించేలా కార్యక్రమాలు: టిటిడి ఇఒ శ్యామలరావు

**తిరుమల,మే 22 ప్రభాతవార్తప్రతినిధి:** సనాతన ధర్మమూలాలను పిల్లలకు తెలిపేలా, భజన సంప్రదాయాన్ని మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్ళేలా కార్యక్రమాలు రూపొందించాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు తెలిపారు. ఎస్వీబిసి కార్యక్రమాలు తెలుగు, తమిళం, కన్నడం, హింధీ నాలుగు భాషల్లో వినూత్నంగా, సృజనాత్మక కార్యక్రమాలను రూపొందించి ప్రసారం చేసేలా కార్యాచరణ సిద్ధంచేయాలన్నారు.టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మం, ఎస్వీబిసి ఒఎస్‌డి కె.పద్మావతి, వివిధ విభాగాల అధికారులతో యువతను భక్తిమార్గం వైపు నడిపించేలా,సనాతన ధర్మాన్ని విస్తృతంగా ప్రచారం కల్పించేలా ఎస్వీబిసిలో కార్యక్రమాలు రూపొందించాలన్నారు. తిరుమల ప్రాముఖ్యత, వైష్ణవ సాంప్రదాయాలు, పచ్చ దనం, దాససాహిత్యం,టిటిడి భక్తులకు అంది స్తున్న సేవలు, సనాతన హిందూ ధర్మమూ లాలను పిల్లలకు తెలిసేలా చూడాలని ఇఒ ఆదేశించారు. టిటిడి ప్రచురించిన ప్రముఖ పుస్తకాల సారాంశాన్ని, స్ఫూర్తిదాయక కథలను నవతరానికి తెలియజేసేలా చూడాలన్నారు. యువతను, మధ్యవయస్కుల వారిని, వృద్ధులను ఆకట్టుకునేలా సరికొత్త కార్యక్రమాలను రూపొందించాలన్నారు. కార్యక్రమాల కల్పనలో నిపుణుల సలహాలను తీసుకోవాలని ఇఒ శ్యామలరావు సూచించారు.



# జూన్ 12నుండి శ్రీవారి జ్యేష్టాభిషేకం

**తిరుమల,మే 22ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యకల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న తిరుమలలో కొలువైన వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులు అరిగిపోకుండా పరిరక్షణకు మూడురోజులపాటు జ్యేష్టాభిషేకాలు నిర్వహిస్తారు. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతి ఏడాది జూన్‌మాసంలో జ్యేష్టానక్షత్రానికి ముగిసేలా జరిపించే ఈ జ్యేష్టాభిషేకాల్లో ఉత్సవమూర్తులకు ఉన్న బంగారు కవచాలు తొలగించి రోజుకో కవచం ధరింపజేస్తారు. మళ్ళీ మూడవరోజు బంగారుకవచంలోనే ఉత్సవమూర్తులను అలంకరింపజేసి ఏడాది పూర్తిగా అలాగే ఉంచుతారు. దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామికి ప్రతిరోజూ ఎన్నో రకాల సేవలు,కైంకర్యాలు నిర్వహిస్తారు. వీటివల్ల ఉత్సవమూర్తులు అరిగిపోకుండా జాగ్రత్తలు తీసుకునేందుకు వైఖానస ఆగమోక్తంగా జ్యేష్టాభిషేకాలు జరిపిస్తారు. సంపంగి ప్రాకారంలోని కల్యాణోత్సవ మండపంలో జరిగే ఈ ఉత్సవాల్లో తొలిరోజు జూన్ 12వతేదీ గురువారం రుత్వికులు శాంతి హోమం నిర్వహిస్తారు. హోమాలు, అభిషేకాలు, శ్రీదేవి భూదేవిసమేత మలయప్పస్వామికి పంచామృత స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఉత్సవమూర్తులకు వజ్రకవచం అలంకరిస్తారు.ఆలయ మాఢవీధుల్లో ఊరేగిస్తారు. రెండవరోజు యధావిధిగా కైంకర్యాలు నిర్వహించి ఉత్సవమూర్తులకు ముత్యాలకవచం ధరింపజేస్తారు. చివరగా మూడవరోజు జూన్ 14వతేదీ శనివారం విశేష పూజలు,అభిషేకాలు జరిపించి మళ్ళీ బంగారుకవచం ధరింపజేస్తారు. బంగారుకవచంలోనే ఏడాదంతా విశేష పూజలు, ఉత్సవాలు జరిపించుకుంటారు. ఇప్పటికే జూన్‌నెలలో జరిగే ఈ మూడురోజుల జ్యేష్టాభిషేకాలకు ఆన్‌లైన్‌లో సేవా టిక్కెట్లు విడుదల చేశారు.

# భక్తులందరికీ హనుమంతుని అనుగ్రహం కలగాలి

## టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి

**తిరుమల,మే 22ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికితిరుమలకు వస్తున్న భక్తులకు అందరికీ హనుమంతుని అనుగ్రహం కలగాలని, తిరుమల ఘాట్‌రోడ్డులో,నడకదారిలో స్వామివారి అభయంతోనే భక్తులు సురక్షితంగా ఉన్నారని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. హనుమజ్జయంతి వేడుకల్లో భాగంగా గురువారం మధ్యాహ్నాం తిరుమల నుండి తిరుపతికి వెళ్ళే మొదటి ఘాట్‌లోని 7వ మైలువద్ద ప్రసన్నాంజనేయస్వామి నిలువెత్తు విగ్రహానికి ఆలయ అర్చకులతో కలసి ప్రత్యేక అభిషేకాలు, పూజలు



నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ప్రతి ఏటా హనుమజ్జయంతి వేడుకల్లో ప్రసన్నాంజనేయస్వామికి అభిషేకాలు సాంప్రదాయంగా జరిపించడం పరిపాటి. ఈ కార్యక్రమంలో అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, విఎస్‌ఒ వింగ్ ఎస్టీవిరామ్‌కుమార్,అర్చకులు పాల్గొన్నారు.


వార్త

అధికారం నిలుపుకోలేనివారు వేరొకరిపై అధికారం చూపడం భావ్యం కాదు.

-ఎడ్వర్డ్స్

# పటిష్టమైన విత్తన చట్టమే పరిష్కారం!

బాధపడడం తప్ప బాధించడం తెలియని అన్నదాతల్లో ఇటీవల కాలంలో సహనం, ఓర్పు, సన్నగిల్లి ఆందోళనబాటపడుతున్నారు. తమకు ఎలాంటి నష్టం జరిగినా, ఎవరు ఎంతగా మోసగించినా తమలో తాము కుళ్లి కుళ్లి మనసులోనే బాధపడి చివరకు ప్రాణత్యాగం చేయడానికి కూడా సిద్ధపడతారే తప్ప తమను దగా చేసినవారిపై కక్ష కట్టి దాడులు చేసేందుకు సాహసించలేకపోయేవారు. పంటలకు గిట్టుబాటు ధర రాకపోయినా, దళారుల హస్తలాఘవంతో కోలుకోలేని దగాకు గురవుతున్నా తమ కర్మకు తామే బాధపడుతూ మౌన రోదనతో ఇంటిముఖం పట్టేవారు. కానీ ఇటీవల కాలంలో రోడ్లపైకి రావడం, ధర్నాలు, నిరసనలు లాంటి కార్యక్రమాలు తెలిపేందుకు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. అంతేకాదు ఓట్లకోసమో, లేక వివిధ కార్యక్రమాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు తమ ప్రాంతాలకు వస్తున్న నాయకులను నిలదీస్తున్నారు. గతంలో ఈ సంప్రదాయం ఎప్పుడో ఒకప్పుడు అక్కడక్కడ కన్పించినా ఇటీవల కాలంలో పెరిగిపోయిందనే చెప్పొచ్చు. కొన్ని సందర్భాల్లో నాయకులను నిలదీస్తున్నారు కూడా. అష్టకష్టాలు పడి పండించి తెచ్చిన పంటలను అమ్ముకోవడంలో వారు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. దేశవ్యాప్తంగా చూసినా అధిక శాతం మార్కెట్ యార్డుల్లో దళారులదే రాజ్యం. కొలతల్లో మోసం, ధరలను నిర్ణయించడంలో దగా, ఒక్కటేమిటి ఎక్కడ వీలైతే అక్కడ చేతివాటం ప్రదర్శించేందుకు కొందరు దళారులు నిత్యం పొంచి ఉంటూనే ఉన్నారు. రైతులు మోసపోతూనే ఉన్నారు. మోసపోయేవారు ఉన్నంతకాలం మోసం చేసేవారు ఉంటారన్నట్టే ఈ దళారీ వ్యవస్థ ఉన్నంత కాలం రైతులకు ఈ బాధలు తప్పవు. విత్తే దగ్గర నుంచి విక్రయించేవరకు అన్నిస్థాయిల్లో దగా జరుగుతున్నది. మొన్నటి రబీ సీజన్‌లో పండించిన ధాన్యం అమ్ముకోవడంలో అన్నదాతలు పడుతున్న అవస్థలు అన్నీఇన్నీ కావు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. తడిసినధాన్యం సైతం కొనమని ఆదేశాలు ఇస్తున్నారు. ఎలాంటి జాప్యం చేయొద్దని, రైతులను ఇబ్బందిపాలు చేయొద్దని పాలకులు ఆదేశాలు ఇస్తున్నారు. అయినా అవి అమలు కావడం లేదు. ఒకటి, రెండు రోజులు కాదు. వారాల తరబడి రైతులు కొనుగోలు కేంద్రాల్లో పడిగాపులు కాస్తున్నారు. ఇక ఈసారి ఖరీఫ్ సీజన్ ముందుగానే ఆరంభం కావొచ్చునని వాతావరణ శాస్త్రజ్ఞులు అంచనాలు వేస్తున్నారు. నైరుతి రుతుపవనాలు ఈ మూడవ వారం అంటే రోహిణి కార్తె కంటే ముందే తెలుగు రాష్ట్రాలకు తాకే అవకాశాలు న్నాయని వారు చెప్తున్నారు. ఇప్పటికే గత రెండు నెలలు గా అకాల వర్షాలతో తెలుగు రాష్ట్రాలు తడిసిపోతు న్నాయి. ఏదిఏమైనా ఖరీఫ్ సీజన్ మే చివరివారంలో ఆరంభమవుతుంది. అందుకు రైతులు సమాయత్తం అవుతున్నారు. ముందుగా వారికి కావల్సింది నాణ్యమైన విత్త నాలు. పంటలకు విత్తనాలు మూలం. ప్రతియేటా ఎందరో రైతులు నకిలీ విత్తనాలతో మోసపోయి ప్రాణాలు తీసుకుంటున్నారు. ఈ నకిలీ, నాసిరకం విత్తనాలు అమ్మేవారిపై కఠినంగా వ్యవహరిస్తామని, ఉక్కుపాదం మోపి జైళ్లకు పంపుతామని గత రెండు, మూడు దశాబ్దాలుగా పాలకులు హెచ్చరిస్తూనే ఉన్నారు. అయినా ఈ వ్యాపా రం యేడాదియేడాదికి పెరుగుతున్నదే తప్ప తగ్గడంలేదు. గతవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి వ్యవ సాయశాఖ మంత్రితో కలిసి వ్యవసాయశాఖ అధికారులతో సమీక్షాసమావేశం నిర్వహించారు. వానాకాలం సాగుకు పూర్తిగా సన్నద్ధంగా ఉండాలని, విత్తనాలు, ఎరువులు సరిపడా అందుబాటులో ఉంచాలని ప్రధానంగా నకిలీ, నాసిరకం విత్తనాలు విక్రయించి రైతులను మోసం చేసే కంపెనీలు, వ్యాపారులపై కఠినచర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్ర సరిహద్దుల్లో టాస్క్‌ఫోర్స్ నిఘా ముమ్మరం చేయాలని, ఎవరి ఊపేక్షించకుండా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. నకిలీ విత్తనాలతో మోసపోవద్దని రైతులను అప్రమత్తం చేశారు. విత్తనాలప్యాకెట్లు కొనేటప్పుడు బిల్లులు తీసుకొని పంటకాలం ముగిసేవరకు భద్రపర్చుకోవాలని సూచించారు. కల్తీ విత్తనాల బారినపడి రైతులు మోసపోకుండా వారిలో అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఇప్పుడే కాదు ప్రతియేటా ఈ కార్యక్రమం జరుగుతూనే ఉన్నది. హెచ్చరికల మీద హెచ్చరికలు జారీ చేస్తూనే ఉన్నారు. యేడాదియేడాదికి రెట్టింపుస్థాయిలో నకిలీ విత్తనాల వ్యాపారం జరుగుతున్నది. నకిలీ విత్తన వ్యాపారులు కొందరు పట్టుబడుతూనే ఉన్నారు. కేసులు పెడుతూనే ఉన్నారు. కొన్ని సందర్భాల్లో జైలుకు కూడా వెళ్తున్నారు. అయినా తిరిగి వచ్చి అదే వ్యాపారంలో కొనసాగుతున్నారు. రైతుల అవసరాలను డిమాండ్‌ను ఆసరాగా తీసుకొని నకిలీ విత్తనాలు భారీఎత్తున సరఫరా చేస్తున్నారు. ప్రభుత్వపరంగా ఎన్ని చర్యలు తీసుకుటున్నా విత్తనాల కొరత దృష్ట్యా ఈ నకిలీ వ్యాపారులపై ఆధారపడక తప్పలేదు. పోలీసులన్నా, చట్టాలన్నా వ్యవసాయశాఖ అధికారులన్నా ఆ వ్యాపారంలో భయభక్తులు లేకుండాపోయాయి. ఇందుకు ఎన్నో కారణాలున్నాయి. లోపభూయిష్టమైన విత్తన చట్టమే ప్రధాన కారణంగా చెప్పొచ్చు. ఆ చట్టం దళారులకే ప్రయోజనకరంగా ఉంది. ఆ చట్టాన్ని మార్చాలని, దాని స్థానంలో పటిష్టమైన చట్టాన్ని తేవాలని ఏనాటి నుంచో ప్రయత్నాలు చేస్తున్నా ఫలించడం లేదు. విదేశాల్లోనకిలీ, నాసిరకం విత్తనాలతో మోసంచేసిన దళారులపై తీవ్రమైన చర్యలు తీసుకుంటున్నారు. అలాంటి చర్యల కారణంగానే చైనా వంటి దేశాల్లో నకిలీ విత్తనాలు లేవు. అందుకే పటిష్టమైన చట్టమే ఇందుకు పరిష్కారం.



ఈ ప్రపంచంలో సాధ్యం కానిదంటూ ఏమీ ఉండదు. అయితే అందుకు అవలంబించే విధానం లోపభూయిష్టంగా ఉండరాదు.

ఎల్లెన్ గ్లాస్గో



జీవితం ఒక పాఠశాల వంటిది. ఇక్కడ ప్రతి బాధ, ప్రతి హృదయం విదారకత మనకు అమూల్యమైన పాఠాన్ని నేర్పుతుంది.

స్వామి వివేకానంద

# ప్రజావాక్కు



## చదువు ఖరీదైన వస్తువు

అన్ని ప్రయివేటు విద్యా సంస్థలు కేజి నుండి పేజి వరకు సంవత్సరంఫీజులను ఇబ్బడిముబ్బడిగా పెంచేస్తున్నారు. అంతలా వేతన జీవులకు, రైతులకు, ఇతర వృత్తులవారికి రాబడి లేదు. చదువులు రానురాను అధిక ఖరీదైన వస్తువుగా మారిపోతున్నది. ఇంజినీరింగ్ ఫీజు సాలీనా రెండునుంచి రెండున్నరలక్షల వరకూఉంది. మేనేజిమెంటు సీటుకు సబ్జెక్టును బట్టి కాలేజి స్టేటస్‌ను బట్టి నిర్ణయిస్తారు. అప్పోసొప్పో చేసి నాలుగేళ్లు చదివిస్తే తరువాత తగినఉద్యోగం వస్తుందా రాదాఅనే బెంగ మొదలవుతుంది. ఏటా లక్షల ఇంజినీర్లు కాలేజీల నుండి ఉత్పత్తి అవుతున్నారు. కానీ ఉద్యోగాల్లో అంత డిమాండు లేదు. లక్షల ఖర్చు, నిరుద్యోగం, నిరాశ నిస్పృహలతో ఏదో ఉద్యోగంలో చేరి వచ్చినదాంతో తృప్తిపడి జీవించడం నేర్చుకోవలసి వస్తోంది. ప్రభుత్వంఫీజులు తగ్గించదు. తగ్గిస్తే ఫ్రొఫెసర్లకు ఇతర స్టాఫ్‌కు జీతాలివ్వలేమని యాజమాన్యాల ఆవేదన.

- డా. ఎన్.ఎస్.ఆర్. మూర్తి, సికింద్రాబాద్

## జీవవైవిధ్య పరిరక్షణ

మానవునికి ప్రకృతి, జీవవైవిధ్యం రెండు కళ్ల వంటివి. ఆధునిక మానవుని జీవనశైలి మార్పు వలన పర్యావరణ లేమితో పుడమి వేడెక్కిపోవటంతో పాటు జీవవైవిధ్యం దెబ్బతింటుంది. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక వన, జల, జీవరాశులున్న దేశాల్లోఇండియ స్థానం8వది. ఈ సంవత్సరం జీవవైవిధ్య దినోత్సవం నినాదంప్రకృతితో సామరస్యం, స్థిరమైనఅభివృద్ధి. భారత్‌లో ఉన్న 18 జీవావరణ ప్రదేశాల పరిరక్షణ కొరకు ప్రజల్లో జీవ, పర్యావరణంపై అవగావనను ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు మరింత కృషి చేయాలి. పర్యావరణంపై అవగాహన కల్పించాలి.

-షేక్ మీరా, రాజమండ్రి

## పెరుగుతున్న కరోనా కేసులు

ముంబయిలో ఇద్దరు వ్యక్తులు కరోనాతో మరణించడంతో మళ్లీ కరోనా భూతం మొదటికి వచ్చింది అప్పుడు అంత భయం లేకున్నా ఇప్పటికి స్వీయ రక్షణ చర్యలు అవసరంఅని ఈ ఉదంతంచాటుతోంది. అయితే దీనికి ప్రధాన కారణం ప్రజలలో కరోనా పట్ల పెరిగిన అవగాహన కూడా ఒక కారణం కావొచ్చు. ఏది ఏమైనా కరోనా పట్ల తగు జాగ్రత్త అవసరం అని చాటుతున్న సందర్భం ఇది

-భారత అవినాష్, జనగామ

## స్టేషన్ పాయింట్లలో గరిష్ట పరిమితిని తొలగించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం టీచర్ల బదలీ ప్రక్రియ చేపడుతున్నది. ఇందులోభాగంగానే సర్వీస్‌పాయింట్లు, స్టేషన్ పాయింట్లు, స్పెషల్ పాయింట్లు ఇస్తున్నారు. వాటి ఆధారంగా ప్లేసులకు ఆప్షన్స్ ఇవ్వవలసి ఉంటుంది. అయితే ఉపాధ్యాయులు ఒకే పాఠశాలలో ఎనిమిది సంవత్సరాల మించి పనిచేసిన వారు ఉన్నారు. వారు తప్పనిసరిగా బదలీ కావాల్సి ఉంది. అయితే టీచర్లకు స్టేషన్ పాయింట్లు కేటాయించేటప్పుడు ఎనిమిది సంవత్సరాల గరిష్టసీలింగ్ పెట్టినందున వాళ్లకువస్తున్న స్టేషన్ పాయింట్లలో కోత విధించబడుతున్నది. అందువల్ల వారు బదిలీలలో నష్టపోతారు. కాబట్టి వాళ్లు పని చేసిన గరిష్ట కాలానికి మొత్తం స్టేషన్ పాయింట్లు ఎటువంటి సీలింగ్ లేకుండా కేటాయించవలసిందిగా ఉపాధ్యాయులుకోరుతున్నారు. కావున టీచర్ల బదలీల్లో స్టేషన్ పాయింట్లు కేటాయించేటప్పుడు గరిష్టంగా ఎనిమిది సంవత్సరాల పరిమితి తొలగించాలి.

-వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్

## ఆహార పదార్థాల కల్తీ

తెలుగు రాష్ట్రాలలో ఆహార పదార్థాలు కల్తీ విపరీతంగా పెరిగిపోతూ వున్నది. ముఖ్యంగాహోటల్స్, బేకరీలు, ఫ్రై సెంటర్స్‌లో ఎక్కువగా కల్తీ పదార్థాలు విక్రయిస్తువున్నారు. ఆహార పదార్థాలల్లో రుచికోసం రంగులుకలపడం, మసాలాలు అధికంగా వాడటంవల్ల అవితిన్నవారికి జీర్ణావస్థలో మార్పులువచ్చి జీర్ణాశయం దెబ్బ తినడం, అల్సర్ల్, కాలేయ వ్యాధులు సంభవించి మృత్యువాత పడుతూ వున్నారు. సంబంధిత ఫూడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు లేకపోవడంవల్ల వారుఇష్టానుసారం పదార్థాలు తయారు చేసి విక్రయిస్తు వున్నారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు వీరిబారిన పడి అనారోగ్య సమస్యలు తెచ్చుకొని డబ్బులు కూడా విపరీతంగా ఖర్చు పెడుతూ వున్నారు. కల్తీ ఆహార పదార్థాల సెంటర్‌ల మీద దాడులు చేసి వానిని సీజ్ చేయాలి.

-కామిడి సతీష్ రెడ్డి భూపాల్ పల్లి జిల్లా

## ప్రభుత్వానికి లొంగిపోవాలి

మావోయిస్టులలో చాల మంది బాగా చదువుకున్నవారు కూడా ఉన్నారు. వీరినందరిని మార్చి 26 కల్లా రూపుమాపుతామని, ఒక్కరిని కూడా విడచి పెట్టేది లేదని కేంద్ర ప్రభుత్వం ప్రకటనలు చేస్తోంది. పహల్గామ్ దాడులలో చనిపోయిన వారి మీద అత్యంత సానుభూతి ఏర్పడింది. అలామావోయిస్టుల మరణాల మీద సమాజానికి సానుభూతి కలుగుతుందా?

-ఎన్. రామ్మలక్ష్మి, సికింద్రాబాద్

మనవి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# రోడ్డు ప్రమాదాలను ఆపేదెలా?

**నిలబడిన వాహనాలను ఢీకొడుతున్న వారు మద్యం మత్తులో గాని, నిద్ర మత్తులోగాని వాహనాలను నడుపుతుండవచ్చుననే నిపుణుల అభిప్రాయంతో ఏకీభవించక తప్పదు. ఈ నేపథ్యంలో నేషనల్ పర్మిట్ కలిగిన భారీ వాహనాలను, ట్రక్కులనూ, కంటైనర్లను నడిపే వాహనాల డ్రైవర్లకు ఒత్తిళ్లు లేని విధంగా పని గంటలను కేటాయించడంతో పాటువారు మానసిక, శారీరక అలసట నుండిసేద దీరడానికి అవసరమైన సెలవులను ఇచ్చేలా మార్గదర్శకాలను రూపొందించి వాటిని త్రికరణ శుద్ధిగా అమలు పరిచేలా యజమానులపై సంబంధిత ప్రభుత్వశాఖలు తగు చర్యలను తీసుకోవాలి. అదే క్రమంలో హెవీ మోటర్ డ్రైవర్లు సైతం ఓ వైపు రోడ్ల నిర్మాణంలో, మరో వైపు వాహనాల ఫీచర్ల లో వస్తున్న మార్పుల కనుగుణంగా ఎప్పటికప్పుడు తమ డ్రైవింగ్ నైపుణ్యాలను అప్‌గ్రేడ్ చేసుకోవాల్సిందే.**



డాక్టర్ నీలం సంపత్

గతేడాది డిసెంబర్ ముప్పైఒకటి నాటికి 66,17,100 కిలోమీటర్ల రోడ్ల విస్తీర్ణతతో ప్రపంచంలోనే అధిక విస్తీర్ణం కలిగిన రోడ్లతోఅలరారుతున్న మన దేశంలో ఎక్స్‌ప్రెస్ వేలు, నేషనల్ హైవేలు, స్టేట్ హైవేలు, డిస్ట్రిక్ట్ రోడ్లు, పట్టణ రోడ్లు, గ్రామీణ రోడ్లు, ప్రాజెక్ట్ రోడ్లు కలగలిసి దేశ ప్రజల గరిష్ట రవాణా అవసరాలను తీరుస్తున్న వైనం బహిరంగ రహస్యమే. దేశంలో మొత్తం సరుకుల రవాణా 71శాతం రోడ్డు రవాణా పై ఆధార పడుతుంటే ప్యాసింజర్ల రవాణా 85శాతం రోడ్డు మార్గం ద్వారానే జరుగుతున్న వైనం గమనార్హం. దేశంలోని మొత్తం రోడ్‌నెట్ వర్క్‌లో ఎక్స్‌ప్రెస్ వేలు, నేషనల్ హైవేలు, స్టేట్ హైవేల వాటా ఐదు శాతానికి మించిలేదు. ఐతే దేశంలో జరుగుతున్నరోడ్డు ప్రమాదాలలో సదరు హైవేల వాటా మాత్రం అరవై శాతానికి మించి వుంటుండడం ఒకింత ఆందోళన కలిగిస్తోంది. హైవేల పై జరుగుతున్న ఘోర రోడ్డుప్రమాదాలలో25శాతం ప్రమాదాలు రోడ్లపై అత్యవసర స్థితిలో ఆగిన వాహనాలతోనే జరుగుతున్నాయని మోర్త్ లెక్కలే తేల్చి చెప్తున్నాయి. అందులో మితిమీరిన వేగంతో, అలసటతో, నిద్ర మత్తులో, మద్యం మత్తులో వాహనాలను నడపడంతో పాటు రోడ్ల నిర్మాణంలో లోపాలు, వాహనాల ఫిట్‌నెస్ లేకపోవడం లాంటి కారణాలకు తోడుగా జాతీయ రహదారుల పై పార్కింగ్ పూర్తిగా నిషేధించబడిన ఏరియాల్లో భారీ వాహనాలను, ట్రక్కులను పార్క్ చేస్తుండడం మూలాన వంద, వంద ఇరవై కిలోమీటర్ల వేగంతో వాహనాలను నడిపే వెసులుబాటు వున్న సదరు రోడ్లపై నిబంధనలకు విరుద్ధంగా నిలిపివేస్తున్న వాహనాల ఉనికిని కలలో కూడా ఊహించని వాహన చోదకులు వాటిని ఢీకొట్టి ఘోర రోడ్డు ప్రమాదాలకు తెరదీస్తుండడం మన దేశ రహదారులపై భద్రతతో కూడిన ప్రయాణాల పట్ల శరాఘాతంగా మారుతుందని భావించక తప్పదు. నేషనల్ పర్మిట్‌తో వేల కిలో మీటర్ల దూరం ప్రయాణం చేస్తున్న భారీ ట్రక్కులు, కంటైనర్లు, లారీలు, వ్యాన్‌ల డ్రైవర్లే తమ అత్యవసర అవసరాలను తీర్చుకోవడానికో లేదా అలసట నుండి కాసింత సేద దీరడానికో లేదా తమ వాహనాలకు ఏర్పడిన రిపేర్లకోసమో గాని హైవేలపై నిబంధనలకు వ్యతిరేకంగా జాతీయ రహదారులపై వాహనాలను నిలిపివేస్తున్న మూలాన మొన్నటికి మొన్న లక్నోలోని ప్రయాగ్‌రాజ్‌లో, కటక్ భువనేశ్వర్ హైవే పైన తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై కోదాడ ,సూర్యాపేట దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదాలతో పాటు పంజాబ్, హర్యానా, గుజరాత్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, కేరళ, తమిళనాడులలోనూ నిరంతరంగా జరుగుతుండడం బహిరంగ రహస్యమే. వాటికి కొనసాగింపుగా నిన్నటికి నిన్న తెలంగాణ రాష్ట్రంలో వికారాబాద్ జిల్లా పరిగి మండలం రత్నాపూర్ గ్రామ సమీపంలో బీజాపూర్‌హైదరాబాద్ 163వ జాతీయ రహదారిపై ఆగివున్న లారీని పెళ్లి బస్సు వెనుక నుండి ఢీ కొట్టిన ఘోర ప్రమాద దుర్ఘటనలో నలుగురు స్పాట్‌లో మరణించగా, ఆరుగురి పరిస్థితి విషమంగా వుంది. మరో ఇరవై మంది క్రిటికల్ కేర్ హాస్పిటల్లలో చావు బతుకులతో పోరాడుతున్నారు. రహదారులపై ఆగివున్న వాహనాలతో జరుగుతున్న ఈ మారణకాండ ప్రతి రోజూ దేశంలో ఏదో ఒక రాష్ట్రంలో ఏదో ఒక రహదారిపై అవిశ్రాంతంగా కొనసాగుతున్న వైనంతో సురక్షిత ప్రయాణానికి నెలవుగా కొనసాగాల్సిన అన్ని రహదారులు నరకానికి రాదారులుగా మారుతుండడం దురదృష్టకరమే. ఎక్స్‌ప్రెస్ వేలు, జాతీయ, రాష్ట్ర రహదారులన్నింటిపై ప్రతి ఏభై కిలోమీటర్లకు ఒకటి చొప్పున డ్రైవర్లు విశ్రాంతి తీసుకోవడానికి అవసరమైనరెస్ట్ రూములను అన్ని వసతులతో నిర్మించాలి. సదరు విశ్రాంతి



గదులలో డ్రైవర్ల వస్తువులతో పాటు వారి వాహనాలకు పూర్తి భద్రతను కల్పించాలి. అదే విధంగా ఏవైనా వాహనాలు ఫిట్‌నెస్ లోపించి రహదారులపై బ్రేక్ డౌన్ అయి నడిరోడ్డు పై మొరాయించినప్పుడు సదరు వాహనం ఉనికిని తెలియ జేస్తూ అవసరమైన మలుపు కోసంఇండికేటర్లూ, రేడియం స్టిక్కర్లు, తాత్కాలిక బ్యారికేడ్లతో ఆ రోడ్డు పై నడిచే ఇతర వాహనాలకు దారి మళ్లిస్తూ హెచ్చరికలను జారీచేయాలి. ప్రమాద దుర్ఘటనలో గాయపడిన వారికి అవసరమైన తక్షణ వైద్య సహాయాన్ని అందించడానికి సకల వసతులతో కూడిన అంబులెన్స్ సదుపాయంతో పాటు గోల్డెన్ అవర్‌లో ప్రమాదాల్లో గాయపడిన వారిని చేర్చడానికి అవసరమైన క్రిటికల్ కేర్ హాస్పిటల్స్‌ని స్థాపించాల్సిందే. నేషనల్ హైవే అథారిటీ నిబంధనల ప్రకారం హైవే నుండి 250 మీటర్లలోపు ఎలాంటి దాబాలు, హోటల్‌లూ, మద్యం షాప్‌లతో పాటు మరే ఇతర కమర్షియల్ ఎస్టాబ్లిష్‌మెంట్‌లను నెలకొల్పరాదు. నిజానికి ఈ దేశ ప్రజలకు పూర్తి భద్రతతో కూడిన రహదారి ప్రయాణం కలగా కాకుండా నిజంగా మారాలంటే మోర్త్‌చే గుర్తించబడిన రోడ్ సేఫ్టీ స్టేక్ హోల్డర్లయిన రవాణాశాఖ, రోడ్లు భవనాల శాఖ, వైద్యశాఖ, పోలీసుశాఖలు పరిపూర్ణ సమన్వయంతో తమ విధులను నెరవేర్చాల్సిందే. నేషనల్ రోడ్ సేఫ్టీ అథారిటీ నియమ నిబంధనలను ఉల్లంఘిస్తూ జాతీయ రహదారులను ఆనుకొని ఉన్న హోటళ్లు, రెస్టారెంట్లు, డాబాల దగ్గర, నీటి సదుపాయాలు గలిగిన చోట జాతీయ రహదారులపై వాహనాలను నిలిపివేస్తూ ఘోర రోడ్డు ప్రమాదాలకు కారణాలుగా మారుతున్న డ్రైవర్లను ట్రాఫిక్ నియమాల ననుసరించి కఠినంగా శిక్షించాల్సిందే. అదే విధంగా నిర్మాణ లోపాల తో రోడ్లపై బ్లాక్ స్పాట్లుగా మారిన ప్రదేశాలను గుర్తిస్తూ వాటిని ఎప్పటికప్పుడు తొలగించాలి. లేదా హెచ్చరిక బోర్డులను ఏర్పరచాలి. జాతీయ రహదారులపై విద్యుచ్ఛక్తి సదుపాయం అందుబాటులో లేని చోట సోలార్ సహాయంతో ఎల్.ఇ.డి లైట్లను అమర్చాలి. కృత్రిమ మేధస్సును గరిష్ఠస్థాయిలో సద్వినియోగం చేసుకుంటూ సి.సి కెమెరాలుఇతర సాంకేతిక వ్యవస్థల తోడ్పాటుతో హైవేల పై వాహనాల కదలికలను వాటి వేగాన్ని ఎప్పటికప్పుడు గుర్తించి సంబంధిత నియంత్రణ శాఖలకు తెలియ జేసే ఓ శాశ్వత నిరంతర నిఘావ్యవస్థను ఏర్పాటు చేయాల్సిందే. ఈ నేపథ్యంలో జాతీయ రహదారులపై బస్ బేలు, ఇతర అనుమతించబడిన ప్రదేశాలలో తప్ప రోడ్లపై, రోడ్డు క్రాసింగ్‌లూ, మూల మలుపులూ, ఎత్తైన ప్రదేశాల్లో , వంతెనల లాంటి ప్రదేశాల్లో రోడ్లపై వాహనాలను నిలిపివేసినా విధించబోయే శిక్షలూ, జరిమానాల పట్ల వాహన చోదకులను చైతన్య పరచాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. అదే విధంగా జాతీయ రహదారుల పై ప్రయాణించే వాహనాల ఫిట్‌నెస్‌ని సైతం రవాణాశాఖ ఆకస్మికంగా తనిఖీ చేయాల్సిందే. వివిధ సందర్భాలలో ట్రాన్స్‌పోర్ట్ యజమానులు వివిధ ఉత్పత్తి సంస్థలు, డిస్ట్రిబ్యూటర్లతో చేసుకున్న ఒప్పందాల మేరకు కన్ సైన్‌మెంట్‌ను నిర్ణీత సమయం లోపు గమ్యస్థానాలకు చేర్చాల్సిన షరతులను తృప్తిపరిచే క్రమంలో డ్రైవర్లను వేగంగా వెళ్లమని ఒత్తిళ్లకు గురిచేయడం పరిపాటిగా మారుతోంది. ఈ నేపథ్యంలో డ్రైవర్లు మితిమీరిన వేగంతో వాహనాలను నడుపుతూ ప్రమాదాలకు కారకులౌతున్నారు. ఓ వైపు విరామం లేకుండా వాహనాలను నడపాల్సి రావడం మూలాన తమ వాహనాలకు ఏర్పడిన ఏదో రిపేర్ కారణంగా అక్కడనుండి కదల లేక అనుమతి లేని ప్రదేశాల్లో వాహనాలను నిలిపేవారు. మరో వైపు నిర్దిష్ట కాలపరిమితి లోపు సరుకులను గమ్యానికి చేర్చాలనే తొందరలో అతివేగంతో వాహనాల ను నడిపేవారు. ఇద్దరూ కలిసి జాతీయ రహదారుల పై ఘోర రోడ్డు ప్రమాదాలను సృష్టిస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. నిలబడిన వాహనాలను ఢీకొడుతున్న వారు మద్యం మత్తులో గాని, నిద్ర మత్తులోగాని వాహనాలను నడుపుతుండవచ్చుననే నిపుణుల అభిప్రాయంతో ఏకీభవించక తప్పదు. ఈ నేపథ్యంలో నేషనల్ పర్మిట్ కలిగిన భారీవాహనాలను, ట్రక్కులనూ, కంటైనర్లను నడిపే వాహనాల డ్రైవర్లకు ఒత్తిళ్లు లేని విధంగా పని గంటలను కేటాయించడంతో పాటువారు మానసిక, శారీరక అలసట నుండిసేద దీరడానికి అవసరమైన సెలవులను ఇచ్చేలా మార్గదర్శకాలను రూపొందించి వాటిని త్రికరణ శుద్ధిగా అమలు పరిచేలా యజమానులపై సంబంధిత ప్రభుత్వశాఖలు తగు చర్యలను తీసుకోవాలి. అదే క్రమం లో హెవీ మోటర్ డ్రైవర్లు సైతం ఓ వైపు రోడ్ల నిర్మాణం లో, మరో వైపు వాహనాల ఫీచర్ల లో వస్తున్న మార్పుల కనుగుణం గా ఎప్పటికప్పుడు తమ డ్రైవింగ్ నైపుణ్యాల ను అప్ గ్రేడ్ చేసుకోవాల్సిందే. ●

# సామాజిక మాధ్యమాలకు బానిసలవుతున్న యువత

తంగళ్ళ పల్లి కుమార స్వామి

నేడు యువత సామాజిక మాధ్యమాల బారినపడి విలువైన భవిష్యత్‌ని సర్వనాశనం చేసుకుంటూ వున్నారు. కొంత మందికి క్రికెట్ అంటే పిచ్చి. స్నేహితులతో కలిసి ఐపీఎల్‌లో ప్రతి క్రికెట్ మ్యాచ్ తిలకించిన తర్వాత సెల్‌ఫోన్లో ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లోకి ప్రవేశించి పందేలు కట్టడం ప్రారంభించడం జరుగుతుందని ఆరోపణలు వినవస్తూ వున్నాయి. ఆరంభంలో నగదు రావడంతో మరింత ఉత్సాహం చూపిస్తారు. తరువాత పందేల్లో రూ.వేలనగదు పోగొట్టుకున్న సందర్భాలు ఉన్నాయి. తొలుత బంధువులు, తెలిసినవారి వద్ద అప్పులు చేయడం, నగదు కోసం ప్రైవేటు వ్యాపారుల వద్ద అధిక వడ్డీకి రుణాలు తీసుకున్న తర్వాత బకాయిలు పెరిగిపోవడంతో చోరీలకు దిగి పోలీసులకు చిక్కిపోతూ వున్నారు. అరచేతిలో ఇమిడే సెల్‌ఫోన్‌తో సమస్త ప్రపంచాన్ని వీక్షించే అవకాశం వచ్చింది. తాము చదివే కోర్సులకు సంబంధించి సమాచారాన్ని సేకరించి, జ్ఞానాన్ని విస్తృతం చేసుకుంటున్నారు. కొందరు మాత్రం సామాజిక మాధ్యమాలు, క్రికెట్ బెట్టింగ్‌లు, ఓటీటీల్లో సినిమాల వీక్షణతో కాలక్షేపం చేస్తూ జీవితాన్ని బలిచేసుకుంటున్నారు. డిగ్రీ, ఇంజినీరింగ్ విద్యార్థులు సెల్‌ఫోన్‌లను ఎక్కువగావాడతారు. తల్లిదండ్రులు కొని ఇస్తే అప్పటి నుంచి వానిని రోజూ రాత్రి ఫోన్లో ఓటీటీ ప్లాట్‌ఫాం, యాప్‌లలో వీడియోలు చూడటం ప్రారంభించడం, నిద్రపోకుండా తెల్లవారుజామున రెండు, మూడు గంటల వరకు సెల్‌ఫోన్ చూస్తూ గడిపేస్తున్నారు. రాత్రి నిద్రపోకపోవడం వల్ల ఉదయం తరగతి గదిలో మత్తుగా ఉండి అధ్యాపకులు చెప్పే పాఠాలు వారికి అర్థం కావడం లేదు. ఏకాగ్రత దెబ్బతిని చదువుపై దృష్టి కేంద్రీకరించలేకపోతున్నారు. అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. కరోనా లాక్‌డౌన్ కారణంగా ఇంట్లోనే ఉండాల్సి రావడం, ఖాళీ సమయం ఎక్కువగా లభించడంతో యువతఓటీటీలు, యాప్‌లు చూడటానికి అలవాటుపడ్డారు. ఓటీటీలో కొత్త సినిమాలు, వెబ్ సిరీస్‌ల్లో అశ్లీల సన్నివేశాలు, సంభాషణలు నేరుగా ప్రసారమవుతున్నాయి. ప్రస్తుతం ఎలాంటి సెన్సార్‌షిఫ్ లేకపోవడంతో వీటిని చూసి పిల్లలు, యువత పాడైపోతున్నారని సామాజికవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హింసాత్మక, లైంగిక కార్యకలాపాల దృశ్యాలు నేరుగా ప్రసారం అవుతుండటంతో యువత తీవ్రంగా ప్రభావితమై చెడిపోతున్నారు. విద్యార్థులు ఏకాగ్రత దెబ్బతిని సరిగా చదువుపై దృష్టిసారించలేకపోతున్నారు. తలనొప్పి, కంటిచూపు ఇతర అనారోగ్య సమస్యలు చుట్టుముడుతున్నాయి. యాంత్రిక జీవనంలో సంస్కృతి, సంప్రదాయాలు మరిచిపోతున్నారు. నైతిక విలువలు, ప్రమాణాలు దిగజారిపోయి అడ్డదారులు తొక్కుతున్నారు. గంజాయి, మత్తు పదార్థాలు, మద్యం అక్రమ రవాణాచేస్తూ పోలీసులకు చిక్కుతున్నారు. జల్సాలకు అలవాటు పడి ఈ దందాలోకి దిగినట్లు పోలీసుల విచారణలో తేలుతుంది. ఎనిమిది నుంచి పది గంటలు స్మార్ట్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్‌లలో సినిమాలు, వీడియోలు చూడటం వల్ల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోంది. పిల్లలు, యువతలో అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. తలనొప్పి, కంటి చూపు సమస్యలు వస్తున్నాయి. మానసిక కుంగుబాటుకు లోనవుతున్నారు. మత్తుపదార్థాల సేవనానికి అలవాటుపడి బానిసలై నగదు కోసం నేరాలకు దిగడంచాలా ఆందోళనకరం. ఆన్‌లైన్ బెట్టింగ్‌లు వచ్చిన తర్వాత పోలీసులు నిఘాపెట్టి పట్టుకోవడం కష్టసాధ్యంగా మారింది. ఐపీఎల్ సమయంలో పెద్దఎత్తున బెట్టింగ్‌లలో యువత భారీ ఎత్తున నగదు పోగొట్టుకున్నారు. రూ.లక్షల అప్పు చేసి తీర్చలేక బలవన్మరణాలకు పాల్పడుతూ తల్లిదండ్రులకు పుత్రశోకాన్ని మిగుల్చుతున్నారు. సెల్‌ఫోన్‌ను సద్వినియోగం చేసుకుంటే ఎన్నో కొత్త విషయాలు తెలుసుకోవచ్చు. విద్యార్థులు, యువత పలురకాల ఆటలు ఆడేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని నిపుణులు సూచిస్తున్నారు. వారికి ఇష్టమైన కళలో శిక్షణఇప్పిస్తే రాణిస్తారు. యోగ, ధ్యానం సాధన చేయించడం ద్వారా ఏకాగ్రత సాధిస్తారు. పిల్లల నడవడికపై ప్రత్యేక దృష్టి పెట్టి దారితప్పక ముందే వారు సన్మార్గంలో నడిచేలా చూడాలి. తల్లిదండ్రులు ఎంత తీరిక లేకుండా ఉన్నా పిల్లలకు మాత్రం తగిన సమయం కేటాయించాలి. వారితో ప్రేమగా మాట్లాడి ఇష్టాయిష్టాలు తెలుసుకోవాలి. మంచి, చెడు గురించి వివరంగా చెప్పాలి. సానుకూల దృక్పథంలో ఆలోచించేలా వుండాలి. విద్యార్థులు, యువత బలహీనతలను ఆసరాగా తీసుకొని బెట్టింగ్ తరహా వ్యాపారాలు కొంతమంది చేస్తున్నారని సామాజికవేత్తలు అభిప్రాయం వెలిబుచ్చుతూ వున్నారు. తొమ్మిది గంటల కల్లా పిల్లలని నిద్రపుచ్చి తెల్లవారుజామున ఐదు గంటలకే నిద్ర లేపి ధ్యానం, యోగా సాధన చేయించాలి. ●

# సాయుధ సంపదలో భారత్ ముందంజ

బి.మధుపాళి

అత్యంత ఆధునిక ఆయుధ సంపత్తి, స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన పదునైన ఆయుధాలు, మన త్రివిధ దళాల అత్యాధునిక శిక్షణ/అంకితభావం అన్నీ కలిసి నేడు భరతమాతను నాలుగవ అత్యంత శక్తివంతమైన దేశంగా మనల్ని సగర్వంగా నిలిపాయి. భూతలం, సముద్ర ఉపరితలం, గాలిలోనూ అత్యంత శక్తివంతమైన త్రివిధ సాయుధాల దళాలు మనసొంతం. భారత మిలటరీలో 1.45 మిలియన్ల ఆక్టివ్ సైనికులు, 1.15మిలియన్ల రిజర్వ్ రక్షణ బలగాలు, 2,229 ఏయిర్‌క్రాఫ్టులు, 4,201 యుద్ధ ట్యాంకులు, స్వదేశీ తేజాస్/అర్జున్ లాంటి 'మేక్ ఇన్ ఇండియా' ట్యాంకులతో కూడిన ఆయుధ సంపత్తి, నిరంతరం దేశ రక్షణలో సిద్ధంగా ఉన్నాయి. భారతాన్ని అభేద్యమైన దేశంగా నిలుపుతున్నాయి. గ్లోబల్ ఫైర్ పవర్ ఇండెక్స్ 2025" ప్రకారం, 145 దేశాల మిలటరీ పవర్ ఆధార జాబితాలో భారత్‌ది 4వ స్థానంగా నిర్ణయించబడింది. రక్షణశాఖలో సుశిక్షితులైన త్రివిధ బలగాల సంఖ్య, అణ్వాయుధ సామర్థ్యం, స్వదేశీ ఆయుధ పరిజ్ఞానం, అత్యంత ఆధునిక ఆయుధ సంపత్తి, దేశ ఆర్థిక పరిస్థితి, సహజ భౌగోళిక స్థానం, రక్షణశాఖ బడ్జెట్, లాజిస్టిక్స్ అండ్ ఇండస్ట్రియల్ సామర్థ్యం, అందుబాటులో ఉన్న విలువైన సహజ వనరులు లాంటి పలు అంశాలను పరిగణనలోకి తీసుకొని గ్లోబల్ ఫైర్ పవర్ ఇండెక్స్ 2025ను రూపొందించారు. నేడు అమెరికా, రష్యా, చైనా తర్వాత తనదైన 4వ అత్యంత బలమైన శక్తిగల భద్రతావ్యవస్థ మన భారత్ నిలువగా ఇతర స్థానాల్లో సౌత్ కొరియా, యూకె, ఫ్రాన్స్, జపాన్, టర్కీ, ఇటలీ దేశాలు తొలి 10 స్థానాలను ఆక్రమించాయి. మన రక్షణ శాఖలో ఆధునిక టెక్నలాజికల్ ఇన్నొవేషన్లు, సైబర్ వార్‌ఫేర్ సామర్థ్యం, గ్లోబల్ అలియాన్స్, ఆర్థిక ప్రతిష్టత లాంటివని నేడు ఆయాదేశాల రక్షణదళాల బలానికి కారణమవుతున్నాయి. అతి తక్కువ మిలటరీ సగటు వయస్సు కలిగిన దేశంగా భారత్ ప్రథమ స్థానాన్ని ఆక్రమించింది. అత్యంత బలమైన ఆర్మీ, దేశ అధిక జనాభా, సాయుధ వాహనాలు, రహదారులు, బొగ్గు ఉత్పత్తి, లేబర్ ఫోర్స్ లాంటివనరులు అత్యధికంగా కలిగిన 2వ దేశంగా భారత్



నిలబడింది. అత్యంత శక్తివంతమైన రక్షణ వ్యవస్థ కలిగిన 4వ దేశంగా భారత్ ధైర్యంగా నిలబడింది. మొబైల్ ఆర్టిలరీ ఫీల్డ్ గన్స్, నావల్ ఏయిర్ క్రాఫ్ట్ క్యారియర్స్ ఫ్లీట్ బలం, పర్చేజ్ పవర్ పారిటీల్లో 3వ స్థానంలో భారత్‌నిలుస్తున్నది. మొత్తం మిలటరీ ఏయిర్ క్రాఫ్టులు, ఫైటర్ ఏయిర్ క్రాఫ్టులు, ట్రాన్స్‌పోర్ట్ ఏయిర్ క్రాఫ్టులు, హెలీకాప్టర్లు, నావల్ వార్‌షిప్ డిస్ట్రాయర్లు, టోటల్ రైల్వే కవరేజ్, డిఫెన్స్ బడ్జెట్ రంగాల్లో ప్రపంచ దేశాల్లో 4వ స్థానంలో ఉన్నది మన భారతం. భారత ఆర్మీలో 21 లక్షల సైనికులు/ సిబ్బంది, ఏయిర్ ఫోర్స్‌లో 2 లక్షలు, నావికా దళంలో 1.42 లక్షల వీర సైనికులు ఉన్నారు. ఈ త్రివిధ దళాలకు తోడుగా బలమైన పారామిలటరీ బలగాలు కూడా ఎల్లవేళల సిద్ధంగా ఉన్నాయి. భారత అమ్ముల పొదలో 5000 కిమీ రేంజ్ కలిగిన ఇంటర్‌కాంటినెంటల్ బాలిస్టిక్ మెయిల్స్, సబ్ మెరైన్ బాలిస్టిక్ మెసైల్స్, ఏయిర్‌లాంచ్ క్రూజ్ మెసైల్స్, అత్యంత బలమైన అగ్ని5 మెసైల్స్ లాంటివి మన దేశ రక్షణ బలాన్ని ఇనుమడింప జేస్తున్నాయి. మన మెసైల్స్ వ్యవస్థలో బ్రహ్మోస్ సూపర్ సోనిక్ మెసైల్స్, 5వ తరం అస్త్రా ఏయిర్‌టుఏయిర్ మెసైల్స్, మీడియం రేంజ్ సర్ఫేస్ టుఏయిర్ ఆకాష్ మెయిల్స్ లాంటివి భారత రక్షణ శక్తిని మరింత పెంచుతున్నాయి. మన వైమానిక దళంలో ఏయిర్ టుఏయిర్/ఏయిర్‌టుసర్ఫేస్ సుఖోయ్ ఫైటర్ ఏయిర్ క్రాఫ్టులు, 300 కిమీ రేంజ్ కలిగిన రఫేల్ ఫైటర్ జెట్లు మన వైమానిక భద్రతకు రక్షణ కల్పిస్తున్నాయి. భారత నావికా దళంలో ఐఎన్ఎస్ విక్రమాదిత్య ఏయిర్ క్రాఫ్ట్ క్యారియర్, ఐఎన్ఎస్ కోల్‌కతా డిస్ట్రాయర్, అత్యాధునిక హెవీవెయిట్ వరుణాస్త్ర టార్పెడో లాంటివి సముద్రదళం చేతుల్లో ఉన్నాయి. ఇండియన్ ఆర్మీ, ఇండియన్ ఏయిర్ ఫోర్స్, ఇండియన్ నావల్ సర్వీసులు అత్యంత శక్తివంతమైన ఆయుధాలను, డిఫెన్స్ వ్యవస్థలను కలిగి సైనిక సంఖ్యలో అత్యధిక శక్తివంతమైన దేశంగా నేడు భారత్ ప్రపంచ దేశాల ముందు సగర్వంగా, ఆయుధాలు చేతపట్టుకొని, తలెత్తుకోని, విజయ దరహాసంతో ధైర్యంగా నిలబడుతున్నది. నేడుకొనసాగుతున్న ఆపరేషన్ సింధూర్ 2.0 తర్వాత పూర్తి స్థాయి యుద్ధమే జరిగితే కొన్ని గంటలు లేదా ఒకటి రెండురోజుల్లో పాకిస్థాన్ నేలమట్టం కావడం, పిఓకెను తిరిగి మనంస్వాధీనం చేసుకోవడం ఖాయమని మన బలగాలు రుజువు చేస్తున్నాయి. ●

# ఇడి అన్ని హద్దులు దాటేసింది!



## టాస్‌మాక్‌పై దాడి కేసులో 'సుప్రీం' చీవాట్లు

**న్యూఢిల్లీ, మే 22:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అన్ని హద్దులు దాటుతోందని సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. అంతేకాకుండా తమిళనాడు టాస్మాక్ లిక్కర్ కేసు దర్యాప్తునకు సంబంధించి మొత్తం దర్యాప్తుపై స్టే విధిస్తూ ఆదేశాలిచ్చింది. చీఫ్‌జస్టిస్ బిఆర్ గవాయి, జస్టిస్ అగస్టీన్ జార్జి మాసిహ్‌లోకూడిన బెంచ్ ప్రభుత్వ ఆధ్వర్యంలోని సంస్థపై భారీ ఎత్తున దాడులకు దిగడంపై సుప్రీం ఆగ్రహం వ్యక్తంచేసింది. తమిళనాడు ప్రభుత్వం దాఖలుచేసిన పిటిషన్లపై ఇడికి సుప్రీం నోటీసులు జారీచేసింది. తమిళనాడు స్టేట్ మార్కెటింగ్ కార్పొరేషన్ ఇడి దాడులను సవాల్‌చేస్తూ పిటిషన్లు దాఖలు చేసింది. దీనితో సుప్రీం తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేస్తూ వేసవి సెలవుల అనంతరం ఈ పిటిషన్లు విచారిస్తామని, ఈలోపు ఇడి తన వివరణ ఇవ్వాలంటూ సీరియస్ అయింది.

లౌకిక నిర్మాణక్రమాన్ని ఇడి చర్యలు అధిగమించి ఉల్లంఘించాయని టాస్‌మాక్‌పై దర్యాప్తు ఇక్కడితో నిలిపివేయాలని ఆదేశించింది. మీ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అన్ని హద్దులు దాటింది. ఒక కార్పొరేషన్‌పై ఈ దర్యాప్తు ఎలా చేస్తారు. దేశ లౌకిక క్రమాన్ని మీరు ఉద్దేశ్యపూర్వకంగా ఉల్లంఘిస్తున్నారని బెంచ్‌పై న్యాయమూర్తులు అదనపు సొలిసిటర్‌జనరల్ ఎస్‌విరాజునుద్దేశించి వ్యాఖ్యలుచేసారు. ఎఎస్‌జి బెంచ్ ఆదేశాలను వ్యతిరేకించారు. సుమారు 1000 కోట్లరూపాయలమేర అవినీతి జరిగిందని, ఇడి తన హద్దులను ఎక్కడా అతిక్రమించలేదని, ఈకేసులో కూడా అతిక్రమించలేదన్నారు. సీనియర్ న్యాయవాదులు కపిల్‌సిబాల్, అమిత్ ఆనంద్ తివారిల వాదనలను కూడా బెంచ్ పరిగణనలోనికి తీసుకుంది. ఇడి సుమారు 40ఎఫ్‌ఐఆర్‌లు ఈకేసుల్లో దాఖలుచేసిందని, 2014నుంచి జారీ అయిన లిక్కర్‌షాప్ లైసెన్సులకు సంబంధించి ఇడి రంగప్రవేశంచేసిందన్నారు. టాస్‌మాక్ కేంద్ర కార్యాలయంపై దాడిచేయడం ఎండిని కస్టడీలోకి తీసుకోవడం వంటివి రాజ్యాంగాన్ని ఉల్లంఘించడమేనని సీనియర్ న్యాయవాదులు చెప్పారు. రాష్ట్ర అధీనంలోని టాస్‌మాక్‌పై మీరెలా దాడిచేస్తారని ప్రశ్నించారు.

మాజీ అటార్నిజనరల్ ముకుల్ రోహత్గి రాష్ట్రం తరపున వాదనలు వినిపించారు. టాస్‌మాక్ అధికారుల ఫోన్లకు సంబంధించి క్లోనింగ్‌చేసిన కాపీలను కూడా తీసుకున్నదని, వారి గోప్యతను ఉల్లంఘించి కోర్టు మార్గదర్శకాలు సైతం బేఖాతరుచేసిందని స్పష్టంచేసారు. అయితే మద్రాసు హైకోర్టు గత ఏప్రిల్‌నెలలో ఇచ్చిన ఉత్తర్వులప్రకారం ఇడి దాడులుచేసిందని వాదించారు.

హైకోర్టు బెంచ్ టాస్‌మాక్‌పై వచ్చిన ఆరోపణలు తీవ్రస్థాయిలో ఉన్నాయని, మనీలాండరింగ్ నిరోధక చట్టంపరిధిలో ఈ కేసు దర్యాప్తు చేయాల్సి ఉందని వాదించారు. అంతకుముందు ఇడి భారీ ఎత్తున అవకతవకలు జరిగాయని, రూ.1000 కోట్లు అక్రమ లావాదేవీలు జరిగాయని, బ్రూవరీలు, బాట్లింగ్ యూనిట్ల సాయంతో లెక్కలు తేలని నగదును దారి మళ్లించారని, అలాగే కాంట్రాక్టులు దక్కించుకోడంకోసం కిక్‌బ్యాక్స్ పెద్దమొత్తంలో అందాయని టాస్‌మాక్‌నుంచి మరింతగా ఆర్డర్లు పొందేందుకు వీలుగా ముడుపులు ముట్టచెప్పారన్నారు.



### సల్మాన్‌నివాసంలోకి చొరబడేందుకు యత్నించిన
## ఇద్దరి అరెస్టు

**ముంబయి, మే 22:** బాలివుడ్ నటుడు సల్మాన్‌ఖాన్‌నివాసంలోప్రవేశించేందుకు ప్రయత్నించిన ఒకమహిళ మరో వ్యక్తిని ముంబయి పోలీసులు అరెస్టుచేసారు. బాంద్రా వెస్ట్‌లోని గెలాక్సీ అపార్టుమెంట్లలో ఉన్న సల్మాన్‌ఖాన్ నివాసంలోని వీరిద్దరు విడివిడిగా ప్రయత్నాలు చేసినట్లు తేలింది. నిందితులు 23 ఏళ్ల జితేంద్ర కుమార్, 32 ఏళ్ల ఇషాఛాబ్రాగా గుర్తించారు. సింగ్ ఛత్తీస్‌ఘర్‌కు చెందినవాడని ఖాన్ ఇంటిముందు ఉదయం 9.45 గంటలకు తచ్చాడుతూ కనిపించాడని పోలీసులు తెలిపారు. సల్మాన్ సెక్యూరిటీగా ఏర్పాటుచేసిన పోలీస్ వెంటనే అక్కడినుంచి వెళ్లిపోవాలని హెచ్చరించాడు. అసహనంతో ఈ నిందితుడు తన మొబైల్‌ఫోన్‌ను నేలకేసి కొట్టినట్లు తెలుస్తోంది. తిరిగిసాయంత్రం గెలాక్సీ అపార్టుమెంట్‌లోకి అదే అపార్టుమెంట్‌లో నివసిస్తున్న ఒక వ్యక్తి కారులో వచ్చాడు. అయితే పోలీసులు మళ్లీ ఆతడిని నిలువరించారు. ఈసారి బాంద్రా పోలీసులకు ఆతడిని అప్పగించారు. ఇంటరాగేషన్‌లో సింగ్ తాను సల్మాన్‌ను కలవాలని భావించానని, పోలీసులు అడ్డుకున్నారని, ఎలాగైనా కలిసేనెపంతోనే తాను భవనంలోకి ప్రవేశించానని అన్నారు. ఆ తర్వాతరోజు ఇషా చాబ్రా అనే మహిళా ఇదేవిధంగా తెల్లవారుఝామున 3.30 గంటలకు ప్రయత్నించింది. అపార్టుమెంట్ లిఫ్ట్‌వరకూ రాగలిగిందని అక్కడ నిలిపివేసామన్నారు. అక్రమంగా ఇతరుల ఇళ్ల లోకి ప్రవేశించే ప్రయత్నం కింద వారిద్దరిని అరెస్టుచేసి కేసునమోదుచేసినట్లు తెలిపారు. గత ఏడాది ఏప్రిల్ 14వ తేదీనుంచి కూడాసల్మాన్ ఖాన్ హైసెక్యూరిటీలో కొనసాగుతున్నారు. బైక్‌పై వచ్చిన ఇద్దరు దుండగులు సల్మాన్‌ఖాన్ గెలాక్సీ అపార్టుమెంట్లవద్ద కాల్పులుజరపడంతో సెక్యూరిటీ పెంచారు. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌కు చెందినవారే ఈ పనిచేసారని అప్పట్లో పోలీసులు భావించారు. 2023లో ఎన్‌ఐఎ బిష్ణోయ్‌గ్యాంగ్ టార్గెట్‌చేసిన టాప్ పదిమందిలో

## జెవిష్ మ్యూజియంలో ఇద్దరు ఇజ్రాయెల్ ఎంబసీ సిబ్బందిపై కాల్పులు

**వాషింగ్టన్,మే 22:** వాషింగ్టన్‌లోని ఇజ్రాయెల్ రాయభార కార్యాలయంలో ఇద్దరు సిబ్బందిపై ఆగంతకులు కాల్పులు జరపడంతో వారు చనిపోయారు. జెవిష్ మ్యూజియంలో జరిగిన కార్యక్రమంలో వారు పాల్గొన్న సందర్భంగా ఈ కాల్పులు జరపడంతోపాటు ఆగంతకుడు పాలస్తీనాకు స్వేచ్ఛ నివ్వాలంటూ గట్టిగా అరిచినట్లు తేలింది. వెంటనే అప్రమత్తం అయిన సిబ్బంది ఆగంతకుడిని అరెస్టుచేసింది. ఇజ్రాయెల్ విదేశాంగమంత్రి గిడియాన్ సార్ మృతులు యారోన్ లిసిన్‌స్కీ, సారా మిల్‌గ్రిమ్‌లుగా గుర్తించి టనట్లు తెలిపారు. లిషిన్‌స్కీ ఒక రీసెర్చి అసిస్టెంట్ అని మిల్‌గ్రిమ్ బృందాలను ఇజ్రాయల్‌కు పంపించడం, పర్యటనలకు ప్రణాళికలు వేస్తారని తెలిపారు. వాషింగ్టన్‌లోని జెవిష్ మ్యూజియంలో జరిగిన కార్యక్రమంనుంచి వెళ్లిపోతుండగా నలుగురు ఉన్న గ్రూప్‌వైపునకు దూసుకువచ్చి కాల్పులుజరిపాడని మెట్రోపాలిటన్ చీఫ్ పమేలా స్మిత్ చెప్పారు. చికాగోకు చెందిన ఎలియాస్



రోడ్రిగ్‌గా ఆగంతకుడిని గుర్తించారు. కాల్పులకు ముందు మ్యూజియం బయట తచ్చాడినట్లు పరిశీలనలో తేలింది. కాల్పులుజరిపిన వెంటనే ఈ కార్యక్రమంలో పాల్గొన్న సెక్యూరిటీ ఆతడిని వెంటనే పట్టుకున్నదని పమేలాస్మిత్ చెప్పారు. పాలస్తీనాకు స్వేచ్ఛ ఇవ్వండి, స్వేచ్ఛను ఇవ్వండి అంటూ గట్టిగా అరిచాడన్నారు.

ప్రస్తుతం ఎలాంటి ముప్పు లేదని శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం లేదన్నారు. ఈ దాడితో ఇజ్రాయెల్ దౌత్యకేంద్రానికి భద్రతను పెంచారు. విద్వేషం, విప్లవభావాలకు అమెరికాలో తావులేనిఈ దాడి సమాచారం తెలిసిన అధ్యక్షుడు ట్రంప్ తన ట్రూత్ సోషల్‌మీడియాలోపేర్కొన్నారు. హోంల్యాండ్ సెక్యూరిటీకార్యదర్శి క్రిస్టి నియోమ్ వీరి మరణాలను ధృవీకరించారు. ఎఫ్‌బిఐ క్షేత్ర కార్యాలయానికి సమీపంలోనేజెవిష్ మ్యూజియం ఉందని, అక్కడ జరిగిన కార్యక్రమంలోనే ఈ కాల్పులు జరిపినట్లు తెలిపారు. అటార్నిజనరల్ పామ్ బోండి మాట్లాడుతూ తాను మాజీ జడ్జి జీయనైన్ పిర్రోతో కలిసి ఆకార్యక్రమంలోనే ఉన్నానని తెలిపారు. అమెరికాలో ఇజ్రాయెల్ రాయబారి డ్యానీ డానన్ మాట్లాడుతూ ఈ చర్యలు దుర్మార్గానికి పరాకాష్ట అని తెలిపారు. ఈ కాల్పులకు ప్రత్యేక కారణం అంటూ ఏదీ కనిపించలేదని పోలీసులు తెలిపారు. అయితే చనిపోయిన ఇద్దరిలో మహిళా ఇజ్రాయెల్ ఎంబసీలో పనిచేస్తున్న అమెరికా దేశస్తురాలని, పురుషుడు మాత్రం ఇజ్రాయెల్ దేశస్తుడని మాజీ రాయబారి మైక్ హెర్జోగ్ తెలిపారు.

## బ్రిక్స్‌బ్యాంకులో ఆఫ్రికాదేశం అల్జీరియాకు సభ్యత్వం!

**న్యూఢిల్లీ, మే 22:** ఆఫ్రికా ఖండంలో పెద్దదేశంగా ఉన్నఅల్జీరియా బ్రిక్స్ బ్యాంకు న్యూడెవలెప్‌మెంట్ బ్యాంకులో సభ్యదేశంగాచేరింది. బ్రెజిల్, రష్యా, ఇండియా,చైనా, దక్షిణాఫ్రికాల కూటమితో ఏర్పాట యిన బ్రిక్స్ బ్యాంకు చైనాలోని బీజింగ్ ప్రధాన కార్యాలయంగాపనిచేస్తోంది. 2015లో ఏర్పాటయిన ఈ బ్యాంకులో మరికొన్ని దేశాలకు సభ్యత్వం కల్పించాలని బ్రిక్స్ భావించింది. అంతర్జాతీయ ఆర్థిక వేదికగా మారుతున్న బ్రిక్స్ బ్యాంకు అంటే ఎన్డీబీకి అధ్యక్షురాలిగా దిల్మా రౌసెఫ్ కొనసాగుతున్నారు. అల్జీరియా సభ్యదేశంగా చేరేందుకు అవసరమైన డిపాజిట్లుచేసిందని ఆమెవివరించారు. ఉత్తర ఆఫ్రికా ఖండంలో ప్రధాన ఆర్థిక వ్యవస్థ కలిగిన అల్జీరియా ఇపుడు ఎన్డీబీలో భాగస్వామ్యదేశంగా మారిందన్నారు. అల్జీరియా ఆర్థిక మంత్రి అబ్దెల్‌కరీమ్ బౌజ్‌రెడ్ మాట్లాడుతూ ఎన్డీబీలో సభ్యత్వం పొందడం మంచి పరిణామం అన్నారు. అంతర్జాతీయ అభివృద్ధిలో ఇపుడుతాముసైతం కీలకంగా మారుతున్నట్లు ఆయన అన్నారు. వర్ధమాన మార్కెట్ ఆర్థికవ్యవస్థలు, అభివృద్ధిచెందుతున్న దేశాల్లో మౌలికవనరులు, ఆర్థికపరిష్కారాలను అందించేందుకు ఏర్పాటుచేసిన బ్యాంకులో తాము భాగస్వాములు కావడం ఆనందంగా ఉందన్నారు.

## యూట్యూబర్ జ్యోతికి మరో 4రోజులు రిమాండ్

### భారత్‌లోని బ్లాకౌట్ వివరాలు పాక్‌కు చేరవేత

### ఒడిశాలోని పూరి, కోణార్క్ ఆలయాలు చిత్రించిన జ్యోతి



**న్యూఢిల్లీ,మే 22:** పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ అధికారులతో సంబంధాలున్నట్లు ఎన్‌ఐఎ విచారణలో ఒప్పుకున్న యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాకు హిసార్ జిల్లా కోర్టు మరో నాలుగు రోజుల రిమాండ్‌పొడిగించింది. ఆపరేషన్ సింధూర్ సమయంలోకూడా ఆమె ఐఎస్‌ఐతో టచ్‌లో ఉంటూ బ్లాకౌట్ వివరాలు అందించింది. ఐదు రోజులపాటు జ్యోతిని విచారించిన ఎన్‌ఐఎ అధికారులు ఆమెను నుంచి కీలక సమాచారం రాబట్టారు. అలాగే ఆమె సింగపూర్, బ్యాంకాక్ ట్రిప్‌లకు సౌదీకిచెందిన వెగో అనే ట్రావెల్ సంస్థ స్పాన్సర్‌చేసిందని దర్యాప్తులో తేలింది. మరోవైపు ఆమె పోలీసు కస్టడి ముగియగా జ్యోతిని హిసార్ కోర్టులో పోలీసులు హాజరుపరిచారు. జ్యోతిని మరికొన్నిరోజులు పోలీస్ కస్టడీకి ఇవ్వాలన్న పోలీసుల వాదనలను పరిగణనలోకి తీసుకున్న హిస్సార్ జిల్లా కోర్టు మరో 4 రోజుల పాటు ఆమెకు పోలీస్ రిమాండ్ విధించింది. ఆపరేషన్ సిందూర్ సమయంలోనూ పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ అధికారులతో టచ్‌లో ఉన్న జ్యోతి భారత్‌లో బ్లాకౌట్ సమాచారాన్ని సైతం పాక్‌కు చేరవేసింది. భారత్‌పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న నాలుగు రోజుల పాటు ఢిల్లీలోని పాక్ హైకమిషన్ సిబ్బంది ఎషాన్ ఉర్ రహీమ్ అలియాస్ డానిష్‌తో టచ్‌లో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్స్ మల్హోత్రాను ఒక మంచి అసెట్‌గా వాడుకున్నట్లు తేలింది. మరోవైపు, జ్యోతి మల్హోత్రా కేసులో లాగినకొద్దీ డొంకకదులుతోంది. జ్యోతి ఒడిశాలోని పూరి ఆలయంతో పాటు ప్రపంచ ప్రఖ్యాత కోణార్క్ ఆలయాన్నికూడా సందర్శించినట్లు పూరి క్రైమ్ బ్రాంచ్ ఐజీ సార్థక్ సడంగీ తెలిపారు. ఈమేరకు ఒడిశాకుచెందిన యూట్యూబర్ ప్రియాంకను విచారించగా వెలుగులోకి వచ్చిందన్నారు. ప్రియాంక జ్యోతిని పూరి, చిలికా, కోణార్క్‌కు తీసుకెళ్లానని ఒప్పుకుందని ఐజీ వెల్లడించారు. కాగా, వారి ఇద్దరు తీసిన వీడియో ఫుటేజ్‌పై దర్యాప్తు కొనసాగుతోంది. దీంతో జ్యోతి ప్రియాంక మధ్య ఉన్న సంబంధం, జ్యోతి నుంచి ప్రియాంకకు ఏమైనా ఆర్థిక ప్రయోజనాలు లభించాయా, వారు ట్రావెల్ టికెట్లు ఎలా కొనుగోలు చేశారు, వారికి మరెవరితోనైనా సంబంధాలు ఉన్నాయా అనే కోణం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## కేరళలో విజృంభిస్తున్న కరోనా!

### ఒక్కనెలలోనే 182 కేసులునమోదు

**తిరువనంతపురం, మే 22:** కరోనా మళ్లీ విజృంభిస్తోంది. కరోనా మహమ్మారి కేరళకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. రోజురోజుకు కొవిడ్ కేసులు పెరుగుతుండడంతో ఆ రాష్ట్ర అధికార యంత్రాంగం ఆందోళనకు గురవుతుంది. ఒక్క మే నెలలోనే కేరళలో 182 కొవిడ్ కేసులు నమోదయ్యాయని ఆ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి వీణా జార్జ్ వెల్లడించారు. అత్యధికంగా కొట్టాయం జిల్లాలో 57 కేసులు నమోదైనట్లు తెలిపారు. ఎర్నాకుళంలో 34, తిరువనంతపురంలో 30 కేసులు ఉన్నట్లు చెప్పారు. కేరళలో కొవిడ్ కేసుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జలుబు, దగ్గు, శ్వాస సంబంధిత లక్షణాలతో బాధపడేవారు తప్పనసరిగా మాస్క్ ధరించాలని వీణా జార్జ్ అన్నారు. మరోవైపు మహారాష్ట్రలో జనవరి నుంచి ఇప్పటివరకు నమోదైన కొవిడ్ కేసుల్లో ఇద్దరు మరణించినట్లు రాష్ట్ర ఆరోగ్యశాఖ ప్రకటించిన సంగతి తెలిసిందే. మరణించిన వారిలో ఒకరికి క్యాన్సర్ ఉన్నట్లు పేర్కొంది. జనవరి నుంచి మొత్తం 6,066 స్వాబ్ టెస్ట్‌లు చేయగా, 106 కేసులు పాజిటివ్ నిర్ధారణ అయ్యాయన్నారు.

వీరిలో 101 మంది ముంబయికి చెందిన వారు కాగా, మిగిలిన వారు పుణె, థానే, కొల్హాపుర్ చెందినవారుగా పేర్కొంది. ప్రస్తుతం రాష్ట్రంలో 52 కేసులు పాజిటివ్ కేసులు ఉన్నట్లు, వారిలో 16మంది ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లుగా ఆరోగ్యశాఖ చెప్పింది. మే 19నాటికి దేశవ్యాప్తంగా 257 కొవిడ్ కేసులు ఉన్నట్లు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ వెల్లడించింది.

## జమ్ముకాశ్మీర్‌కు తక్షణమే రాష్ట్రహోదా కల్పించాలి



### ముఖ్యమంత్రిని కలిసిన టిఎంసి ప్రతినిధిబృందం

**శ్రీనగర్, మే 22:** జమ్ముకాశ్మీర్‌కు తక్షణమే రాష్ట్రహోదా కల్పించాలని తద్వారా స్థానిక ప్రభుత్వాలకు సాధికారత ఏర్పరిచినట్లవుతుందని తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన ప్రతినిధి బృందం స్పష్టంచేసింది. టిఎంసికి చెందిన ఐదుగురు సభ్యులబృందం ముఖ్యమంత్రి ఓమర్ అబ్దుల్లాను కలిసి చర్చలు జరిపింది. జమ్ముకాశ్మీర్‌ప్రజల చిరకాల కాంక్ష రాష్ట్రహోదా సాధించుకోవడమేనని, తక్షణమే జమ్ముకాశ్మీర్‌కు రాష్ట్రహోదా కల్పించాలనివారంతా అన్నారు. టిఎంసి రాజ్యసభ ఎంపి సాగరికాఘోష్ ముఖ్యమంత్రిని కలిసిన వివరాలను వెల్లడించారు. ఎన్నికైన ప్రజాప్రభుత్వానికి రాజ్యాంగ అధికారణల ప్రకారం స్వయంపాలిత అదికారాలు కల్పించాలని, అందుకు రాష్ట్రహోదా ఒక్కటే మార్గమని అన్నారు. జమ్ముకాశ్మీర్‌కు రాష్ట్రహోదా కల్పించాలన్న డిమాండ్‌కు టిఎంసి సంపూర్ణ మద్దతునిస్తుందని, కాశ్మీర్‌ప్రజల సంక్షేమం అభ్యున్నతి, అభివృద్ధిని కోరుకునే ప్రజలకు తక్షణమే రాష్ట్రహోదా ఉండాలని ఆమె పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఓమర్ అబ్దుల్లాతో 90 నిమిషాలపాటు చర్చలు జరిపినట్లు ఎంపి సాగరికా ఘోష్ తెలిపారు. ముఖ్యమంత్రితో అత్యంత సామరస్య వాతావరణంలో చర్చలుజరిగాయని, సరిహద్దుగ్రామాల్లోని ప్రజల సమస్యలపైనా చర్చించినట్లు తెలిపారు. పూంఛ్, రాజౌరి, యూరి జిల్లాలోని సరిహద్దుగ్రామాల ప్రజలు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని వారన్నారు. పాకిస్థాన్‌చేస్తున్న కాల్పులు, ప్రయోగిస్తున్న మోర్టార్లతో ఎన్నో ఇళ్లు ధ్వంసం అయ్యాయని పహల్గాం ఉగ్రదాడికంటే వీరి సమస్యలు మరింత ఎక్కువ ఉన్నట్లుగా కనిపిస్తోందని సాగరికా ఘోష్ తెలిపారు. సరిహద్దుగ్రామాలప్రజల సమస్యలు తక్షణమే పరిష్కరించేందుకు కృషిచేయాలని వారుసూచించారు. వైద్యసాయం, పాఠశాలలు, కళాశాలలు పునర్నిర్మాణం, మృతులకుటుంబాలకు పరిహారంవంటివి అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పరిధిలో శాయశక్తులా సాయంచేస్తున్నట్లు తెలిపారు. ఓమర్ అబ్దుల్లా ప్రభుత్వం ఇందుకోసం తక్షణమే స్వయంసాధికారత సమకూర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. టిఎంసి ప్రతినిధిబృందం ముఖ్యమంత్రితో చర్చల అనంతరం సరిహద్దుల్లోని పూంఛ్ జిల్లాకు వెళ్లింది.



## ఉత్తరాదిలో వడగండ్ల వాన

### ఢిల్లీలో భారీ వర్షాలకు ఇద్దరు మృతి, 11 మందికి గాయాలు

### విమానంలో కుదుపులతో ఇండిగో అత్యవసర ల్యాండింగ్

**న్యూఢిల్లీ, మే 22:** ఉత్తరాదిరాష్ట్రాల్లో వాతావరణం ఒక్కసారిగా మారడంవల్ల ఢిల్లీ సహా పలు రాష్ట్రాల్లో బలమైన గాలులతోకూడిన వర్షం బీభత్సం సృష్టించింది. ఈ క్రమంలోనే ఢిల్లీ నుంచి శ్రీనగర్‌కు వెళ్తున్న ఓ ఇండిగో విమానం గాల్లో ఉండగా తీవ్ర కుదుపులకు లోనైంది. ప్రయాణికులు తీవ్ర భయాందోళనలకు గురై కేకలు వేశారు. వెంటనే పైలట్ ఎమర్జెన్సీ ప్రకటించి, సురక్షితంగా ల్యాండ్ చేశారు. కానీ, వడగండ్ల ధాటికి విమానం ముందు భాగం దెబ్బతింది. ఢిల్లీ నుంచి శ్రీనగర్‌కు బయలుదేరిన ఇండిగో విమానంలో 220మందికిపైగా ప్రయాణికులు ఉన్నారు. మధ్యలో ప్రతికూల వాతావరణం కావడం వల్ల ఒక్కసారిగా విమానం తీవ్ర కుదుపులకు లోనయ్యింది. దీంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళలతో అరుపులు, కేకలు వేస్తూ గట్టిగా సీట్లను పట్టుకున్నారు. వెంటనే ఎమర్జెన్సీ ప్రకటించిన పైలట్, శ్రీనగర్ ఎటిసికి సమాచారం ఇచ్చారు. దీంతో విమానం సురక్షితంగా ల్యాండ్ అయ్యేందుకు చర్యలు చేపట్టారు. చివరకు విమానం సజావుగా దిగడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. కానీ, విమానం ముందు భాగం తీవ్రంగా దెబ్బతింది. బుధవారం సాయంత్రం 6:30 గంటలకు శ్రీనగర్‌లో విమానం సురక్షితంగా ల్యాండ్ అయినట్లు ఎయిర్‌పోర్ట్ అథారిటీ అధికారి తెలిపారు. దీనిపై ఇండిగో ఓ ప్రకటనను కూడా విడుదల చేసింది. పైలట్, క్యాబిన్ సిబ్బంది ప్రోటోకాల్‌ను అనుసరించి విమానాన్ని సురక్షితంగా ల్యాండ్ చేసినట్లు పేర్కొంది. మరోవైపు వర్ష బీభత్సానికి ఢిల్లీలో అనేక ప్రాంతాల్లో చెట్లు, హోర్డింగ్‌లు నేలకొరిగాయి. విద్యుత్ సరఫరాకు ఆటంకం కలిగింది.

చెట్లు, విద్యుత్ స్తంభం మీద పడటంతో వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు మృతిచెందగా 11 మందికి గాయపడ్డారు. లోధిరోడ్ ఫైవంతెన సమీపంలో ట్రైసైకిల్‌పై వెళుతున్న దివ్యాంగుడిపై విద్యుత్ స్తంభం పడటంవల్ల అక్కడికక్కడే మృతిచెందాడు. గోకుల్‌పురి ప్రాంతంలో చెట్టు పడటం వల్ల ఓ యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. ముఖర్జీనగర్ సమీపంలో పాదాచారుల వంతెనకు సంబంధించిన ఓ భాగం ఊడిపడటంతో ఆరుగురు గాయపడ్డారు.

మంగోళ్‌పురి ప్రాంతంలో ఒభవంతిలోని బాల్కనీ పడటంతో నలుగురు గాయపడ్డారు. ఢిల్లీ-నోయిడా, ఢిల్లీ-గజియా బాద్, ఢిల్లీ-గురుగ్రామ్ రహదారులపై చెట్లు పడటంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. బలమైన గాలులధాటికి ట్రాక్‌లపై పలు వస్తువులు పడటంతో మెట్రో రైళ్ల సేవలకు ఆటంకం కలిగింది. దిల్లీతో పాటు శివారు ప్రాంతాల్లో 60 నుంచి 70 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచాయని వాతావరణ శాఖ తెలిపింది.

### మోడీ 3.0 యేడాదిపూర్తి సందర్భంగా
## పాదయాత్రలు, మెగార్యాలీలు



**న్యూఢిల్లీ, మే 22:** ప్రధాని నరేంద్రమోడీ ముచ్చటగా మూడోసారి ప్రధాని బాధ్యతలు స్వీకరించి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా బిజెపి పెద్దఎత్తున ప్రజలకు చేరువయ్యే కార్యక్రమాలను రూపొందించింది. జూన్9వ తేదీతో ప్రధానిమోడీ బాధ్యతలుస్వీకరించి సంవత్సరం అవుతున్న సందర్భంగా పార్టీ ఆధ్వర్యంలో మెగా ర్యాలీలు, పాదయాత్రలు చేపట్టాలనినిర్ణయించింది. ఇందుకోసం అధికారపార్టీ కార్యకర్తలు, నాయకులు, మంత్రులతో కమిటీలను ఏర్పాటు చేసి నిర్దిష్టమైన ప్రణాళికలు వేసింది. కేంద్ర మంత్రులు సుమారు 20నుంచి 25 కిలోమీటర్ల మేర ప్రతినిత్యం పాదయాత్రలుచేస్తారు. ప్రతి వారంలో రెండు రోజులు ఈ పాదయాత్రలుంటాయి. మంత్రులు తమతమపార్లమెంటరీ నియోజకవర్గాల్లో ఈ పాదయాత్రలు నిర్వహిస్తారు. కొందరు సీనియర్ బిజెపి నాయకులు కూడా ఈ పాదయాత్రల్లో పాల్గొంటారు. అలాగేనరేంద్రమోడీ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించి జూన్9వ తేదీనాటికి 11 ఏళ్లు పూర్తి చేసుకుంటారు.

దేశవ్యాప్తంగా ఈసందర్భాన్ని పురస్కరించుకుని ర్యాలీలు నిర్వహించాలని పార్టీ ఆదేశించింది. ప్రభుత్వ సంక్షేమపథకాలు, ఆపరేషన్ సింధూర్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రశిబిరాలను ధ్వంసంచేయడం ప్రధానిమోడీ తాజాగా ప్రకటించిన దేశవ్యాప్త కులగణన వంటివిప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించారు. అలాగే జూన్9వ తేదీ ప్రధానిమోడీ జ్ఞాన భారతమ్ మిషన్‌ను ప్రారంభించనున్నారు. కోటికిపైగా ఉన్న పురాతన తాళపత్ర గ్రంధాలను డిజిటైజ్ చేయాలని నిర్ణయించారు.

## వక్ఫ్‌సవరణ చట్టంపై సుప్రీం తీర్పు రిజర్వు

**న్యూఢిల్లీ, మే 22:** వక్ఫ్ సవరణ చట్టం2025ను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు, మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడంపై తీర్పును రిజర్వ్ చేసింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసీహ్ ధర్మాసనం కేంద్ర తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, పిటిషనర్ల తరపున న్యాయవాదులు కపిల్ సిబల్, అభిషేక్ సింఘ్వి వాదనలను మూడురోజుల పాటు విన్నది. అనంతరం తీర్పును సీజేఐ జస్టిస్ గవాయ్ ధర్మాసనం రిజర్వ్ చేస్తున్నట్లు గురువారం వెల్లడించింది. వాదనల సమయంలో కేంద్రప్రభుత్వం వక్ఫ్ చట్టాన్ని గట్టిగా సమర్థించింది ఆ చట్టాన్ని నిలిపివేయలేమని కోర్టుకు తెలిపింది. వక్ఫ్అనేది లౌకికభావన అని, ఇస్లాంలో భాగం కాదని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సుప్రీంకోర్టుకు తెలిపారు. ప్రభుత్వ భూమిపై ఎవరికీ హక్కు ఉండదని అన్నారు. ప్రభుత్వానికి చెందిన ఆస్తిని వక్ఫ్‌గా ప్రకటిస్తే ప్రభుత్వం ఆ ఆస్తిని కాపాడుకోగలదని గతంలో సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు చెబుతోందని గుర్తుచేశారు. చట్టపరమైన, రాజ్యాంగ సూత్రాల నుంచి పూర్తిగా నిష్క్రమించిన చట్టంగా వక్ఫ్ చట్టాన్ని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు వర్ణించారు. న్యాయరహిత ప్రక్రియ ద్వారా వక్ఫ్‌ను స్వాధీనం చేసుకునేందుకు ఒక మార్గమని అన్నారు. వక్ఫ్ ఆస్తులను స్వాధీనం చేసుకోవాలన్న ఆలోచనతోనే సవరణ చట్టంలో పలు నిబంధనలను రూపొందించారని ఆరోపించారు. ప్రస్తుతదశలో మూడుకీలక అంశాలపై మధ్యంతర ఉత్తర్వులు కోరారు. న్యాయస్థానాలు వక్ఫ్ ఆస్తులుగా ప్రకటించిన వాటిని డీనోటిఫై చేసే అధికారం ,కేంద్ర వక్ఫ్ కౌన్సిల్, రాష్ట్ర వక్ఫ్ మండళ్ల కూర్పు, ప్రభుత్వ భూమిని వక్ఫ్ ఆస్తిగా పేర్కొనడంపై తలెత్తిన వివాదంలో కలెక్టర్ విచారణ జరిపితే దానిని వక్ఫ్ ఆస్తిగా పరిగణించకపోవడం. పార్లమెంటు ఉభయ సభల ఆమోదం, ఆ తర్వాత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సమ్మతితో వక్ఫ్ సవరణ చట్టం2025 ఇటీవల అమల్లోకి వచ్చింది. వక్ఫ్ బిల్లుపై లోక్‌సభలో 14 గంటలకుపైగా చర్చ జరిగింది. అనంతరం సవరణలవారీగా ఓటింగ్ ప్రక్రియ నిర్వహించగా బిల్లుకు అనుకూలంగా 288 మంది, వ్యతిరేకంగా 232మంది సభ్యులు ఓటేశారు. రాజ్యసభలో అనుకూలంగా 128 మంది, వ్యతిరేకంగా 95 మంది సభ్యులు ఓటేశారు.

### అత్యంత శక్తిమంతమైన ఖండాంతర
## అణు క్షిపణిని పరీక్షించిన యుఎస్

**వాషింగ్టన్, మే 22:** అమెరికా అత్యంత శక్తిమంతమైన ఖండాంతర అణు క్షిపణి మినిట్‌మ్యాన్-3ను పరీక్షించింది. ఓ పక్క అధ్యక్షుడు ట్రంప్ మిసైల్ డిఫెన్స్ వ్యవస్థ గోల్డెన్‌డోమ్ నిర్మిస్తున్నట్లు ప్రకటించిన వేళ ఈ పరిణామాలు చోటుచేసుకోవడం విశేషం. కాలిఫోర్నియాలోని వాన్డెన్‌బెర్గ్ స్పేస్ బేస్‌లో ఈ పరీక్ష జరిగింది. ఈ క్షిపణి గంటలకు 15,000 వేగంతో.. 4,200 కిలోమీటర్లు ప్రయాణించింది. చివరికి మార్షల్ ఐల్యాండ్స్‌లోని అమెరికా స్పేస్ అండ్ మిసైల్ డిఫెన్స్ కమాండ్‌కు చెందిన బాలిస్టిక్ డిఫెన్స్ టెస్ట్ ప్రదేశానిరి చేరింది. ఈ పరీక్షపై అమెరికా గ్లోబల్ స్ట్రయిక్‌కమాండ్ జనరల్ థామస్ బుస్సెరీ ఓ ప్రకటన విడుదల చేశారు. 'ఈ ఐసిబిఎం పరీక్ష అమెరికా సన్నద్ధతకు, శక్తికి చిహ్నం' అని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న పరిణామాలకు.. ఈపరీక్షి ఎటువంటి సంబంధం లేదని పేర్కొన్నారు. రొటీన్‌లో భాగంగానే ఇది జరిందనిచెప్పారు. మినిట్‌మ్యాన్-3లో అత్యంత శక్తిమంతమైన మార్క్-21 రీఎంట్రీ వెహికల్ ఉంటుంది. దీనిలో న్యూక్లియర్ పేలోడ్‌ను అమర్చవచ్చు. గతంలో పలుమార్లు దీని శక్తిసామర్థ్యాలను అమెరికా పరీక్షించింది. గతేడాది నవంబరులో ట్రంప్ విజయానికి ముందు కూడా ఒకసారి పరీక్షించారు. వాస్తవానికి మినిట్‌మ్యాన్ క్షిపణి 1970ల నాటిది. దీనిని సెంటెనిల్ సిస్టమ్‌తో భర్తీ చేయాలని అమెరికా భావిస్తోంది. కానీ, మినిట్‌మ్యాన్-3మాత్రం అమెరికా వాయుసేన అత్యంత నమ్మకమైన క్షిపణిగా భావిస్తోంది. భవిష్యత్తులో అమెరికా గగనతలంలోకి ఏ క్షపణీ ప్రవేశించకుండా, ఏ అణ్వాయుధమూ సమీపించకుండా 'గోల్డెన్ డోమ్' అనే అత్యంత ఆధునిక రక్షణ వ్యవస్థ నిర్మించేందుకు అగ్రరాజ్యం శ్రీకారం చుట్టింది.

## మాజీ మంత్రి పెద్దిరెడ్డికి హైకోర్టులో లభించని ఊరట

**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి హైకోర్టులో బుగ్గమఠం భూముల విషయంలో ఊరట లభించలేదు. దేవాదాయశాఖ ఇచ్చిన నోటీసులపై ఏమైన అభ్యంతరాలు ఉంటే ఆ శాఖకు చెందిన అపిలేట్ ట్రిబ్యునల్‌కు వెళ్లాలని హైకోర్టు సూచించింది.

కాగా, తిరుపతికి సమీపంలోని ఎంఆర్ పల్లిలో ఉన్న బుగ్గమఠంకు చెందిన 3.88 ఎకరాల ప్రభుత్వ భూమిని వైసీపీ కీలక నేత పెద్ది రెడ్డి కబ్జా చేసినట్లు అధికారులు గుర్తించారు. అయితే, ఆ భూములను ఖాళీ చేయాలని పెద్ది రెడ్డికి దేవాదాయశాఖ నోటీసులు ఇచ్చింది. అయితే, బుగ్గమఠం భూముల విషయంలో దేవా దాయ శాఖ జోక్యం చేసుకోకుండా స్టే ఇవ్వాలని కోరుతూ హైకోర్టులో పెద్ది రెడ్డి పిటిషన్ వేశారు. ఈ పిటిషన్ పై విచారణ నిర్వహించిన హైకోర్టు.. దేవాదాయ శాఖ ఇచ్చిన నోటీసులపై అభ్యంతరాలు ఉంటే ఆ శాఖకు సంబంధించిన ట్రిబ్యునల్‌కు వెళ్లాలని సూచించింది.

## జగన్‌కు ఎక్కడో భయం పట్టుకుంది: మంత్రి పయ్యావుల కేశవ్

**అనంతపురం, మే 22, ప్రభాతవార్త బ్యూరో :** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఎక్కడో భయం పట్టుకుందని, వైఎస్ జగన్ మాట్లాడితే రాష్ట్ర ప్రభుత్వానికి నాలుగు సలహాలు ఇస్తారు అనుకుంటే ప్రభుత్వంపై ఆరోపణలు చేసేందుకే సరిపోతుంది. రాష్ట్రంలో వైసిపి పాలనలో ఆర్థిక విధ్వంశానికి పాల్పడ్డారని వారి పాలన చేసిన అప్పులకు వడ్డీలు కట్టేందుకే ఇప్పుడు అప్పులు చేస్తున్నామని, ఏడాది పాలనలో చంద్రబాబు ఎంతో అప్పులు చేశారని ఎలా చెబుతారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రశ్నించారు. అప్పులు కటలేక వైసీపీ పాలనలో కేంద్ర పథకాలను నిలుపుదల చేస్తే ఆ అప్పులన్నీ ఇప్పుడు చెల్లించి ఎన్నో కేంద్ర పథకాలను కొనసాగిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. గురువారం అనంతపు రంలో జరిగిన మీడియా సమావేశంలో వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కూటమి ప్రభుత్వంపై చేసిన పలు ఆరోపణలపై స్పందించారు.

ఐదేళ్ల పాలనలో 10 లక్షల కోట్లకు పైగా అప్పు చేశారు అని,రూ. 3.5 లక్షల కోట్లు బిల్లులు పెండింగ్‌లో పెట్టారు అని,94 కేంద్ర ప్రభుత్వ పథకాలు వైసిపి పాలనలో నిలుపుదల చేశారని ఆయన ఆరోపిం చారు. విలేకరుల సమావేశంలో అనం తపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి రైతు ఉద్యమ గేయ రచయిత
## బొప్పన విజయకుమార్‌ది అరుదైన వ్యక్తిత్వం
### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి సాంస్కృతిక చైతన్య వేదిక అధ్యక్షుడు, అమరావతి రైతు ఉద్యమ గేయ రచయిత, రేపటి కోసం సామాజిక సేవాసంస్థం వ్యవస్థాపకులు, విశ్రాంత పోలీసు అధికారి బొప్పన విజయకుమార్ సంస్మరణ సభ మంగళగిరి ఇప్పటంరోడ్లో గల వరుణ్ రెసిడెన్సీలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై జరిగింది. ఈ సభకు అమరావతి సాంస్కృతిక చైతన్య వేదిక కార్యదర్శి పి.వి. రమణ అధ్యక్షత వహించారు. సభలో పలు సాహిత్య, సాంస్కృతిక, రైతు, కళా రంగాల నాయకులు, విశ్రాంత పోలీసు అధికారులు పాల్గొని విజయకుమార్‌కి నివాళులు అర్పించారు. సిపియం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యమాలను అణచివేసే పోలీసు వృత్తిలో వున్నప్పటికీ ప్రజా ఉద్యమాలను ప్రోత్సహించే మానవీయ కోణం విజయకుమార్‌లో చూశానన్నారు. రాజధాని ఐక్య కార్యాచరణ సమితి బాధ్యులు పువ్వాడ సుధాకర్ మాట్లాడుతూ అమరావతి రైతు ఉద్యమంలో విజయకుమార్ పాత్ర ఎంతో కీలకమైందన్నారు. ప్రజానాట్యమండలి పూర్వ కార్యదర్శి కాళిదాసు మాట్లాడుతూ కళాకారులకు విజయకుమార్ అందించిన సహకారాన్ని చాలా ఆర్ద్రంగా చెప్పారు. నవ్యాంధ్ర రచయితల సంఘం ప్రధాన కార్య



దర్శి కలిమిశ్రీ మాట్లాడుతూ పత్రిక నిర్వహణలో తనకు ఎంతో స్వేచ్ఛనిచ్చేవారన్నారు. విజయకుమార్ రాసిన సంపాదకీయాలు ఎంతో స్ఫూర్తివంతంగా వుండి, మేధావుల్ని సైతం కదిలించాయన్నారు. పజానాట్యమండలి కార్యదర్శి అన్ కుమార్, అమరావతి పరిరక్షణ సమితి అధ్యక్షుడు పి.వి.మల్లికార్జునరావు, మంగళగిరి బుద్ధవిహార వ్యవస్థాపకుడు రేకా కృష్ణార్జునరావు తదితరులు పాల్గొని విజయకుమార్‌తో వున్న అను బంధాన్ని గుర్తు చేసుకున్నారు.

విజయకుమార్ కుమార్తెలు సునీలా శ్రీనివాసిని, నీలిమా దుర్గ మాట్లాడుతూ ఇంతమంది మేధావుల అభిమా నాన్ని సంపాదిం చుకున్న నాన్నకు కూతుర్లుగా పుట్టడం ఎంతో గర్వకారణం గా వుందన్నారు. ఈ సభలో ప్రజాగాయకులు పి.వి.రమణ, లెనీనా, రంగం రాజేష్, కంచర్ల కాశయ్య పాడిన పాటలు అందరి మనసుల్ని కదిలించాయి.

## ఘనంగా హనుమ జయంతి వేడుకలు




**శ్రీకాళహస్తి,మే 22 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తిలో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయంలోని స్వామి గర్భగుడికి వెళ్లు వాకిళ్ళ మెట్ల వద్ద వెలసిన ఆంజనేయ స్వామి విగ్రహానికి వడమాల, తమలపాకుల మాలలతో ముస్తాబు చేసారు. కాగా ఆలయంలోని16కాళ్ళ మండపంలో వెలసిన హనుమాన్ విగ్రహం వద్ద అర్చకులు తులసీ సారధ్యంలో భారీ ఎత్తున పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించారు.

**అక్కూర్తి ఆలయంలో రథోత్సవం:** శ్రీకాళహస్తికి సమీపంలోని అక్కూర్తి గ్రామంలో వెలసిన అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో గురువారం హనుమాన్ జయంతి సందర్బంగా ప్రత్యేక పూజలు అభిషేకాలు,రథోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మెన్ జూలుగంటి మురళీగుప్తా దంపతుల సారధ్యంలో సువర్చల సమేత ఆంజనేయస్వామి కళ్యాణోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. రాత్రి కళ్యాణోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ మురళీ గుప్తా పేదలకు సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేసారు. రథోత్సవంలో రాష్ట్ర బిజెపి కార్యదర్శి కోలా ఆనందకుమార్ బిజెపికి చెందిన మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ఊరేగింపు:** హనుమజ్జయంతి సందర్భంగా ఆదివారం రాత్రి హనుమాన్ చిత్రపటాన్ని ఊరేగించారు. ఊరేగింపు పట్టణ ప్రధాన వీధుల్లో సాగింది. భక్తులు విశేష హారతులందించారు.

## అమరావతికి మొదటి విరాళం

**శ్రీకాళహస్తి,మే 22 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమరావతి రాజధాని నిర్మాణానికి శ్రీకాళహస్తి నుంచి విరాళాలను సేకరించాలని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం ఎంఎల్ఏ పిలుపు మేరకు తెలుగుదేశం నాయకుడు పోలూరు శ్రీనివాసులురెడ్డి విరాళాన్ని అందించారు.అమరావతి నిర్మాణంలో ప్రతి కార్యకర్తల భాగస్వాములు కావాలని మినీమహానాడు సందర్బంగా సుధీర్‌రెడ్డి పిలుపు నిచ్చారు.దాంతో శ్రీకాళహస్తి మండలం ఊరందూరు గ్రామంలో శ్రీనివాసులు రెడ్డి రూ.10వేలు విరాళాన్ని సుధీర్‌రెడ్డికి అప్పగించారు.వీరిని ఆదర్శంగా తీసుకొని ప్రతి కార్యకర్త తనకు తోచిన విధంగా విరాళాన్ని అందించి సహకరించాలని కోరారు.శ్రీకాళహస్తి నుంచి ప్రారంభమైన విరాళాల సేకరణలో రాష్ట్ర ప్రజలందరూ భాగస్వాములు కావాలని సుధీర్‌రెడ్డి పిలుపు నిచ్చారు. ప్రతి సహకరిస్తే రాజధాని నిర్మాణం కష్టసాధ్యం కాదని రాజధాని నిర్మాణంలో తన నియోజకవర్గం కీలకం కావాలని తన జన్మదిన సంబరాల సందర్బంగా కార్యకర్తలు, ద్వితీయశ్రేణి నాయకులకు పిలుపు నిచ్చారు.



సుధీర్‌రెడ్డికి విరాళం అందిస్తున్న పోలూరు శ్రీనివాసులురెడ్డి

## మహానాడు ఏర్పాట్లపై నేతల భేటీ

**నెల్లూరు రూరల్, మే 22, ప్రభాతవార్త:** ఈనెల 27, 28, 29 తేదీల్లో కడపలో నిర్వహించనున్న మహానాడు ఏర్పాట్లపై తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, సమన్వయ కమిటీ కోకన్వీనర్ పల్లా శ్రీనివాస్, కమిటీ సభ్యులు, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి , ఏపీ మార్కిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఎంఎల్ఏ అమర్నాథ్ ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. కడపలోని శ్రీనివాస్ రెడ్డి నివాసంలో భేటీ అయిన నేతలు ఏర్పాట్లపై సుదీర్ఘంగా చర్చించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలు వసతులు కల్పనపై మాట్లాడారు. మరో నాలుగు రోజులే ఉన్నందున ఏర్పాట్లు వేగంగా చేసేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. కనివిని ఎరుగని రీతిలో మహానాడు జరగాలని, ఈ మహానాడు చరిత్రలో నిలిచిపోవాలన్నారు. భేటీలో కేతంరెడ్డి వినోద్ రెడ్డి, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# 2047నాటికి 2 ట్రిలియన్‌లకు రాష్ట్ర ఎకానమీ
### స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్




**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సర్క్యూలర్ ఎకానమి2047 నాటికి 2 ట్రిలియన్‌లకు చేరుకోవడం ఖాయమని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు 2030 నాటికే రూ. 4వేల కోట్లకు పైగా ఆదాయం పొందేలా ప్రణాళికలు సిద్ధం చేసి ఇప్పటికే ఆచరణలో పెట్టామన్నారు. ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో జీరో వేస్ట్ పై సర్క్యూలర్ ఏకానమి థీమ్ తో విజయవాడ పట్టణంలోని ఓ ప్రైవేట్ హోటల్ లో రెండు రోజుల వర్క్ షాప్‌ను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కొమ్మారెడ్డి పట్టాబిరామ్ మాట్లాడుతూ దేశంలోనే సర్క్యూలర్ ఎకానమిలో మన రాష్ట్రం మొదటి స్థానంలో నిలిపటానికి అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో దూసుకుపోతుందని అన్నారు. దేశంలోనే వేస్ట్ మేనేజ్ మెంట్ లో భాగంగా సర్క్యూలర్ ఎకానమి పై ఒక విధానం రూపొందించిన మన రాష్ట్రం అన్ని రాష్ట్రాలకు ఆదర్శాంగా నిలిచిందన్నారు. రాబోయే ఆరు నెలల్లో రోడ్ మ్యాప్ సిద్ధం చేసి సర్క్యూలర్ ఎకానమిని అందరికీ అందుబాటులోకి తీసుకువస్తామని హామి ఇచ్చారు. రీసైక్లింగ్ ఇండస్ట్రీస్ ఏర్పాటుతో యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయన్నారు. అందుకనే మన ముఖ్యమంత్రి జీరో వేస్ట్ పై దృష్టి సారించి అద్భుత ఫలితాల సాధనకు కృషి చేస్తున్నారని వివరించారు. స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఇప్పటికే చెత్త నుండి సంపద సృష్టిస్తున్నామని తెలిపారు. ఎన్విరాన్‌మెంట్, పారెస్ట్ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి. అనంత రాము మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఐటీ తో అభివృద్ధి సాధిస్తాం అని విజన్ తో గుర్తించి ఉమ్మడి ఏపీలో బీజం నాటిన విధంగానే జీరో వేస్ట్ పై సర్క్యూలర్ ఎకానమి పై ముందుగానే విజన్ తో అడుగులు వేశారని, అది ఇప్పుడు మొక్కై ఎదుగుతుందని, త్వరలోనే ఫలితాలు అందుకుంటామన్నారు. ఏపీపీసీబీ చైర్మన్ డాక్టర్ పి. కృష్ణయ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో వ్యర్థాలను పునర్ వినియోగం లోనికి తీసుకవచ్చి ఆర్థికరంగాన్ని పరిపుష్టం చేసేందుకు అందరి సూచనలు, సలహాలను, కార్యాచరణ రూపొందించి నివేదికను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ శరవణన్, గౌతమ్ మెహ్రా, బీఎస్ఎస్ ప్రసాద్, ఏపీఈఎంసీ చైర్మన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి, వరలక్ష్మీ, సంజయ్ మెహతా, మెటీరియల్ రీసైక్లింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు, స్టాక్ హోల్డర్స్, పరిశోధన సంస్థల ప్రతినిధులు, వేస్ట్ రీసైక్లర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఏపీపీసీబీ ప్రధాన కార్యాలయ అధికారులు , జోనల్ మరియు రీజనల్ కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నెలరోజుల పాటు యోగాంధ్ర: కలెక్టర్ జి.లక్ష్మీశ

**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి మార్గనిర్దేశనంతో కనీసం రెండుకోట్ల మందికి యోగాలో ప్రవేశం లక్ష్యంతో మే 21 నుంచి జూన్ 21వరకు యోగాంధ్ర ప్రచార కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలోనూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, విజయవాడలోని బీఆర్‌టీఎస్ రోడ్డులో రోజూ ఉదయం 5.30 గంటల నుంచి 7.30 గంటల వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా గురువారం విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో బీఆర్‌టీఎస్ రోడ్డు( సత్యనారాయణ పురం పాత రైల్వేట్రాక్) వద్ద ప్రత్యేక యోగాభ్యసన కార్యక్రమం జరిగింది. ఇందులో కలెక్టర్ లక్ష్మీశ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం తదితరులు పాల్గొని యోగాసనాలను సాధన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ మనిషి జీవన నాణ్యతను పెంచేందుకు, శ్రేయస్సుకు యోగా గొప్ప మార్గమన్నారు.



విజయవాడ బీఆర్‌టీఎస్ రోడ్డుపై యోగముద్రలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ తదితరులు

ట్రైనర్లు, పౌరుల రిజిస్ట్రేషన్‌కు ఏర్పాటు చేస్తున్నామని, ఈ నెల రోజుల పాటు యోగాసనాల అభ్యసనతో పాటు ఆసనాల ప్రదర్శన, సూర్య నమస్కార్, ప్రాణాయామ ప్రదర్శన, గ్రూప్ యోగా, ఆర్టిస్టిక్ యోగా ఇలా వివిధ విభాగాల్లో పోటీలు కూడా నిర్వహించి, విజేతలకు బహుమతులు ప్రదానం చేయడం జరుగుతుందన్నారు. గ్రామ, మండల, జిల్లాస్థాయిలో జరిగే కార్యక్రమాల్లో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, జీవితాంతం యోగాను ఆచరిస్తూ, ఆచరింపజేస్తూ జీవన ప్రమాణాలను మెరుగుపరచుకోవాలని, ప్రతిఒక్కరూ మరో ముగ్గురిని యోగాచరణ దిశగా ప్రోత్సహించాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు.

# దోపిడీ దొంగల ముఠా అరెస్ట్
### కోటి రూపాయలు విలువైన బంగారు, వెండి, నగదు స్వాధీనం




దోపిడి దొంగలు నుంచి స్వాధీనం చేసుకున్న బంగారునగలను చూపుతున్న ఎస్పీ విద్యాసాగర్ నాయుడు

**రాజంపేట అర్బన్, మే22 ప్రభాతవార్త:** తాళం వేసిన ఇల్లే టార్గెట్గా చేసుకొని దోపిడీలకు పాల్పడే దొంగలు ముఠాను అన్నమయ్య జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాలలో 153 పైగా దొంగతనాలు చేసిన ఈ ముఠాను జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు గురువారం అదుపులోకి తీసుకొని హాజరు పరిచినట్లు తెలిపారు. పశ్చిమ గోదావరి జిల్లా ఎర్రగడ్డ కాలనీ నివాసముంటున్న తోట శివ కుమార్, అలియాస్ శివ భవాని, చిత్తూరు జిల్లా మోరవారిపల్లెకు చెంది నజెట్టి సుబ్రహ్మణ్యం అలియాస్ సుబ్బు, రైల్వే కోడూరు మండలం మాధవరం పోడుకు చెందినసూరేపల్లి వెంకటేష్ అలియాస్ వెంకిలను రాజంపేట మండలం ఊట్కూరు సమీపంలోని సంజీవరాయ స్వామి ఆలయం వద్ద అరెస్ట్ చేసినట్టు తెలిపారు. స్నేహితుల నుంచి రికవరీ చేసిన చోరి సొత్తు మొత్తం విలువ సుమారు రూ.1 కోటి రూపాయలు. ఇంకా మిగతా బంగారాన్ని ఫైనాన్స్ కంపెనీ వద్ద, ఇతర వ్యక్తుల వద్ద రికవరీ చేయాల్సి ఉందని తెలిపారు.సుమారు కోటి రూపాయలు విలువ చేసే 961 గ్రాములు బంగారు ఆభరణాలు, 3 కేజీలు వెండి వస్తువులు, 1 లక్షా 40 వేల రూపాయల నగదు, 2 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. సమావేశంలో రాజంపేట ఎస్పి రామ్నాథ్ హెగ్డే, రాయచోటి సిఐ చంద్రశేఖర్, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోండి
### పోలీసులకు ఫిర్యాదు చేసిన మాజీ ఎంపి గోరంట్ల మాధవ్, సాకే చంద్ర

**అనంతపురం, మే 22 ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురం జిల్లా పరిషత్ చైర్మన్ భోయ గిరిజమ్మ హక్కులను కాలరాసేలా వ్యవహరించిన ముగ్గురు ఎమ్మెల్యేలపై చర్యలు తసీఉకోవాలని మాజీ ఎంపి గోరంట్ల మాధవ్, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సాకే చంద్రశేఖర్‌తోకలిసి టూ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపి గోరంట్ల మాధవ్ మాట్లాడుతూ జిల్లా పరిషత్ కార్యాలయంలోని జడ్పి చైర్మన్ ఛాంబర్‌లోకి ఎమ్మెల్యేలు సురేంద్ర బాబు, ఎంఎస్.రాజు, దగ్గుపాటి ప్రసాద్‌లు వెళ్లి జడ్పి చైర్మన్ వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేలా వ్యవహరించారని విమర్శించారు.

అదే విధంగా జడ్పి సిఇఒను భయభ్రాంతులకు గురి చేసేలా వ్యవహరిస్తూ జిల్లా సర్వ సభ్య సమావేశాన్ని ఆటంక పరిచేలా గందరగోళం సృష్టించారని విమ ర్శించారు. జడ్పి చైర్మన్ తన ఛాంబర్‌లో తమ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ఫోటో పెట్టుకోవడం హక్కు అని, ఆ హక్కును కాలరాసేలా ఎమ్మెల్యేలు వ్యవ హరించారని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పలు వురు యువజన విభాగం నేతలు పాల్గొన్నారు.



పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న గోరంట్ల మాధవ్, సాకే చంద్ర

## రూ25.లకే రైలులో దేశం మొత్తం చుట్టేయొచ్చు.. యువతకు మాత్రమే!

**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** రూ25.లకే రైలులో దేశం మొత్తం చుట్టెయొచ్చు ఇది ఆశ్యర్యంగా అన్పించినా అసాధ్యమైతే కాదు, భారతదేశం భిన్న సంస్కృతులకు ప్రకృతి అందాలకు చారిత్రక ప్రదేశాలకు.. ఆధ్యాత్మిక ప్రాంతాలకు నెలవు. అలాంటి దేశాన్ని చుట్టేయాలనే కోరిక ప్రతి ఒక్కరిలో ఉంటుంది.ఇది అర్థవంతమై ఆశ అయినా అర్థం(డబ్బు)తో ముడిపడటంతో కొందరు నిరాశపడతారు.అలాంటి వారి కోసం జాగృతి యాత్ర పేరుతో ప్రత్యేక రైలును కేంద్రం తీసుకువచ్చింది. 2008 నుంచి ఈ రైలు నడుస్తోంది. ఈ రైలు గురించి చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు. ఈ రైలు ప్రధాన ఉద్దేశ్యం వ్యాపారం ద్వారా భారతదేశ నిర్మాణం. ఈ రైలులో ప్రయాణించడం ద్వారా యువత పారిశ్రామికవేత్తలుగా మారడానికి అవసరమైన నైపుణ్యాలు అలాగే స్ఫూర్తిని పొందవచ్చు. ఈ రైలు ప్రయాణంతో పాటు జ్ఞానాన్ని సైతం పెంచుకోవచ్చు. ఈ రైలు ఏడాదికి ఒక్కసారి మాత్రమే నడుస్తుంది. ఈ రైలు ప్రయాణానికి 500 మంది ప్రయాణికులను మాత్రమే అనుమతిస్తారు. ఇక ఈ రైలు ప్రయాణంలో యువతకు పారిశ్రామికవేత్తలకు సంబంధించిన మెళకువలు నేర్పిస్తారు.కేవలం 15 రోజుల్లో ఈ రైలు సుమారు 8000 కిలోమీటర్లు ప్రయాణిస్తుంది. ఈ రైలు ఢిల్లీ నుండి ప్రారంభమవుతుంది. మొదటి స్టాప్ అహ్మదాబాద్.. ఆ తర్వాత ముంబై, బెంగళూరు మీదుగా మధురై చేరుకుంటుంది. అక్కడి నుండి ఒడిశాలోకి ప్రవేశించి.. మధ్య భారతదేశం ద్వారా తిరిగి ఢిల్లీకి చేరుకుంటుంది. అయితే అందుకోసం ముందుగానే పేరు నమోదు (రిజిస్ట్రేషన్) చేసుకోవాలి. ఈ రైలులో ప్రయాణిం చడానికి వయస్సు 21 నుండి 27సంవత్సరాల మధ్య మాత్రమే ఉండాలి. ఈ ఏడాది ఈ యాత్ర నవంబర్ 7వ తేదీన ప్రారంభమై నవంబర్ 22వతేదీతో ముగుస్తుంది. సీటును బుక్ చేసుకోవడానికి జాగృతి యాత్ర అనే వెబ్‌సైట్‌ను సందర్శించి పేరు నమోదు చేసుకోవాల్సి ఉంది. ఈ యాత్ర కోసం అక్టోబర్ 15వ తేదీ వరకు పేర్లు నమోదు చేసుకోవచ్చు. అర్హులు అయితే.. కేవలం రూ.25 మాత్రమే టికెట్ ధర చెల్లించాల్సి ఉంటుంది.

## ఎండియు ఆపరేటర్లకు కూటమి వెన్నుపోటు
### తిరుపతిలో వినూత్న రీతిలో ఆందోళనలు
### మే 20వ తేది చీకటి రోజు
### రాష్ట్ర అధ్యక్షుడు కుడిచేటి కిషోర్ కుమార్

**తిరుపతి కలెక్టరేట్, మే 22 ప్రభాతవార్త:** ఏపీ సివిల్ శాఖ మంత్రి నాదేండ్ల మనోహార్ చేసిన ప్రకటన రాష్ట్ర వ్యాప్తంగా దుమారం లేపింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 9260 మంది ఎండీయూ ఆపరేటర్లకు 9260 మంది హెల్పర్లకు పేదలకు చరిత్రలో మే 20వ తేది చీకటి రోజు అని ఎండీయూ ఆపరేటర్ల రాష్ట్ర అధ్యక్షుడు కుడిచేటి కిషోర్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. దీనిలో భాగంగా తిరుపతిలో వినూత్న రీతిలో అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కిషోర్ కుమార్ మాట్లాడుతూ గతంలో రేషన్ షాపు డీలర్ల దందా చేస్తున్న నేపథ్యంలో నిత్యావసర సరుకులను ప్రజల ఇంటివద్దకే తీసుకునే వెళ్ళే ప్రయత్నం చేయడంతో పాటు ప్రజల వద్దకే పాలన అందించిన ఘనంగా ఆ ప్రభుత్వానికే చెందుతుందన్నారు. అయితే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధానంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు,డెప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్, సివిల్ సప్లై మంత్రి మనోహర్ ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తూ ప్రజలను నట్టేట ముంచుతున్నారని బాధపడ్డారు.18 వేల మంది కుటుంబాలు రోడ్డుపాలు చేశారన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఎండీయూ డీలర్లను రద్దు చేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. అంతే కాకుండా ఈ వ్యవస్థను యధావిధిగా కొనసాగించాలని కూటమి ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎండీయూ జిల్లా, రాష్ట్ర నాయకులు, ఆపరేటర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హనుమజ్జయంతి వేళ తిరుమలలో నమాజ్ దుమారం!
### సంఘటనాస్థలిని పరిశీలించిన ఎస్పీ హార్షవర్ధన్‌రాజు

**తిరుమల,మే 22ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుమలలో వరుస వివాదాలు చోటుచేసుకుంటున్నాయి. తాజాగా గురువారం మద్యాహ్నం ఓ



ట్యాక్సీడ్రైవర్ ముస్లిం కావడంతో ప్రార్ధనను ( నమాజ్‌ను )కల్యాణవేదిక సమీపంలోని పార్కింగ్‌స్థలంలో చేయడంతో పెద్ద దుమారం రేపుతోంది. ఆ డ్రైవర్ నమాజ్‌ను కొందరు భక్తులు సెల్‌ఫోన్‌లో చిత్రీకరించి సామాజిక మాధ్యమాల్లో పోస్టుచేయడంతో సంచలనం కలిగించింది. గురువారం ఉదయం తమిళనాడుకు చెందిన కొందరు భక్తులు హనుమజ్జయంతిన శ్రీవారి దర్శనం కోసం ఓ కారును అద్దెకు తీసుకున్నారు. ఆ కారుడ్రైవర్ ముస్లిం కావడంతో మధ్యాహ్నం కల్యాణవేదిక పార్కింగ్ లోనే నమాజ్ చేశారు. ఇదీ టిటిడి నిబంధనలకు విరుద్ధం. దీన్ని కొందరు భక్తులు చిత్రీకరించడంతో వివాదాస్పదంగా మారింది. పవిత్రమైన తిరుమలలో హనుమజ్జయంతిన నమాజ్ చేయడం, చివరకు ఆ వ్యక్తి తిరుమలను వదలి తిరుపతికి దిగేశాడు. దర్శనం ముగించుకుని వచ్చిన భక్తులకు కారు డ్రైవర్ అందుబాటులోకి లేకపోవడంతో జరిగిన ఘటన తెలిసింది. దీనిపై సాయంత్రం తిరుపతి జిల్లా ఎస్పీ హార్షవర్ధన్ రాజు, తిరుమల అడిషనల్ ఎస్పీ రామకృష్ణ, డిఎస్పీ విజయశేఖర్, సిఐ విజయకుమార్ ,విఎస్ఒ సురేంద్రతో కలసి విచారణ చేశారు. అయితే డ్రైవర్ పరారవడంతో సిసికెమెరాల పుటేజీ పరిశీలించి అతనిని అదుపులోకి తీసుకునే ప్రయత్నం చేస్తున్నారు.

## వైభవంగా హనుమజ్జయంతి ప్రత్యేక పూజలు

**ఇంద్రకీలాద్రి, మే 22, ప్రభాతవార్త:** అమ్మలగన్నమ్మ బెజవాడ కనకదుర్గమ్మవారి ఆలయంలో గురువారం హనుమజ్జయంతి వేడుకలు వైభవంగా జరిగాయి. ఆలయ క్షేత్రపాలకుడైన పవన సుతునికి తమలపాకు పూజ, వడమాల పూజ జరిపి ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. దుర్గమ్మ వారి ఆలయ ప్రాంగణంలో వున్న హనుమంతునితో పాటు ఆలయ ఘాట్‌రోడ్డులో వేంచేసియున్న శ్రీరామబంటుకు ఈ పూజాదికాలు నిర్వహించారు.

**వేదోక్తంగా పూర్ణాహుతి:** దుర్గమ్మ ఆలయంలో గురువారం రుద్ర సహిత మన్యు సూక్త హోమం జరుగగా, ఇఒ వికె శీనానాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూర్ణాహుతులు సమర్పించారు.

**అపురూపం హనుమజ్జయంతి:** గురువారం నాడు హనుమజ్జయంతి వేడుకలను పూర్ణానందం పేట శ్రీ కోదండ రామస్వామి మరియు దాసాంజనేయ స్వామివార్ల దేవస్థానంలో వేడుకగా నిర్వహించారు. ఆలయ అర్చకులు గోపీ, రమణ, నారాయణలు వేదమంత్రాలను పఠిస్తూ తమలపాకు అర్చన, వడమాల సమర్పణ, వెన్నతో అలంకారం చేసి ధూపదీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు.

## కాకినాడలో టిడిపి జిల్లా మహానాడు..ఆకట్టుకున్న పలువురి ప్రసంగాలు



**కాకినాడ టౌన్ , మే 22, ( ప్రభాతవార్త ) :**
కాకినాడలో టీడీపీ నిర్వహించిన జిల్లా మహానాడు – 2025 విజయవంతం అయింది. ఈ మహానాడులో పలువురు నాయకులు చేసిన ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. గురువారం కాకినాడలోని గోదావరి కళాక్షేత్రంలో నిర్వహించిన కాకినాడ జిల్లా టీడీపీ – 2025 మహానాడును ముందుగా టీడీపీ వ్యవస్థాపకుడు, మాజీ సీఎం ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,పహల్గాం ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన పౌరులకు ఘన నివాళి అర్పించారు. అలాగే టీడీపీ జెండా మోసి అశువులు బాసిన కార్యకర్తలకు, దేశ రక్షణలో ప్రాణాలు కోల్పోయిన సైనికులకు కొంత సేపు మౌనం పాటించారు. మహానాడు కార్యక్రమానికి జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించగా ఎమ్మెల్యేలు జ్యోతుల వెంకట అప్పారావు (నెహ్రూ), వరుపుల సత్యప్రభ, వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు), నిమ్మకాయలు చినరాజప్పలతోపాటు ఇన్చార్జిలు, ప్రముఖులుగా వ్యవహరిస్తున్న వారు ఆయా నియోజవర్గంలలో ఉన్న సమస్యలను లేవనెత్తారు. వారిలో ముఖ్యంగా జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేసిన ప్రసంగం కార్యకర్తలను ఆకట్టుకుంది. రాజకీయం తీర్మానంపై మాట్లాడారు. కార్యకర్తలకు ప్రజలు నుండి దోచుకోకుండా వారికి ఆర్థిక స్థితి కల్పించి ఆదుకోవాలన్నారు. అలాగే కాకినాడ జిల్లాలో తెలుగుదేశం పరిస్థితి బాగోలేదని పదవులు ఒకే పార్టీకి కట్టబెట్టడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. మిత్రధర్మం పాటిస్తూనే టీడీపీ కార్యకర్తలకు నిష్పత్తిగా న్యాయం చేయాలని నెహ్రూ సూచించారు. కాకినాడ జిల్లాలో గతంలో జిల్లాలో 21 మంది ఎమ్మెల్యేలు ఉండేవారని తామంతా సమిష్టి నిర్ణయాలను తీసుకొని రాష్ట్రస్థాయిలో తెలియజేసే వారన్నారు. అందుకు దానికి ప్రతిస్పందన వచ్చి జిల్లా అభివృద్ధికి బాసటగా ఉండేదన్నారు. ప్రస్తుతం ఉన్న కాకినాడ జిల్లాలోని ఏడుగురు ఎమ్మెల్యేల మధ్య సమన్వయం కొరవడిందని జిల్లాపై అభివృద్ధి నిమిత్తం కూర్చొని చర్చించుకున్న సంఘటన లేదన్నారు. కాకినాడలో సెజ్కు 30 ఏళ్ల క్రితం ఏర్పాటు చేశారని అందులో ఎటువంటి పరిశ్రమలు రాకపోవడంతో యువత, నిరుద్యోగులు నిరాశలో ఉన్నారన్నారు.

## ఘనంగా హనుమాన్ జన్మ దినోత్సవం



**అంబాజీపేట , మే 22, ( ప్రభాతవార్త ) :**
మండలంలో హనుమాన్ జన్మదినోత్సవంను భక్తులు భక్తిశ్రద్ధలతో గురువారం ఘనంగా నిర్వహించారు. అంబాజీపేట పశువుల మార్కెట్లో అభయాంజనేయస్వామి, పెద్దవీధిలోని నాగమల్లె చెట్టు వద్ద ఉన్న దాసాంజనేయ స్వామి, గంగలకుర్రు అగ్రహారం ముషిణివారిపాలెం హనుమాన్ సెంటర్‌ల లోను,పుల్లేటికుర్రు భక్తాంజనేయ స్వామి, వ్యాఘేశ్వరం,మాచవరం, గంగలకుర్రు, వక్కలంక, కొర్లపాటివారిపాలెం, ముక్కామలలో ఆంజనేయ స్వామికి లక్ష తులసి, తమలపాకుల పూజ, సింధూర పూజలు నిర్వహించారు. పోతాయిలంకలో భక్తాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా ఆలయ ప్రాంగణాల వద్ద భారీ అన్నసమారాధన జరిపారు. పసుపల్లిలో సీతారామ పట్టాభిషేకం ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఇరుసుమండ భక్తాంజనేయ స్వామి ఆలయం వద్ద పసుపులేటి అంజనీ కుమార్ దంపతుల ఆధ్వర్యంలో సింధూరం, తమలపాకులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఆత్రేయపురంలో 101 కేజీ ల కల్తీ నెయ్యి పట్టుకున్న గ్రామస్తులు..రెవెన్యూ పోలీసులకు అప్పగింత



**ఆత్రేయపురం , మే 22, ( ప్రభాతవార్త ) :**
ఆత్రేయపురం అనగానే గుర్తొచ్చేది పూతరేకులు ఆహార ప్రియులు ఎంతగానో ఇష్టపడే స్వీటు పూతరేకులు ప్రపంచ ప్రఖ్యాత గాంచిన పూతరేకుల్లో కల్తీనెయ్యిపై ఫిబ్రవరి నెలలో ఫుడ్ సేఫ్టీ అధికారులు పూతరేకుల తయారీ షాపులలో, డ్రైఫ్రూట్ షాపులలో సోదాలు చేసిన విషయం విధితమే. అయినా కల్తీకి ఏది అనర్థం కాదు అన్నట్టుగా ఎదేచ్చగా ఆత్రేయపురంలో కల్తీ నెయ్యి కలకలం రేపుతుంది.ఒక డ్రై ఫ్రూట్ షాప్ లో 101 కల్తీ నెయ్యిను గ్రామస్తులు పట్టుకుని పోలీసులు, రెవెన్యూ అధికారులకు అప్పగించారు. శ్రీ లక్ష్మి డ్రై ఫ్రూట్స్ గోడౌన్ లో కల్తీ నెయ్యి పట్టుకుని రెవెన్యూ పోలీసులకు గ్రామస్తులు అప్పగించారు. రెవెన్యూ పోలీసులు కోనసీమ జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులకు సమాచారం ఇవ్వడంతో గురువారం అంబేద్కర్ కోనసీమ జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి పి, శ్రీకాంత్ చౌదరి వచ్చి కల్తీ నెయ్యను పరిశీలించి రెండు శాంపిల్స్ తీసి నాచారం ప్రయోగశాలకు పంపిస్తామని తెలిపారు. ప్రయోగశాల నుంచి రిపోర్ట్స్ ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని ఫుడ్ సేఫ్టీ అధికారి పి, శ్రీకాంత్ చౌదరి తెలిపారు.

## ఆంజనేయ స్వామి ఆలయాల్లో వైభవంగా హనుమజ్జయంతి వేడుకలు



**మామిడికుదురు , మే 22, ( ప్రభాతవార్త ) :**
హనుమాన్ జయంతి వేడుకలను గురువారం మామిడికుదురు మండలంలో వైభవంగా జరిపించారు. మామిడికుదురు, నగరం, మొగలిగుదురు, పెదపట్నం,గెద్దాడ, పాశర్లపూడి, అప్పనపల్లి, బి. దొడ్డవరం,పెదపట్నంలంక, పాశర్లపూడిలంక, లూటుకుర్రు, ఆదుర్రు,కొమరాడ,ఈదరాడ, మాకనపాలెం,మగటపల్లి, గోగన్నమఠం గ్రామాల్లోని ఆంజనేయస్వామి ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు జరిపించారు.గంధ సింధూరం, తమలపాకులతో ప్రత్యేక పూజలు చేశారు. ఆంజనేయునికి అత్యంత ప్రీతికరమైన నేతి గారెలను స్వామివారికి నైవేద్యంగా చెల్లించారు.హనుమజ్జయంతి సందర్భంగా స్వామివారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.దీనిలో భాగంగా పలు ఆలయాల వద్ద భారీ స్థాయిలో అన్న సమారాధనలు ఏర్పాటు చేశారు.

## గర్భిణీలు తగిన జాగ్రత్త తీసుకోవాలి : పిహెచ్సీ వైద్యులు నాగ శ్రీనివాస్



**అంబాజీపేట , మే 22, ( ప్రభాతవార్త ) :**
గర్భిణీలు ప్రీ ఎక్లంప్సీయా వంటి హానికరమైన సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించకుండా ముందుగా మేలుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కె.ఎన్.శ్రీనివాస్ అన్నారు. అంబాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీహెచ్ఓ బి.అప్పారావు ఆధ్వర్యంలో ప్రపంచ ప్రీ ఎక్లంప్సియా దినోత్సవాన్ని పురస్కరించుకుని అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ గర్భధారణకు ముందు లేదా గర్భధారణ సమయంలో బీపీ ఉంటే తక్షణమే వైద్య నిపుణులను సంప్రదించాలన్నారు.ప్రీ ఎక్లంప్సియా వల్ల గర్భిణీలకు కిడ్నీలోను, తలనొప్పి రావడం. కళ్ల సూపర్ మందగించడం వంటి లక్షణాలు ఉంటాయన్నారు. గర్భిణీలు తగు జాగ్రత్తలు తీసుకొని వైద్యులను సంప్రదించాలన్నారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ధైర్యానికి, వినయానికి ప్రతీక హనుమాన్ : మంత్రి కందుల దుర్గేష్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , మే 22, ( ప్రభాతవార్త ) :**
రాష్ట్ర ప్రజలందరికీ మంత్రి కందుల దుర్గేష్ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. గురువారం రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం, కడియం మండలం, కడియం, బుర్రిలంకలో నిర్వహించిన హనుమాన్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం నిడదవోలు నియోజకవర్గంలోని కానూరు, కానూరు అగ్రహారం, పెరవలి, ఖండవల్లి, ఉండ్రాజవరం తదితర ప్రాంతాల్లో నిర్వహించిన వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్ఛరణ మధ్య వేదాశీస్సులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో యువజన సంఘాలు ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ శ్రీ రాముడి బంటు అయిన ఆంజనేయస్వామి సమర్థుడైన కార్యసాధకుడు అని తెలిపారు. విఘ్నాలను ఎలా ఎదుర్కోవాలో, కష్ట సమయాల్లో ధైర్యంగా ఉంటూ విజయవంతంగా ఎలా అధిగమించాలో ఆంజనేయస్వామి చరిత్రను తెలుసుకుంటే బోధపడుతుందన్నారు. భక్తి, బలం, సేవకు చిహ్నమైన ఆంజనేయుడి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని, ప్రజలకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకున్నట్లు మంత్రి దుర్గేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆంజనేయుని కృపతో ప్రతి ఒక్కరికీ విజయం, ధైర్యం చేకూరాలని ప్రార్థించారు. భక్తి, ధైర్యం, సేవా తత్త్వం కలిగిన హనుమంతుడి తత్త్వం మన జీవన విధానంగా మారాలని సూచించారు. ఆపదలలో ఆవిర్భవించి భక్తులకు అండగా నిలిచే ఆంజనేయస్వామిని స్మరించుకుందామని పిలుపునిచ్చారు.

## నిరుపేదల ఆకలి తీర్చడంలో అన్నా క్యాంటీన్లు దోహదం : మంత్రి అచెంనాయుడు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , మే 22, ( ప్రభాతవార్త ) :**
పేద, ధనిక తేడా లేకుండా అందరి ఆకలి తీర్చే అక్ష య పాత్రగా అన్న క్యాం టీన్లు పని చేస్తున్నాయని రాష్ట్ర వ్యవసాయ, సహకార,పశుసంవర్ధనం మార్కెటింగ్,మత్స్యశాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు అన్నా రు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన 202 వ అన్నా క్యాంటీన్ను ఆయన ప్రారం భించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నదానాన్ని మహా భాగ్యంగా భావించా లన్నారు. కేవలం రూ 5 లకే ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనాలు ఏర్పాటు చేయడం ఆషామాషీ కాదని నాణ్యమైన భోజనం పరిశు భ్రమైన వాతావరణంలో పెట్టే విధంగా రాష్ట్ర ముఖ్య మంత్రి 15 రోజులకు ఒకసారి ఆర్టిజిఎస్, ఐ వి విఆర్ఎస్ లద్వారా లబ్ధిదారుల అభి ప్రాయాలను సేకరించడం జరుగుతుం దని తద్వారా 98% పనితీరు బాగుందని ప్రజాభిప్రాయం వెల్లడైం దన్నారు. ఇప్పటి వరకు పట్టణ ప్రాంతాలకే పరి మితమైన అన్న క్యాం టీన్లు ప్రతి నియోజక వర్గంలో ఉండాలని సంకల్పించి మరో 70 అన్నా క్యాంటీన్లకు టెండ ర్లు పిలవడం జరిగిందని తెలిపారు. ఇకపై 175 నియోజకవర్గాలలో అ న్నా క్యాంటీన్లు నడు స్తాయన్నారు. వీటి నిర్వహణకై కమిటీని ఏర్పాటు చేసి సొసైటీని నియమించామన్నారు. స్థానికంగా పురప్రజలు తమ తమ పుట్టినరోజు సంద ర్భంగా అన్న క్యాంటీన్ లో ఆరోజు భోజన ఖర్చును విరాళంగా అందించవచ్చునని సూచించారు. అదేవి ధంగా దాతలు ముం దుకు వచ్చి ఒక నెల ఖర్చును కూడా అందించి దాతృత్వాన్ని చాటుకోవా లన్నారు. జిల్లా కేంద్రం అమ లాపురంలో పండుగ వాతా వరణంలో క్యాంటీన్ ను ప్రారంభించడం జరిగింద న్నారు. ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన అన్న క్యాంటీన్ నిరుపేదల ఆకలి తీర్చడంలో కీలకంగా మారాయన్నారు. అన్న క్యాంటీన్లు 2014లో ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ప్రారం భించిన సబ్సిడీ ఆహార సేవా కార్యక్రమమన్నారు. కిలో రూ 2 లకే సబ్సిడీ బియ్యాన్ని ప్రవేశపెట్టిన "అన్న"గా ప్రసిద్ధి చెందిన స్వర్గీయ ఎన్.టి రామారావు గౌరవార్థం ఈ కార్య క్రమానికి అన్న క్యాంటీన్ గా నామ కరణం చేశారన్నారు. వివిధ రంగాలలో జీవనోపాధి పొందుతున్న చివరి స్థాయి కార్మికులు అన్న క్యాంటీన్లను ఆశ్ర యించి ఆకలి తీర్చు కుంటు న్నారనడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదని తెలిపారు. దిగువ స్థాయి రోజువారి చిరు వ్యాపారస్తుల పాలిట ఈ క్యాంటీన్లు ఒక వరంగా మారి ఆకలిని తీర్చడంలో కీలక భూమిక పోషిస్తు న్నాయన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు, పొట్టకూటి కోసం పల్లెలనుంచి, పట్టణాలకు వచ్చే రోజు వారీ కూలీలు, ఉదయం నుంచి రాత్రి వరకు కష్టపడే ఆటో డ్రైవర్లు, ప్రైవేటు ఉద్యోగులు, ఇతరులకు అన్న క్యాం టీన్లే ఆకలి తీరుస్తు న్నాయన్నారు. అల్పాహారమైనా, భోజన మైనా రూ.5 కే అందిస్తుందని రోడ్డు పక్క టీ తాగాలన్నా కనీసం రూ 10 లు వసూలు చేస్తున్నారని,అన్న క్యాంటీన్లలో ఉదయం అల్పాహారమైనా మధ్యా హ్నం, రాత్రికి భోజనమైనా ఆహారం ఇంత తక్కువకు ఎక్కడ లభించ దన్నారు. నిరాశ్రయులు, పూటగడవని నిరుపేదలు మాత్రమే కాదు మధ్య తరగతి వారు అన్న క్యాంటీన్లకు వచ్చేందుకు ఆసక్తి చూపుతున్నారని గ్రామాల నుంచి వైద్య పరీక్షలు, చికిత్సల నిమిత్తం అసుపత్రులకు వచ్చే వారు వాటినే ఆశ్రయిస్తున్నార న్నారు. హెూటళ్ల కు వెళ్లే ఆర్థిక స్తోమత లేని వారు అన్నా క్యాంటీన్లో రూ.5, చాలక పోతే మరో రూ 5 ఇచ్చి మరో టోకెన్ తీసుకొని సంతృప్తిగా



ఆకలిని తీర్చుకుం టున్నారన్నారు.ఒక్కసారైనా అన్న క్యాంటీన్లో తిందాం అనే ఆసక్తితో ఆటో డ్రైవర్లు, కూరగా యలు, పండ్ల వ్యాపా రులు, ఇతర చిరు వ్యాపారులు,తాపీ కార్మి కులు, కార్పెంటర్లు, ప్లంబర్లు, పెయింటర్లు, నిరుద్యోగులు, వలస కూలీలకు క్యాంటీన్లు ఆసరాగా మారి ఆదరాభి మానాలను చూరగొంటు న్నాయన్నారు వందలాది మంది విద్యార్థులు. గదులు అద్దెకు తీసుకుని ఉంటున్న. వారంతా అన్న క్యాంటీన్లనే ఆశ్రయిస్తున్నారన్నారు. వీటి పుణ్యమా అని రోజువారీ కూలీలే కాదు, సుదూర ప్రాంతాల నుంచి వచ్చి చదువుకొనే విద్యార్థులకు రూ.15 కే మూడు పూట లాకడుపు నింపుతో%శీ%ద న్నారు. నిరుపేదల కడుపు నింపే అన్నా క్యాంటీన్లను తిరిగి ప్రారంభించడంతో పేదల కళ్లల్లో ఆనందం కనిపిస్తోందన్నారు. స్వచ్ఛమైన తాగునీరు అందించే సురక్షితమైన త్రాగు నీరు అందించే ఏర్పాట్లు, చేతులు శుభ్రం చేసుకునేం దుకు ప్రత్యేక ఏర్పాట్లు. ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్నా క్యాంటీన్ల నిర్వహణకు చర్యలు తీసు కున్నామన్నారు. ఆహ్లాదకర, పరిశుభ్రమైన వాతావరణం పేదల కడుపునింపి పేదల ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో, నిబద్ధతతో కార్యక్రమాన్ని పునరుద్ధ రించినట్లు తెలిపారు. కేవలం రూ.5 లకే కడుపునిండా భోజనం పెట్టేందుకు రాష్ట్ర ప్రభు త్వం మళ్లీ అన్నా క్యాంటీన్లను పునరుద్ధ రించిందని తెలిపారు.


ముఖ్యమంత్రి ఆకాంక్షకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన అన్నా క్యాంటీన్లలో మెనూ ఖచ్చితంగా అమల య్యేలా చర్యలు తీసుకున్నా మన్నారు మంచి ఆహ్లాదకర, పరిశు భ్రమైన వాతా వరణం లో పేదలు భోజనం చేసేందుకు ప్రభుత్వం అవకాశం కల్పిం చిందన్నారు.ఆకలితో ఉన్న వారికి పట్టెడన్నం పెట్టడం ద్వారా ఎంతో సంతృప్తి సొంత మవుతుందని, ఇలాంటి ఓ మంచి కార్యక్రమంలో భాగమవుతున్న సిబ్బంది నిబద్ధత, సేవా దృక్పథంతో సేవలు అందించాలని సూ చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ నిషాంతి, ప్రభుత్వ విప్, ముమ్మిడి వరం శాసన సభ్యులు దాట్ల సుబ్బ రాజు, అంచనాల కమిటీ చైర్మన్ మండపేట ఎమ్మె ల్యే వేగుళ్ళ జోగేశ్వరరా వు, స్థానిక శాసనసభ్యులు అయితా బత్తుల ఆనంద రావు, కొత్తపేట శాసనస భ్యులు బండారు సత్యానందరావు, అమ్ముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, ఆర్డిఓ కె మాధవి, మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి, మెట్ల రమణబాబు, మున్సిపల్ కమిషనర్ కె వి వి ఆర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## వాడ వాడల హనుమాన్ జయంతి




**ఆత్రేయపురం , మే 22, ( ప్రభాతవార్త ) :**
ఆత్రేయపురంలో శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలను అర్చకులు ఘనంగా నిర్వహించారు. సామూహిక విష్వక్సేన పూజ , స్వామికి వివిధ సుగంధ ద్రవ్యాలతో అభిషేకం, సామూహిక సహస్రనామార్చన జరిపించారు. శ్రీ భక్తాంజనేయ స్వామి అనుగ్రహం పొందారు.అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. మండలం లోని హనుమాన్ ఆలయాలు భక్తులతో కిక్కిరిసాయి.

## నేడు రావులపేటలో భారీ అన్నదానం



**కోనసీమ బ్యూరో ( మండపేట ) , మే 22, ( ప్రభాతవార్త ) :**
మండపేట రావులపేట లో రావుల చెర్వు వద్ద గల శ్రీ సీతా రామ ఆలయం వద్ద వున్న శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయం లో గురువారం హనుమత్ జయంతి సందర్భంగా విశేష పూజలు అర్చనలు అభిషేకాలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా భారీ అన్నదాన కార్యక్ర మం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు సిద్దిరెడ్డి రామకృష్ణ, గురుమళ్ళ ఈశ్వరరావు, మండా సూర్యరావు, మద్దింశెట్టి శ్రీనివాసరావు, ఉండమాటి నాగు, సుంకరరాజు, సుంకర బాబి, దున్నే నాగేశ్వరరావు తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## మానవత్వం చాటిన ఐటీఐ విద్యార్థి పరమేశ్వర్, డీసీపీయూ సిబ్బందిని సత్కరించిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , మే 22, ( ప్రభాతవార్త ) :**
కాకినాడ ఆర్టీసీ బస్ డీపో సమీపంలో మంగళవారం ఏ దిక్కు లేక ముగ్గురు చిన్నారులతో వర్షంలో ఆకలి, అనారోగ్యానికి గురయ్యారైన తన బిడ్డల దుస్థితి చూసి రోదిస్తున్న రామలక్ష్మి తన ముగ్గురు బిడ్డల పరిస్థితి చూసి ఎవరూ స్పందించకపోవడంతో అక్కడే ఉన్న కె.గంగవరం మండలం, కుందూరు సావారానికి చెందిన వనుము పరమేశ్వర్, మత్స్య కారుడు రాజు,వెంటనే స్పందించి జిల్లా బాలల పరిరక్షణ విభాగం (డీసీపీయూ) సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో పాటు ఆ ఒంటరి మహిళను తన చిన్నారులను డీసీపీయూ బృందంతో కలిసి జీజీహెచ్ లో ఉన్న వన్ స్టాప్ సెంటర్ కి తరలించి సపర్యలు చేసి,చిన్నారికి చికిత్స అందించారు. బాలల సంక్షేమ సమితి ఆదేశాల మేరకు సఖి వన్ స్టాప్ సెంటర్ కు తరలించి సంరక్షణ కల్పించారు. ఈ విషయాన్ని దినపత్రికల ద్వారా తెలుసుకున్న జిల్లా కలెక్టర్ గురువారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్, సీపీవో పీ.త్రినాథ్ తో కలిసి ఐటీఐ మూడో సంవత్సరం చదువుతున్న వనుము పరమేశ్వర్, ప్రొటెక్షన్ అధికారి కె.విజయ లను ప్రత్యేకంగా సత్కరించారు. ఆపదలో ఉన్న దీన మహిళ,తన చిన్నారుల దుస్థితి చూసి వెంటనే స్పందించడం అభినందనీయమన్నారు. ఇటువంటి సేవాగుణంతో భవిష్యత్తులోను కొనసాగించాలని, మంచిగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఐటీఐ విద్యార్థి పరమేశ్వర్ కు సూచించారు. డీసీపీయూ సిబ్బంది జిల్లాలో ఇటువంటి నిస్సహ్య పరిస్థితుల్లో ఉన్న వారిని గుర్తించి ఇదే అంకితభావంతో సంరక్షించాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీసీపీయూ కౌన్సిలర్ బి.దుర్గా రాణి, సోషల్ వర్కర్ ఎస్.చినబాబు, ఔడబ్ల్యూఆర్ దుర్గాభవాని తదితరులు పాల్గొన్నారు.

## సామర్లకోటలో హనుమాన్ జయంతి సందర్భంగా బైక్ ర్యాలీ..వేలాదిగా పాల్గొన్న రామ భక్తులు



**సామర్లకోట , మే 22 ( ప్రభాతవార్త ) :**
హనుమాన్ జయంతి ఉత్సవాలు పురస్కరించుకొని సామర్లకోటలో వేంచేసియున్న ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం వద్ద నుండి సాయంత్రం నాలుగు గంటలకు వేలాది మంది భక్తులతో బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని శృంగ వృక్షం దత్త పీఠాధిపతులు సాయి దత్త నాగానంద సరస్వతి స్వామీజీ ప్రారంభించారు బైక్ ర్యాలీ సామర్లకోట బ్రౌన్ పేట పాత ఎమ్మార్వో ఆఫీస్ ప్రతిపాడు రోడ్డు మీదుగా మఠం సెంటర్,స్టేషన్ సెంటర్ గడియారం స్తంభం నుండి తిరిగి ప్రసన్నాంజనేయ స్వామివారి ఆలయం మీదుగా పెద్దాపురం ప్రవేశించి మెయిన్ రోడ్డు,దర్గా సెంటర్ మీదుగా కొనసాగి పెద్దాపురం పాసీల వారి వీధిలో ఉన్న వినాయకుడి ఆలయం వద్ద ముగిసింది.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ హిందూ ధర్మ రక్ష సమితి నాయకులు వేలాదిగా రామ భక్తులు పాల్గొన్నారు.కార్యక్రమంలో ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సామర్లకోట పెద్దాపురం పోలీసులు పర్యవేక్షించారు.

# పెండింగ్ పనులు త్వరలోనే పూర్తి చేస్తాం : జిల్లా ఇంఛార్జి మంత్రి నారాయణ



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , మే 22 ( ప్రభాతవార్త ) :**
కాకినాడ కలెక్టరేట్ వివేకానంద సమావేశ హాలులో గురువారంకాకినాడ జిల్లా సమీక్షా కమిటీ సమావేశం జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగూరు నారాయణ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో కలెక్టర్ షణ్మోహన్ సగిలి, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, ఎమ్మెల్యేలు నిమ్మకాయల చినరాజప్ప, పంతం నానాజీలతో కలిసి జిల్లా అభివృద్ధికి సంబంధించిన వివిధ అంశాలపై అధికారులతో సమీక్షించి ఆదేశాలు జారీ చేసారు. గత డిఆర్సీ సమావేశంలో చర్చించిన అంశాలపై చేపట్టిన చర్యలను మంత్రికి వివరించారు. కమిటీ సూచించిన అంశాలలో 75 శాతం పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులను కూడా త్వరలో పూర్తి చేస్తామని కలెక్టర్ తెలియజేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల కనుగుణంగా జిల్లాలో పియం సూర్యఘర్ ముఫ్త్ బిజిలి పథకం క్రింద జిల్లాలో 75 వేల రూఫ్ టాప్ యూనిట్ల ఏర్పాటు లక్ష్యంగా చేపట్టి ఇందులో 52 వేల యూనిట్లను ఎస్సి, ఎస్టీ లబ్దిదారులకు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. అలాగే కిసాన్ డ్రోన్ ల వల్ల రైతులకు, డ్రోన్ యజమానికి చేకూరే ఆర్థిక ప్రయోజనాలపై క్షేత్ర పరిశీలన చేసామని, డ్రోన్ల వినియోగం వల్ల రైతులకు ఖర్చులు, సమయం ఆదా అవుతుండగా, డ్రోన్ నిర్వాహకుడికి ఏడాదికి దాదాపు 6.33 లక్షలు ఆదాయం చేకూరుతోందని అధ్యయనంలో నిర్థారణ అయిందని, వ్యవసాయ రంగంలో డ్రోన్ల వినియోగాన్ని ప్రోత్సాహిస్తున్నామని తెలిపారు. అలాగే జిల్లాలో పాఠశాలల పునర్ వ్యవస్థీకరణ, నైపుణ్యాల శిక్షణ, ఉద్యోగ మేళాల నిర్వహణ ద్వారా జిల్లాలో యువతకు ఉపాధి అవకాశాల కల్పన కు చేపట్టిన చర్యలను కలెక్టర్ వివరించారు. జిల్లాలో పట్టణ, గ్రామీణ ఆవాసాల్లో వేసవి త్రాగునీటి ఎద్దడి నివారణకు చేపట్టిన చర్యలను మున్సిపల్ అధికారులు వివరించారు. పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప చర్చలో పాల్గొంటూ గతేడాది వరదల వల్ల ఏలేరు వ్యవస్థలో పడిన గండ్లను వెంటనే పూడ్పించాలని, సామర్లకోట బైపాస్ రోడ్డు, ఏడిబి రోడ్డు విస్తరణ పనులను సత్వరం పూర్తి చేయాలని కోరారు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ మాట్లాడుతూ అక్వా చెరువుల వర్ధ్యజలాల వల్ల పంట పొలలాకు జరుగుతున్న నష్టాన్ని నివారించాలని కోరారు. పిఠాపురం నియోజకవర్గం నుండి హాజరైన మాజీ ఎమ్మెల్యే ఎస్విఎస్ఎన్ వర్మ మాట్లాడుతూ మిల్లర్లు కుమ్మకై తక్కువ ధర చెల్లిస్తున్నందున నష్టపోతున్న రైతులను ఆదుకోవాలని కోరగా, అకాల వర్షాల నుండి ధాన్యాన్ని కాపాడుకునేందుకు మరింత ఎక్కువ సంఖ్యలో టార్పాలిన్లు రైతులకు పంపిణీ చేయాలని జనసేన నియోజక వర్గ ఇన్జార్జి మర్రెడ్డి శీనివాస్ కోరారు. అలాగే పాలిటెక్నిక్ విద్యార్థులు ఎదుర్కొంటొన్న హాస్టల్ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ కోరారు. జయలక్ష్మి మాక్ సొసైటీ, కిర్లంపూడి, ఏలేశ్వరం ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘాలలో జరిగిన అక్రమాలపై సత్వర చర్యలు చేపట్టి నష్టపోయిన మదుపరులను, రైతులను ఆదుకోవాలని ప్రజాప్రతినిధులందరూ కోరారు.

# యోగాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దటమే లక్ష్యం

## - మే 29 న సెంట్రల్ జైల్లో రాష్ట్రస్థాయి కార్యక్రమం : కలెక్టర్ పి ప్రశాంతి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , మే 22 ( ప్రభాతవార్త ) :**
అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న యోగాంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో నెల రోజులపాటు యోగా సాధన కార్యక్రమాలు ఉంటాయని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి తెలియజేశారు. గురువారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో యోగాంధ్ర కార్యక్రమం పై సమన్వయ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి, అనంతరం పాత్రికేయుల సమావేశంలో కలెక్టర్, జెసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, జూన్ 21న రాష్ట్రవ్యాప్తంగా రెండు కోట్ల మంది తో రికార్డు స్థాయిలో యోగా చేయించాలనే లక్ష్యం లో భాగంగా నగరంలోని వై జంక్షన్ నుంచి లాలాచెరువు వరకు ప్రతిరోజు ఉదయం 7 నుంచి 8 మధ్య యోగా సాధన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. యోగా పై స్పూర్తిదాయకమైన కథనాలను అందించాలని మీడియాకు సూచించారు. యోగాతో అనారోగ్యాన్ని జయించిన వ్యక్తుల వివరాలను, యోగా సాయంతో విజయ తీరాలకు చేరిన వ్యక్తుల కథనాలను ఈ నెలరోజుల పాటు అందించాలని, యోగాంధ్ర ప్రచార కార్యక్రమంలో మీడియా భాగస్వామ్యం కావాలని సూచించారు. రాజమండ్రి కేంద్ర కారాగారం (సెంట్రల్ జైలు) లో రాష్ట్ర స్థాయి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అటు పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసే క్రమంలో కడియం, గోపాద క్షేత్రం, వివిధ ఘాట్లలో యోగ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. యోగా ద్వారా చక్కని జీవనశైలి, మానసిక ఉల్లాసం కలగటమే కాక జీవన క్రమశిక్షణ అలవడుతుందన్నారు.ప్రతి ఒక్కరూ యోగాను తమ జీవనంలో భాగంగా మార్చుకోవాలని సూచించారు. అంతకు ముందు జిల్లా అధికారులతో యోగాంధ్ర కార్యక్రమంపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. రోజుకు ఒక శాఖ చొప్పున నెలరోజుల పాటు అన్ని శాఖలు యోగా కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రజల్లో యోగా పట్ల అవగాహన కల్పించాలని ఆదేశించారు. మే 27న యోగా సంఘాలతో, 28న అంగన్వాడి,ఆరోగ్య కార్యకర్తలతో ,మే 29 వ తేదీన సెంట్రల్ జైల్లో జరిగే రాష్ట్రస్థాయి కార్యక్రమం,మే 30న మెడికల్



ఆఫీసర్స్,వైద్యులతో, మే 31న మాజీ సైనిక ఉద్యోగులతో, జూన్ 1 న కుటుంబాలతో (ఫ్యామిలీ యోగ), జూన్ 2 న ఆటో,లారీ సంఘాలతో, జూన్ 3న మత్స్యకారులతో, జూన్ 4న గిరిజనులతో, జూన్ 5 న ఆశా వర్కర్లు, ఏఎన్ఎం లతో, జూన్ 6న ఉపాధ్యాయులతో, జూన్ 7 న రెసిడెన్షియల్ అసోసియేషన్ లతో, 8 న సీనియర్ సిటిజెన్లతో, 9 న ఇంజనీరింగ్ విద్యార్థులతో... వరుసగా జూన్ 21 వరకు వివిధ యోగా కార్యక్రమాలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పాల్గొనే ప్రతి ఒక్కరిచే యోగా వెబ్ సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయించాలని వారంతా సాధన చేసేలా చూడాలని సూచించారు.

**సీఎం యోగా సాధన ఆదర్శం స్పూర్తి :**
కలెక్టర్ల కాన్ఫరెన్స్ కు హాజరైన సమయంలో కలెక్టర్లు అలసిపోయినా , ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాత్రి సమయంలో ఉత్సాహంగా పనిచేశారని, సమావేశాల మధ్యలో ఆయన ప్రాణాయామం చేసే వారని కలెక్టర్ తెలియజేశారు. యోగాను కేవలం ఒక కార్యక్రమంగా కాక మానసిక శారీరక ఆరోగ్యాన్ని కలిగించే సాధనంగా ప్రతి ఒక్కరు గుర్తెరిగి ఆచరించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ నెలరోజుల కార్యక్రమాలలో అధికారులతో , ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల తో ప్రజాప్రతినిధుల్ని భాగస్వామ్యం చేయాలని యోగాంతర కార్యక్రమానికి జిల్లా కోఆర్డినేటర్ గా జాయింట్ కలెక్టర్ వ్యవహరిస్తారన్నారు. డివిజన్లో ఆర్డీవోలు, కోఆర్డినేటర్ గా ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు, జైళ్ళ ఎస్పీ రాహుల్, డిఆర్ఓ సీతారామమూర్తి ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ వేతనాలు తక్షణమే చెల్లించాలి : పలివెల వీరబాబు

**సీతానగరం , మే 22 ( ప్రభాతవార్త ) :**
ఉపాధి హామీ కూలీల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని సిపిఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు డిమాండ్ చేశారు. సిపిఐ ఎంఎల్ పార్టీ కార్యాలయం వద్ద గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో పలివెల వీరబాబు మాట్లాడుతూ ప్రభుత్వం పేదల శ్రమను నిర్లక్ష్యం చేయడం బాధాకరమని అన్నారు. తమ కష్టార్జితాన్ని ఆశించి పనులు చేసిన ఉపాధి హామీ కూలీలకు ఎనిమిది వారాలుగా వేతనాలు చెల్లించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ జాప్యం పేదల జీవనోపాధికి తీవ్ర ఆటంకం కలిగిస్తోందని, వేతన బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని ఆయన స్పష్టం




చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హత్యాయత్నం కేసులో ముద్దాయికి నాలుగు సంవత్సరాలు జైలు శిక్ష 1500 రూపాయలు జరిమానా

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , మే 22 ( ప్రభాతవార్త ) :**
దేవరపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రంగరాయ కాలనీ బందపురం గ్రామానికి చెందిన షేక్ సయ్యద్ బాజీ, తన భార్య కాపురానికి రావట్లేదని కోపంతో దానికి కారణం తన బావమరిది అయిన షేక్ కరీముల్లా ని కత్తితో 2017 సంవత్సరంలో నరకగా ఫిర్యాది ఇచ్చిన రిపోర్ట్ మేరకు అప్పటి దేవరపల్లి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ అయినా వాసు దేవరపల్లి పోలీస్ స్టేషన్ క్రైమ్ నెంబర్ 222/2017 U/s 307, 324 IPC కింద కేసు నమోదు చేయడం జరిగింది. సబ్ ఇన్స్పెక్టర్ వాసు దర్యాప్తు పూర్తి చేసి, అనంతరం కొవ్వూరు ప్రిన్సిపాల్ అసిస్టెంట్ సెషన్స్ కోర్ట్ నందు ఛార్జ్ షీట్ ఫైల్ చేయగా సాక్షుల విచారణ అనంతరం కేసు రుజువు కావడంతో గురువారం ప్రిన్సిపాల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జ్ జి.వి.ఎల్ సరస్వతి ముద్దాయికి నాలుగు సంవత్సరాలు జైలు శిక్ష, 1500 రూపాయలు జరిమానా విధించారు. ప్రాసిక్యూషన్ తరపున ఏ.పి.పికాకులపాటి వెంకటరమణా వాదించగా, ప్రాసి క్యూషన్ కి ప్రస్తుత దేవరపల్లి ఎస్సై వి.సుబ్రహ్మణ్యం, కోర్ట్ కానిస్టేబుల్ సహకరించినట్లు పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

# వాడపల్లి స్వామివారి రథశాల నిర్మాణానికి మంత్రి, ఎమ్మెల్యే శంకుస్థాపన



**ఆత్రేయపురం , మే 22 ( ప్రభాతవార్త ) :**
కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి రథసాల నిర్మాణానికి రూ,38 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న రథశాలకు వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు శంకుస్థాపన చేశారు.ముందుగా శ్రీ స్వామి వారిని దర్శించుకున్న మంత్రి అచ్చెన్నాయుడుకు డిప్యూటీ కమీషనర్, ఈఓ, నల్లం సూర్య చక్రదరరావు,ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా ఆలయ డిప్యూటీ కమిషనర్ ఈవో నల్ల సూర్య చక్రధర రావు స్వామి వారి చిత్రపటం, ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ఏడువారాల వెంకన్న గా ప్రసిద్ధి చెందిన స్వామి వార్ని దర్శించుకోవాలని ఎప్పటి నుండో కోరిక ఉండేదని ఈ రోజు స్వామివార్ని దర్శించుకోవడం చాలా అదృష్టం గా భావిస్తున్నానని తెలిపారు. కోనసీమ తిరుమల వాడపల్లి క్షేత్రం తిరుపతి, శ్రీశైలం, విజయవాడ దుర్గమ్మ, ఇలా పెద్ద ఆలయాల జాబితాలో ఈ వాడపల్లి ఆలయం చేరడం చాలా గొప్ప విషయమని రేపు దేవాదాయ ధర్మదాయ కమిషనర్ వచ్చి ఆలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ తయారుచేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వద్దకు తీసుకెళ్తారని తెలిపారు. అలాగే ధర్మ కర్తలు మండలి త్వరలో నియమిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కూసం పూడి రామకృష్ణంరాజు, సెంట్రల్ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్, కరుటూరి నరసింహారావు, ముదునూరి వెంకటరాజు, ముళ్ళపూడి భాస్కరరావు, లొల్ల సర్పంచ్ కాయల జగన్నాథం , పేర్చర్ల పుల్లంరాజు వర్మ ,మద్దూరు సుబ్బారావు, చిలుకూరి సతీష్ రాజు, కంఠం చెట్టి శ్రీనివాస్ ,ముత్యాల బాబ్జి, మెర్ల నాగేశ్వరరావు, అర్చకు లు, దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మైనింగ్ శాఖ తనిఖీ అక్రమ ఇసుక లారీలు సీజ్

**కె గంగవరం , మే 22 ( ప్రభాతవార్త ) :**
కపిలేశ్వర పురం నుండి కోటిపల్లి వైపు అక్రమ రవాణా చేస్తున్న ఎనిమిది ఇసుక లారీలను మైనింగ్ శాఖ అధికారిని ఆర్ ఐ సుజాత పట్టుకొని సీజ్ చేశారు. ఎటువంటి బిల్లులు ,మైనింగ్ లైసెన్స్ లేకుండా ఇసుకను రవాణా చేస్తున్నందుకు వీటిని సీజ్ చేసి కే గంగవరం పోలీసులకు అప్పగించినట్లు మైనింగ్ అధికారులు తెలిపారు.




# వాడవాడలా ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**రౌతులపూడి ,మే 22 ( ప్రభాతవార్త )**
హనుమాన్ జయంతిని పురస్కరించుకొని గురువారం వాడ వాడలా ఘనంగా జయంతిని నిర్వహించారు. ఆంజనేయుడికి భక్తిశ్రద్ధలతో గ్రామస్తులు పూజలు చేశారు. ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చరణలతో స్వామికి అభిషేకాలు చేశారు. ఆంజనేయ స్వామిని దర్శించుకోవడానికి భక్తులు బారులు తీరారు. శ్రీరాముడికి రక్షణగా నిలిచిన ఆంజనేయుడిని పూజించడంతో ప్రతి ఒక్కరికి భయాలు తొలగి సుఖంగా ఉంటారని అర్చకులు తెలియజేశారు. ప్రతిరోజు ఆంజనేయుని పూజించి, శ్లోకాలను పఠించినట్లయితే అనుకున్న కోరికలు తీరతాయన్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా దేవాలయాలను విద్యుత్ దీపాలంకరణ, పుష్పాలంకరణ చేశారు.

# యదేచ్ఛగా అనధికారిక క్వారీలు



**రౌతులపూడి , మే 22 ( ప్రభాతవార్త ) :**
మండలంలోని ములగపూడి సర్వే నెంబర్1 లో అనధికారిక క్వారీలు యదేచ్ఛగా జరుగు తున్నాయి. ఈ ప్రాంతంలోని బండరాళ్ల కు గిరాకీ ఉండడంతో గుత్తే దారులు అనధికారిక క్వారీలు నిర్వహిస్తూ సొమ్ములు చేసుకుంటున్నారు. రెవెన్యూ, భూగర్భ గనుల శాఖ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. పత్రికలో వార్తలు వచ్చిన రోజు నామ మాత్రముగా దాడులు నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారు. ఎన్నో ఏళ్ల నుండి జరుగుతున్న క్వారీలను అనధికారిక జాబితాను గుర్తించి, ఆ ప్రాంతంలో ప్రకటన బోర్డులు ఏర్పాటు చేయకపోవడం అధికారుల కేరుకని పలువురు బహిరంగంగా వెల్లడిస్తున్నారు. అనధికారికంగా సహజ సంపదను కొల్లగొట్టి సొమ్ములు చేసుకుంటున్నా గుత్తేదారులపై అధికారులు కన్నెత్తి చూడకపోవడం శోసనీయం.

# భక్తి శ్రద్ధలతో హనుమాన్ జయంతి

**కె గంగవరం , మే 22 ( ప్రభాతవార్త ) :**
మండల కేంద్రం గంగవరం గ్రామంలో బస్టాండ్ ఎదురుగా కొలువుతీరిన శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయంలో భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం ఉదయం నుండి భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి విచ్చేసి స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు .ఆలయ పురోహితులు అంగర శ్రీనివాసా చార్యులు గ్రామం లోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని శాస్త్రోక్తంగా సింధూర పూజలు ,అభిషేకాలు చేసి స్వామి వారికి ప్రత్యేక అలంకరణ చేశారు. తామరపల్లి,ఊడిమూడి, దంగేరు గ్రామాల్లో ఆంజనేయస్వామి ఆలయాల వద్ద ఆలయ కమిటీ సభ్యులు భారీ ఎత్తున అన్నదానం ఏర్పాటు చేశారు..

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే సత్య ప్రభ

**ప్రత్తిపాడు , మే 22 ( ప్రభాతవార్త ) :**
అనారోగ్యానికి గురై ఆర్థిక ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ భరోసాగా నిలుస్తుందని ప్రతిపాడు శాసన సభ్యురాలు వరుపుల సత్యప్రభ పేర్కొన్నారు. నియోజవర్గానికి చెందిన అర్హులైన నలుగురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 4,74,410 రూపాయలు విలువ చేసే చెక్కులను ఎమ్మెల్యే సత్య ప్రభ గురువారం పత్తిపాడు పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తీవ్రమైన అనారోగ్యానికి గురై వైద్య సేవలు అవసరమైన నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థికసహాయం చేసి ఆదుకుంటున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ఎమ్మెల్యే ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.. ఇప్పటికే నియోజవర్గంలో దాదాపు 60 మందికి పైగా లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకోవడం జరిగిందని, భవిష్యత్తులో మరింత మందిని ఆదుకోవడం జరుగు




తుందని ఎమ్మెల్యే అన్నారు.. కత్తిపూడి చెందిన కొయ్య వీర సత్య నారాయణ మృతి తుని ప్రతిపాడు నియోజకవర్గాలకు తీరనిలోటని నియోజకవర్గంలో ప్రచారం లో తమ వెంట ఉండేవాడిని మినీ మహానాడు లో మృతి పట్ల సంతాపం కూడా వ్యక్తం చేయడం జరిగిందని భార్య సత్యవతికి చెక్కును అందజేస్తూ పేర్కొన్నారు మరో ముగ్గురికి చెక్కుల అందజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిఎన్టియుసి అధ్యక్షులు వెన్న శివ, పర్వత సురేష్, బద్ది రామారావు, గాబు కృష్ణ, కొయ్య రమణ, కంచిబోయిన శ్రీను, ఈగల దేవుళ్ళు తదితరులు పాల్గొన్నారు.

# కేరళలోని కేంద్ర క్వాయర్ పరిశోధన సంస్థతో అధ్యయన బృందం భేటీ



**కోనసీమ బ్యూరో , మే 22 ( ప్రభాతవార్త ) :**
కొబ్బరి విలువ ఆదారిత పరిశ్రమలు, క్వాయర్ ఆధారిత పరిశ్రమల ఏర్పాటు పై కేరళ రాష్ట్రంలోని కేంద్ర క్వాయర్ పరిశోధన సంస్థతో గురువారం కోనసీమ జిల్లాకు చెందిన అధ్యయన బృందం సమావేశం అయిందని బృందం ప్రతినిధి జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ పీకే పీ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా కాయర్ బోర్డు,కోకో నట్ బోర్డులు సాంకేతిక శిక్షణ అంశాల పై బోర్డు సభ్యులతో బృం దం అధ్యయనం చేసింద న్నారు. అదే విధంగా ఈ రెండు బోర్డులకు కేంద్ర ప్రభు త్వం కల్పిస్తున్న రాయి తీలపై మార్కెటింగ్ అంశాలపై బృందం సుదీర్ఘంగా పరిశోధనా కేంద్రం అధికా రులతో సాధ్య సాద్యాలపై చర్చించిందన్నారు. స్వయం సహాయక సంఘాలు, రైతు ఉత్పత్తిదారులు, సాంకేతిక శిక్షణ అంశా లపై బృందం చర్చించిందన్నారు. ఇంక్యుబేషన్ సెంటర్ ఏర్పాటు గురించి బృంద సభ్యులు పరిశో ధనా సంస్థ, బోర్డు సభ్యులతో బృందం అధ్యయనం చేసిందన్నారు స్థానికంగా విలువ ఆధారిత వస్తువులు పరిశ్రమల ఏర్పాటు, ఉత్పత్తుల తయారీ మార్కెటింగ్ వంటి అంశాలపై బృందం కూలంకుశంగా చర్చించిందన్నారు. ఈ కార్యక్రమంలో బోర్డు మార్కెటింగ్ సంచాల కులు దీప్తి, జిల్లాకు చెంది న బృంద సభ్యులు ఎల్ డి ఎం కేశవ వర్మ, జిల్లా ఉద్యాన అధికారి బివి రమణ, పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పన జోనల్ అధికారి రమణారెడ్డి, డిఆర్డిఏ పిడి సాయినాథ్ జయచంద్ర గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఇంచార్జి మంత్రి అచ్చెన్నాయుడుకు ఘన స్వాగతం

**రావులపాలెం , మే 22 ( ప్రభాతవార్త ) :**
అంబేద్కర్ కోనసీమ జిల్లా పర్యటనకు విచ్చేసిన జిల్లా ఇంచార్జ్ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కు రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఘన స్వాగతం పలికారు. ఈ సంధర్భంగా నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. అనంతరం ఆత్రేయపురం మండలం వాడపల్లి దేవస్థానంలో రధశాల నిర్మాణ శంఖుస్థాపనకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బండారు సంజీవ్, గుత్తుల



పట్టాభిరామారావు, చిలువూరి సతీష్ రాజు, మాసాబత్తుల ఆనందరావు, కంఠంశెట్టి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# ఆత్రేయపురం గ్రామ దేవత శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి జాతర మహోత్సవాలు



**ఆత్రేయపురం , మే 22, ( ప్రభాతవార్త ) :**
ఆత్రేయపురం గ్రామదేవత శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి జాతర మహోత్సవాలు గ్రామస్తులు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగాయి. వివిధ సాంస్కృతి కార్యక్రమాలు గరగ నృత్యాలు, బుట్టబొమ్మలు, బాణసంచా కాల్పులు, విద్యుత్ వెలుగుల నడుమ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఏ విధమైన అసాంఘిక కార్యక్రమాలను లేకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసామని తెలిపారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408.
RNI No.64863/96,“Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# పుచ్చకాయ గింజలూ మంచివే !



**వేసవిలో మండుటెండల నుంచి ఉపశమనం పొందాలంటే పుచ్చకాయకు మించిన పండు మరొకటి లేదు దాదాపు 95 శాతం నీటిని నింపుకొన్న ఈ సీజనల్ ఫ్రూట్‌లో శరీరానికి చలువనిచ్చే గుణాలు పుష్కలంగా ఉంటాయి. అయితే చాలామంది ఈ పండును తినేటప్పుడు గింజలను పక్కన పడేస్తుంటారు.**

అయితే ఇలా పుచ్చకాయ గింజలు పడేయడమంటే చేతికందిన పోషకాలను దూరం చేసుకున్నట్లేనని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ప్రొటీన్లు, విటమిన్లు లాంటి పోషకాలు వీటిలో పుష్కలంగా ఉంటాయని వాపోతున్నారు. పండ్లలోనే కాదు.. గింజల్లోనూ! పుచ్చకాయ పండులో ఉన్న పోషక విలువల్లో ఎక్కువ భాగం వాటి గింజల నుంచే లభిస్తుంది. వీటిలో ప్రొటీన్లు, విటమిన్లతో పాటు మెగ్నీషియం, ఐరన్, పొటాషియం, కాపర్, జింక్, మాంగా ఒమేగా 3, ఒమేగా6 ఫ్యాటీ ఆమ్లాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందించడమే కాకుండా చర్మం, జుట్టు సంరక్షణలోనూ కీలక పాత్ర పోషిస్తాయి.

**చర్మ సంరక్షణకు..** ముఖంపై ముడతలు తొలగిపోయి మిలమిలలాడాలంటే పుచ్చకాయ గింజలను డైట్‌లో చేర్చుకోవాల్సిందే అంటున్నారు నిపుణులు. ఇందులోని మెగ్నీషియం, జింక్, ఇతర ఖనిజ చర్మంలోని విష తుల్యాలను తొలగిస్తాయి. వృద్ధాప్య ఛాయలు రాకుండా అడ్డుపడతాయి డైరెక్టుగా తీసుకోవడం ఇష్టం లేకపోతే వేయించుకుని తినచ్చు. ఈ గింజల్లో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది.

**కుదుళ్లు బలంగా..!** చర్మమే కాదు కురుల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ఎన్నో పోషకాలు పుచ్చకాయ గింజల్లో ఉన్నాయి. జుట్టు పొడవుగా పెరిగేందుకు సహకరిస్తాయి. ఈ గింజల్లోని మాంగనీస్ జుట్టు రాలిపోవడాన్ని బాగా నిరోధిస్తుంది. కురులకు మృదువుగా సిల్కీగా మార్చడంలో ఇందులో కాపర్ కీలక పాత్ర పోషిస్తుంది.

**ఎముకల ఆరోగ్యానికి..** సాధారణంగా వయసు పెరిగే కొద్దీ ఎముకలు కూడా బలహీనంగా మారిపోతాయి. చిన్న చిన్న వృత్తి దెబ్బలు తగిలినా చాలా రోజుల పాటు వెంటాడుతుంటాయి. మీరు పుచ్చకాయ గింజలను క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా ఈ సమస్యలను అదిగమించవచ్చు. ఈ గింజల్లోని మెగ్నీషియం, కాపర్, పొటాషియం వంటి పోషకాలు కుదరలను దృఢంగా మార్చుతాయి.

ఇలా తివచ్చు! సాధారణంగా చాలామంది పుచ్చకాయ గింజలను ఎండబెట్టి తింటారు. ఇలా డైరెక్టుగా తినడు ఇష్టం లేకపోతే వేయించుకుని తినచ్చు. అదేవిధంగా వీటిని పొడిగా చేసుకుని వివిధ రకాల ఫ్రూట్ సలాడ్స్, సూప్స్, స్మూతీలలో కలుపుకొని కూడా తీసుకోవచ్చు అంటున్నారు నిపుణులు

**గుండె పనితీరును..** పుచ్చకాయ గింజల్లో పాలీ అన్ శ్యాచురేటెడ్ ఫ్యాటీ ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి.



ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు గుండె పనితీరును మెరుగుపరుస్తాయి. ఇక మాంగనీస్ రక్తపోటులో హెచ్చు తగ్గులను నివారిస్తే.. శరీరంలోని వివిధ భాగాలకు రక్తాన్ని చేరవేయడంలో ఐరన్ కీలక పాత్ర పోషిస్తున్న నిపుణులు. ❐

# మహిళల కథలతో 'బుకర్' ప్రైజ్



**సమాజంలో మహిళలు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఇంత, బయట తమకెదురయ్యే అసమానతలు, అవమానాలను జయించేందుకు నిత్యం పోరాటం చేస్తున్నారు. అలాంటి కొందరు మహిళల కథల్ని 'హార్ట్ ల్యాంప్' పేరుతో ఓ పుస్తకంగా తీసుకొచ్చారు కన్నడ రచయిత్రి బానూ ముష్తఖ్. ప్రపంచ పుస్తక ప్రేమికుల మనసుల్ని కదిలించిన ఈ కథ సంపుటికి తాజాగా 'అంతర్జాతీయ బుకర్ ప్రైజ్ 2025' దక్కింది. 12 లక్షల కథలతో కూడిన ఈ పుస్తకం.. ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం గెలుచుకున్న తొలి 'షార్ట్ స్టోరీ కలెక్షన్'గా నిలిచింది. దీనితో బాను పేరు ప్రపంచవ్యాప్తంగా మార్మోగుతోంది.**

మన చుట్టూ రోజూ ఎన్నో సంఘటనలు జరుగుతుంటాయి. వాటిలో కొన్ని మహిళా సమస్యలూ మన దృష్టికి వస్తాయి. అయినా వాటిని చూసి చూడనట్లుగా వదిలేస్తుంటారు చాలామంది. ఇక కొంతమంది వారికి తోచిన విధంగా వారికి సహాయపడే ప్రయత్నం చేస్తారు. కానీ బానూ ఓ కవి హృదయంతో ఆలోచించారు. ఆ మహిళల సమస్యల్నే కథలుగా కూర్చి ఈ ప్రపంచానికి తెలియజేయాలనుకున్నారు. ఇలా తన ఆలోచననే 'హార్ట్ ల్యాంప్' పుస్తకంగా తీసుకొచ్చారామె.

12 చిన్న చిన్న కథలతో కూడిన పుస్తకమిది. దక్షిణ భారతంలోని పితృస్వామ్య వ్యవస్థలో మహిళలు, బాలికల దైనందిన జీవితాలను ఇది ప్రతిబింబిస్తుంది. ఇందులోని ఓ కథలో భాగంగా.. ఓ మహిళ తన సమస్యలతో విసిగిపోయి ఆత్మహత్య చేసుకుంటుంది. కానీ తన కూతురిని ప్రేమగా హత్తుకున్న మరుక్షణం ఆమె తన మనసు మార్చుకుం టుంది. ఇకపై తన కోసం, తన కూతురి కోసం బతకాలని నిర్ణయించుకుంటుంది. ఇక మరో కథలో భాగంగా.. ఓ భర్త తన భార్యకు ప్రేమతో హీల్స్ తీసుకొస్తాడు. వాటిని ధరించి నడవాలని భార్యను కోరతాడు. అయితే ఆమెకు ఇవి ఇష్టమా? కాదా?, తనకు అనుకూలంగా ఉంటాయా? లేదా? అన్న విషయాలేవీ ఆలోచించు. దీనితో పాదాల్లో నొప్పి పుడుతున్నా వాటిని ధరించే నడుస్తుందామె. ఇలా తన భర్త సంతృప్తి కోసం తన సంతోషాన్ని త్యాగం చేస్తుంది. ఇలా ఒకటి కాదు, రెండు కాదు.. మొత్తంగా 12 కథలతో కూడిన సంపుటి ఇది. వంటగది, పూజగది మొదలు పడకగది దాకా... మహిళలు ఇంట్లో ఎదుర్కొంటున్న హింస/ఇతర సమస్యలను కళ్లకు కడుతుందీ పుస్తకం. బాను దీన్ని కన్నడ భాషలో రాయగా.. కర్ణాటకలోని కొడగుకు చెందిన రచయిత్రి, సాహిత్య అనువాదకురాలు దీపా భష్తి ఇంగ్లీషులోకి అనువదించారు.

**అవే నాకు స్ఫూర్తి!** ప్రపంచ సాహిత్య ప్రియులను ఆకట్టుకున్న 'హార్ట్ ల్యాంప్' తాజాగా ప్రతిష్ఠాత్మక 'అంతర్జాతీయ ప్రైజ్' గెలుచుకుంది. ఇలా లఘు కథలతో కూడిన పుస్తకానికి బుకర్ ప్రైజ్ దక్కడం ఇదే తొలిసారి. కాగా, బాను రచనల్లో ఆంగ్లంలోకి అనువదించిన తొలి పుస్తకం కూడా ఇదే కావాల్సిన విశేషం! ఇలా ఈ ప్రతిష్ఠాత్మక సాహిత్య పురస్కారం అందుకున్న రెండో భారతీయ రచయిత్రిగా చరిత్ర సృష్టించారు బాను. 'నా ఈ లఘు కథలన్నీ మహిళల చుట్టూనే అల్లుకున్నాయి. కులమతాలు, రాజకీయాలు, సమాజం.. వాళ్ల నోళ్లు నొక్కేసి వారిపై ఎలా ఆధిపత్యం చెలాయిస్తున్నాయో ఈ కథల గురించి ప్రపంచానికి తెలియజేయాల న్నారు. మీడియాలో వచ్చిన ఘటనలు, నా చుట్టూ జరిగే సంఘటనలే నాకు స్ఫూర్తి! ఈ మహిళల బాధ, నిస్సహాయత నన్ను తీవ్ర భావోద్వేగాలకు గురిచేశాయి. ఈ ఎమోషన్స్‌లో పుట్టిందే హార్ట్ ల్యాంప్.. అంటూ తనకు బుకర్ తెచ్చిపెట్టిన పుస్తకం గురించి చెప్పారు బాను.

**నాన్న ప్రోత్సాహంతో...** కర్ణాటకలోని హస్సన్ పట్టణంలో 1948లో ఓ ముస్లిం కుటుంబంలో పుట్టారు బాను. మొదట ఉర్దూ మీడియంలో విద్యనభ్యసించినా.. తన ఎనిమిదేళ్ల వయసులో కన్నడ భాష బోధించే పాఠశాలలోకి మారారు. ఏ విషయాన్నైనా సరే.. ఇట్టే గ్రహించే నైపుణ్యాలున్న ఆమె.. కేవలం నెల రోజుల్లోనే కన్నడ భాషపై పూర్తి పట్టు పెంచుకున్నారు. కథలు చదవడం, రాయడంలో చిన్నతనం నుంచే మక్కువ చూపిన బాను ఆమె తండ్రి ఇదే దిశగా ప్రోత్సహించారు. స్కూలింగ్ దశలోనే రచనలపై పట్టు పెంచుకున్న ఆమె.. పెళ్లయ్యాక తన మొదటి లఘు కథను రాశారు. అది అక్కడి ఓ ప్రముఖ పత్రికలో ప్రచురితమైంది. తనకు మంచి పేరు తెచ్చిపెట్టింది. అయినా బాను ఇలా రచనలు చేయడం ఆమె అత్తింటి వారికి నచ్చలేదు. దాంతో ఓ రోజు గొడవ జరిగింది, దాంతో తాను ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు ఓ సందర్భంలో పంచుకున్నారామె. 'నా ఇష్టానికి వ్యతిరేకంగా, సామాజిక కట్టుబాట్లలో మగ్గిపోవడం నాకు ఇష్టం లేదు. అందుకే ఇంట్లో తరచూ గొడవలు జరిగేవి. అలా ఓ రోజు మా అత్తింటి వారితో పెద్ద గొడవైంది. దాంతో ఆత్మహత్య చేసుకుదామని ఒంటిపై పెట్రోల్ పోసుకున్నా. తృటిలో మా వారొచ్చి ఆపారు. చేతిలో ఉన్న అగ్గిపెట్టె లాక్కొని 'ఎందుకిలా చేస్తున్నావ్?' అనడిగారు. ఆపై నా మనసు తెలుసుకున్న నా భర్త నన్ను రచనల దిశగా ప్రోత్సహిం చారు.. అంటూ అప్పటి సంఘటనను గుర్తు చేసుకున్నారు బాను.



**కత్తిపోటుకు వెరవక..!** విప్లవ భావాలున్న బాను.. తన ఆలోచనల్ని కథలుగా, పుస్తకాలుగా రాయడం. ఈ నేపథ్యంలో ఎక్కువగా మహిళా అంశాలను స్పృశించిన ఆమె.. తన కథలతో మహిళా సాధికారతకు కృషి చేస్తున్నారు. అంతేకాదు.. పలు ఉద్యమాలు, ర్యాలీల్లో పాల్గొని నిరసన తెలిపారు. 1980లో కర్ణాటకలో కుల, వర్గ వ్యవస్థల్ని విమర్శిస్తూ సాగిన 'బండయ సాహిత్యం' ఉద్యమంలోనూ పాల్గొని తన నిరసన తెలిపారామె. ఈ విధంగా ఓసారి కత్తి పోటుకు గురై.. దాన్నుంచి క్రమంగా కోలుకున్నారు. ఇప్పటివరకు ఆరు లఘుకథలు పుస్తకాలు, ఓ నవల, పలు వ్యాసాలు, కొన్ని కవితలు రాసిన బాను.. తన రచనలతో ఎంతోమంది స్ఫూర్తి రగిలించారు. ఇందుకు గతంలో 'కర్ణాటక సాహిత్య అకాడమీ', 'దాన 'చింతామణి అత్తిమాబే' వంటి ప్రతిష్ఠాత్మక పురస్కారాలు అందుకున్నారు. ఇక ఇప్పుడు బుకర్ ప్రైజ్‌తో అంతర్జాతీయ స్థాయిలోనూ గుర్తింపు తెచ్చుకున్నారు. ఇక వృత్తిరీత్యా లాయర్ అయిన ఆమెకు మహిళల హక్కుల ఉద్యమకారిణిగానూ పేరుంది.

**రైటర్ ట్రాన్స్‌లేటర్ !** బాను కన్నడలో రాసిన 'హార్ట్ ల్యాంప్' పుస్తకాన్ని ఆంగ్లంలోకి అనువదించి అంతర్జాతీయ సాహిత్య ప్రియులకు దీన్ని చేరువ చేశారు. దీనితో అనువాదం ఆమెకు బుకర్ ప్రైజ్ దక్కింది. ఇలా ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం అందుకున్న తొలి భారతీయ అనువాదకురాలిగా గుర్తింపు తెచ్చుకున్నారు దీప కర్ణాటకలోని కొడగులో పుట్టి పెరిగిన ఆమె.. రచయిత్రిగా, ట్రాన్స్‌లేటర్‌గా పేరు తెచ్చుకున్నారు. ఆమె రాసిన వ్యాసాలు, కథనాలు, పలు జాతీయ, అంతర్జాతీయ పత్రికల్లో ప్రచురితమయ్యాయి. ప్రముఖ కన్నడ రైటర్స్ కోట శివరామ కారంత్, కొడగిన గౌరమ్మ రాసిన నవలలెన్నో ఆంగ్లంలోకి అనువదించారు దీప అవి ఆమెకు అంతర్జాతీయంగా గుర్తింపు తెచ్చాయి. బాను రాసిన 'టహార్ట్ ల్యాంప్' పుస్తకాన్ని అనువదించినందుకు గాను బుకర్ ప్రైజ్ కంటే ముందు "PEN Translates" అవార్డు అందుకున్నారు. ❐

# చర్మం, జుట్టు మృదువుగా..



**కొంచెం కాఫీ తాగితే ఎంత హాయిగా ఉంటుందో.. కాఫీ ప్రియులు తరచుగా చెప్పే మాట ఇది. మూడ్‌ని ఉల్లాసంగా మార్చే కాఫీ సౌందర్య పోషణలోనూ ఉపకరిస్తుందంటున్నారు నిపుణులు. కాఫీ పొడి/గింజల వల్లఎన్నో సౌందర్యపరమైన ప్రయోజనాలున్నాయని చెబుతున్నారు.**

**స్క్రబ్‌గా...** కాఫీపొడి చర్మానికి మంచి స్క్రబ్‌గా పని చేస్తుంది. ఇది చర్మంపై ఉన్న మృతకణాలను సులభంగా తొలగిస్తుంది. ఫలితంగా నిగనిగలాడే మేని మెరుపు సొంతమవుతుంది. ఇందుకోసం స్నానం చేసే సమయంలో కాఫీపొడిని నేరుగా చర్మంపై రుద్దుకుంటే సరిపోతుంది. స్క్రబింగ్ కోసంకాఫీ గింజలను సైతం వాడచ్చు.

**ముడతలు పడకుండా....** చర్మం ముడతలు పడకుండా యాంటీ ఏజింగ్ క్రీంలను ఉపయోగించడం సహజం. ఈక్రమంలో కాఫీ మంచి యాంటీ ఏజింగ్ ఏజెంట్‌లా పనిచేస్తుంది. దీనికోసం రెండు కప్పుల కాఫీ గింజలకు ఒక కప్పు నీటిని, కొన్ని చుక్కలు టీట్రీ నూనెను కలపాలి. ఈ మిశ్రమాన్ని బ్లెండర్‌తో బాగాకలిపి, బ్రష్‌తో ముఖానికి రాసుకోవాలి. కాసేపటి తర్వాత చల్లని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఈ మిశ్రమం చర్మాన్ని బిగుతుగా మార్చడంతో పాటు చర్మం మీద పేరుకున్న మృతకణాలను కూడా తొలగిస్తుంది.

**కళ్ల విషయంలో...** నిద్ర తక్కువ కావడం, ఒత్తిడికి లోనవడం వల్ల కళ్ల కింద నల్లటి వలయాలు వస్తూ ఉంటాయి. వాటి కోసం సహజమైన ఉత్పత్తులతో పాటు మార్కెట్లో దొరికే వాటిని కూడా వాడుతూ ఉంటాం. ఈ క్రమంలో ఒకసారి కాఫీపొడిని కూడా ప్రయత్నించి చూడచ్చంటున్నారు నిపుణులు. కాఫీలో ఉన్న ఔషధ గుణాలు ఒత్తిడిని తగ్గించడంతో పాటు, నిద్ర లేకపోవడం వల్ల అలసటకు గురైన కళ్లను తిరిగి సాధారణ స్థితిని తీసుకొస్తాయి. అలాగే కళ్ల కింద వచ్చే నల్లటి వలయాలను తగ్గించుకోవడానికి మనం ఉపయోగించే క్రీంలో మెత్తగా ఉండే కాఫీపొడి కొద్ది మొత్తంలో కలిపి రాసుకోవాలి. అయితే ఎప్పుడూ కాఫీ పొడిని నేరుగా మాత్రం కళ్ల కింద రాసుకోకూడదు.

**కురుల ఆరోగ్యాన్ని పెంచేలా...**
జుట్టును సంరక్షించుకోవడానికి మనం అనేక రకాల ఉత్పత్తులను ఉపయోగిస్తుంటాం. మరి కాఫీ వల్ల జుట్టుకి కలిగే ప్రయోజనమేంటి అనుకుంటున్నారా? ఇది మంచి కండిషనర్‌గా పనిచేసి జుట్టును మృదువుగా అయ్యేలా చేస్తుంది. దీని కోసం కాఫీపొడిని నీటిలో వేసి బాగా మరిగించాలి. తర్వాత దీనిని ఒక గిన్నెలోకి వడ పోయాలి. ఈ నీటిని జుట్టుకు అప్లై చేసి ఇరవై నిమిషాల తర్వాత శుభ్రం చేసుకోవాలి. కాఫీపొడి జుట్టుకు కలరింగ్ ఏజెంట్‌లా కూడా పనిచేస్తుంది. ❐

# పెరి మెనోపాజ్ ట్రాకర్

మెనోపాజ్.. స్త్రీ పునరుత్పత్తి వయసు అయిపోయిన తర్వాతి దశ. సాధారణంగా మహిళల్లో 47 నుంచి 55 వయసు మధ్య ఈ దశ ప్రారంభమవుతుంది. కానీ ఈ మెనోపాజ్‌కి 5 నుంచి 7 సంవత్సరాల ముందు నుంచే కొన్ని మార్పులు ప్రారంభమవుతాయి. వీటిని గుర్తించడం చాలా కష్టం. ఈ విషయం తెలియక చాలామంది ఆందోళన చెందుతుంటారు. ఇప్పుడు ఈ సమస్యను 'పెరి మెనోపాజ్' ట్రాకింగ్ డివైజ్‌తో సులభంగా గుర్తించవచ్చు. ఈ చిన్న డివైజ్‌ను నడుము భాగంలో అతికించుకుంటే, వెంటనే పెరిమెనోపాజ్ లక్షణాలను తెలుసుకోవచ్చు. దీనిని మొబైల్ యాప్‌తో అనుసంధానం చేసుకొని వాడుకోవచ్చు. ఎపనపటికప్పుడు మెనోపాజ్ లక్షణాలను ట్రాక్ చేస్తూ సమచారం అందిస్తుంది. ❐

# ఊబకాయాన్ని నివారించే యోగర్ట్

అనేక వంటల్లో యోగర్ట్ ఉపయోగిస్తుంటాం. ఇంతకీ యోగర్ట్ రుచికి మాత్రమేనా అంటే కాదు. ఇది మంచి పోషకాహారం. ఇందులో క్యాల్షియం, విటమిన్లు, రైబోఫ్లావిన్, భాస్వరం, మెగ్నీసియం, పొటాషియం విస్తారంగా ఉన్నాయి. ఆరోగ్యనిపుణులు దీన్ని ఇమ్యూనిటీ బూస్టర్ అంటారు. యోగర్ట్‌లో ఎన్ని ఆరోగ్య రహస్యాలు దాగి ఉన్నాయో చూడండి. రక్తంలో చక్కెర స్థాయిని క్రమబద్ధం చేస్తుంది. ఎముకలను దృఢంగా ఉంచుతుంది. చర్మాన్ని ఆరోగ్యంగా, మృదువుగా ఉంచుతుంది. అరుచి, ఆకలి మందగించడం లాంటి సమస్యలను నివారిస్తుంది. ఆహారం త్వరగా జీర్ణమయ్యేలా చేస్తుంది. జీవక్రియను మెరుగుపరుస్తుంది. కడుపుబ్బరం, డయేరియా, మలబద్ధకం లాంటి సమస్యలను నివారి స్తుంది. ఊబకాయం రానివ్వదు. ❐



# ఎండ నుంచి రక్షగా !

**ఎండలు ఎంతలా మండిపోతున్నా మనం బయటకు వెళ్లి తీరాల్సిందే! అలా వెళ్లేటప్పుడు వాటర్ బాటిల్‌ని తీసుకెళ్తున్నారా? అందులో ఉత్తనీరుని కాకుండా ఇవి కూడా జోడించండి. ఎండ నుంచి ఉపశమనంతో పాటు పోషకాలు కూడా అందుతాయి.**



★ నీటిని కొద్దిగ తేనె, నిమ్మరసం, దంచిన అల్లం కలిపితే.. శరీరం నుంచి వ్యర్థాలు బయటకు పోవడంతోపాటు వ్యాధినిరోధకశక్తి పెరుగుతుంది. జీర్ణ సంబంధిత సమస్యలుంటే తొలగిపోతాయి.

★ తరిగిన కీరాదోస ముక్కలు, కచ్చాపచ్చాగా దంచిన పుదీనా ఆకులు కలిపిన నీళ్ల తాగితే ఎండ నుంచి ఉపశమనంతోపాటు, శరీరంలోని మలినాలు బయటకు పోతాయి. బరువు తగ్గడంతోపాటు హైబిపి నుంచి ఉపశమనం ఉంటుంది.

★ సన్నగా తరిగిన ఫైనాపిల్ ముక్కలు, కొబ్బరి ముక్కలు వీటిని నీటికి జోడించి రాత్రంతా ఫ్రిజ్‌లో ఉంచి తెల్లారి తాగి చూడండి. శరీరానికి మేలు చేసే కొవ్వులు అందడంతోపాటు.. ఎండ నుంచి తక్షణ ఉపశమనం కలిగించే ఎలక్ట్రోలైట్లు అందుతాయి.

★ దానిమ్మ గింజలు, దాల్చిన చెక్క వీటిని కలిపి తాగితే బిపి తగ్గి.. వ్యాధినిరోధక శక్తి పెరుగుతుంది.

★ సన్నగా చక్రాల్లా తరిగిన ఆరెంజ్ స్లైసులని నీళ్లలో కలిపి తాగితే బరువు తగ్గడంతోపాటు శరీరం ఎక్కువ సేపు తేమగా ఉంటుంది. ❐

# విశ్వమే ఒక మాయ

ఈ సువిశాల విశ్వమే ఒక మాయ. భూమి తన చుట్టూ తాను తిరుగుతూ సూర్యుని చుట్టూ తిరుగుతూ వుంటుంది. అందుకే ఒక్కోచోట ఒక రకంగా వాతావరణం మారుతూ ఉంటుంది. మనకు పగలు అయినప్పుడు, కొన్ని చోట్ల రాత్రి అవుతుంది. మనకు వర్షం పడితే కొన్నిచోట్ల చల్లని గాలులు విస్తూ ఉంటాయి. ప్రకృతి అంతా ఒకే తీరుగా ఉండదు. ఇలా ఒక వాతావరణం అంటూ ఉండదు. ఈ విశ్వ మాయకు మానవుడు అలవాటు పడుతున్నాడు. జీవన శైలి కూడ ఒక్కో చోట ఒక్కొక్క తీరుగా ఉంటుంది. మన ఆచారాలు, సంప్రదాయాలు ఒక రకంగా ఉంటాయి. పరాయి దేశస్తులవి వేరే విధంగా ఉంటాయి. అయితే చాలా దేశాలలో భారత్‌నే ఇష్టపడుతున్నారు. ఆస్తికులు కావొచ్చు నాస్తికులు కావొచ్చు మారుతున్న కాలానికి అబ్బుర పడవలసిందే. ఆస్తికులు అయితే ఇదంతా దైవలీల అంటారు. నాస్తికులు మాత్రం దీనితో ఏకీభవించరు . ఇది దైవలీల ఎలా అవుతుంది, అంటూ పలు రకాలుగా మాట్లాడుతూ, భూగోళంలో మార్పులు జరుగుతూ ఉంటాయి. సైన్స్ అభివృద్ధి చెందింది అంటూ ఘర్షణకు దిగుతారు. విశ్వం ఒక మాయ అంటే, కాదు అంటారు. ఆకాశంలో మార్పులు, నక్షత్రాలు, చంద్రుడు, సూర్యుడు వగైరా అంతా దైవ కృప అంటూ తమ వాదన సాగిస్తారు ఆస్తికులు. దీనికి ఎంత మాత్రం ఒప్పుపోరు నాస్తికులు. వాదనలు, తర్జన భర్జనలు ఎలా ఉన్నా వాస్తవానికి విశ్వంలో మార్పులు సహజం. ఆ మార్పులు వ్యక్తి జీవన విధానానికి తగ్గట్లుగా మానవుడు నడచుకుంటున్నాడు. నిజానికి ఒక్కో దేశంలో ఒక్కో వాతావరణం ఉన్నప్పుడుమనమే ఇదంతా భగవంతుని లీల అంటూ ఉంటాం. ఆ మాటలు విన్న నాస్తికులు మాత్రం ఇది ప్రకృతి మార్పు అంటారే కాని దైవ లీల అని మాత్రం అనరు. వాళ్ళు ఎంత మాత్రం దైవం అనే మాట ఎత్తరు. మానవుని మేధస్సుతోనే ఇలా జరుగుతోంది. దైవనికి ఇక్కడ స్థానమే లేదు అని ఖరాఖండిగా చెబుతారు. మానవ శక్తి ముందు దైవ శక్తి ఎందుకు కొరగాదు అంటూ మానవునికే ప్రథమ స్థానం ఇస్తారు. ఆ ప్రథమ స్థానం దైవం ఇచ్చిందే అని ఆస్తికుల భావన. మార్క్స్ చెప్పినట్లు చారిత్రక గతి తార్కిక బౌతిక వాదం ఉంది అనేది వీరి ఆలోచన. ఏది ఏమైనా విశ్వం అనేది ఒక మాయ లోకం అది అందరూ భావించవలసిందే. ఆ మాయ లోకంలో మానవులందరూ పావులు. మాయ లోకానికి అనుగుణంగానే మానవులు నడచుకుంటారు.

**- కనుమ ఎల్లారెడ్డి**

ఆధ్యాత్మికం

# ఆరోగ్యానికి పండ్ల రసాలు

**ఆరోగ్యకరమైన జీవితానికి పునాది పసితనంలోనే** పడుతుందంటారు. అయితే ఆ పునాదులను నిర్మించే బాధ్యత మాత్రం తల్లిదండ్రుల చేతుల్లోనే ఉంది. బయట ఎండలు మండుతున్నాయి కొంచెం తాగిస్తే ఏమవుతుందిలే అన్న భావనతో కొంతమంది తల్లిదండ్రులు చిన్న పిల్లలకు కూడా కూల్‌డ్రింక్స్, చక్కెరలు అధికంగా ఉండే పానీయాలు వంటివి ఇస్తుంటారు. కానీ వీటి విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలంటున్నారు నిపుణులు. బాల్యంలో చక్కెర పానీయాలు తాగిన పిల్లలు, భవిష్యత్తులో ఊబకాయం బారిన పడే ప్రమాదం ఉందని స్వాన్సీ యూనివర్సిటీ తాజా పరిశోధనలో వెల్లడైంది. అందుకోసం పరిశోధకులు 14 వేల మంది బ్రిటిసన పిల్లల ఆహారశైలిని పుట్టిన నాటి నుంచి పెద్దయ్యేవరకూ పరిశీలించారు. అందులో సోడా, కూల్‌డ్రింక్‌లు లాంటి పానీయాలు తాగే అలవాటు ఉన్న రెండేళ్లలోపు పిల్లలు 24 ఏళ్లు వచ్చేసనరికి ఊబకాయం బారిన పడానడరట. కెలోరీలు, కొవ్వు, ప్రొటీన్, పంచదారలు ఎక్కువగ ఉండడమే అందుకు కారణం. అయితే, తాజా పండ్ల రసాలను తాగిన పిల్లల్లో ఈ సమస్య లేదట. అంతేకాదు, ఇవి తాగిన పిల్లలు పెద్దయ్యాక కూడా చేపలు, పండ్లు, ఆకుకూరలు తినడం లాంటి మంచి ఆహార నియామాలు అలవరచుకుంటే, ఈ డ్రింగ్స్ తాగిన పిల్లలు బర్గర్లు, పిజ్జాలు, ఫ్రెంచ్ ఫ్రైస్, మాంసం, చాక్లెట్లు, స్వీట్లు వంటివి అధికంగా తినడానికి అలవాటు పడ్డారట. అదే క్రమంలో వారిలో అనేక అనారోగ్యాలకు హేతువైన ఊబకాయానికి దారితీసిందట. అందుకే తొలినాళ్లలోనే పిల్లలకు ఆరోగ్యకరమైన ఆహారపుటలవాట్లు నేర్పించాలి. అవే వారి ఆరోగ్యానికి శ్రీరామరక్ష! ❐



# అందమైన పంచలోహ పట్టీలు



అందెలు,.. ఆడపిల్లలకు రెట్టింపు అందాన్ని తెచ్చిపెడతాయనడంలో సందేహం ఏముంది? ఇవి అమ్మాయిల మనసు దోచుకోవడమే కాదు.. మగవారి గుండెల్లోనూ అలజడి రేపుతుంటాయట. అందుకే కాలి అందియలు ఘల్లుఘల్లుమన రాజహంసలా రావే..గజ్జె ఘల్లుమన్నాదిరో గుండె జల్లుమన్నాదో అంటే సినీ కవులు పట్టాల ప్రత్యేకతను చెప్పకనే చెప్పారు. పట్టీలు, అందియలు, గజ్జెలు..అంటూ ప్రాంతానికో పేరుతో పిలిచే ఇవంటే మగువలకు ఎంతో మురిపెం ఒకప్పుడు పెద్దా, చిన్నా తేడాలేకుండా ప్రతి మహిళా





వీటిని ధరించేవారు. అయితే వీటిల్లో ఎక్కువగా వెండివే కనిపిస్తుంటాయి. ఇవి నాడుల్ని ప్రేరేపితం చేసి ఆరోగ్యంగా ఉంచుతాయనేది పెద్దల నమ్మకం. బంగారాన్ని ధరించేవారు అరుదుగా ఉన్నా.. ఈ మధ్య కాలంలో అచ్చంగా పసిడిని తలపించేలా పంచలోహాలతో చేసిన పట్టీలకూ ప్రాధాన్యం పెరిగింది. పంచలోహాలంటే బంగారం, వెండి, రాగి, జింక్, ఇనుము అనే ఐదు లోహాల కలయిక. ఇవి





అచ్చంగా పుత్తడిని పోలి ఉండటం, మెరుపై ఎక్కువ కాలంల నిలిచి ఉండటంతోవీటితో చేసిన అందెలకూ ఆదరణ లభిస్తోంది. ❐

# 'వృషభ' ఫస్ట్ లుక్

కంప్లీట్ యాక్టర్ మోహన్‌లాల్ పుట్టిన రోజు సందర్భంగా ఫ్యాన్స్‌కు మంచి ట్రీట్ ఇచ్చారు. మాలీవుడ్‌లోనే కాకుండా ప్యాన్ ఇండియా వైడ్‌గా వస్తున్న క్రేజీ ప్రాజెక్టుల్లో వృషభ చిత్రం ఒకటి. అత్యంత భారీ బడ్జెట్‌తో రాబోతోన్న ఈ చిత్రం నుంచి మోహన్‌లాల్ బర్త్ డే సందర్భంగా అదిరిపోయే పోస్టర్‌ను రిలీజ్ చేశారు. వృషభ నుంచి రిలీజ్ చేసిన ఈ మోషన్ పోస్టర్ ఇప్పుడు అందరినీ ఆకట్టుకుంటోంది. ఇందులో మోహన్‌లాల్ కనిపించిన తీరుకు అంతా ఫిదా అవుతున్నారు. మోహన్‌లాల్ ఆహార్యం, కనిపించిన విధానం, ఆ కత్తి పట్టుకున్న తీరు, జుట్టు ఎగురుతున్న స్టైల్



ఇవన్నీచూస్తుంటే ఇందులో ఉత్తమ యోధుడిలా కనిపించబోతోన్నారని పిస్తోంది. నాఅభిమానులకు బర్త్ డే సందర్భంగా ఈ అప్డేట్‌ను అంకితం చేస్తున్నాను. ఇకపై వారి ఎదురు చూపులకు తెరదించినట్టే.. అందరినీ కట్టి పడేసేలా, అందరినీ ఆకట్టుకునేలా వృషభ చిత్రం ఉంటుంది అని మోహన్‌లాల్ పోస్ట్ వేశారు. కనెక్ట్ మీడియా, బాలాజీ టెలిఫిలిమ్స్ సమర్పణలో నంద కిషోర్ రచన, దర్శకత్వంలో వృషభ రాబోతోంది. యాక్షన్, ఎమోషన్, పౌరాణిక గాథలను అద్భుతంగా మిళితం చేసి ఓ దృశ్య కావ్యంలా సినిమాను రూపొందిస్తున్నారు. మలయాళం, తెలుగులో ఏకకాలంలో చిత్రీకరిస్తున్న ఈ మూవీనీ అక్టోబర్ 16, 2025న తెలుగు, మలయాళం, హిందీ, తమిళం, కన్నడ అనే ఐదు భాషల్లో విడుదల చేయనున్నారు.

# 'ఏస్' ప్రిరిలీజ్ ఈవెంట్

వెర్సటైల్ యాక్టర్ మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి హీరోగా ఏస్ అనే చిత్రం మే 23న ఆడియెన్స్ ముందుకు రానుంది. దర్శక, నిర్మాత అరుముగ కుమార్ ఈ మూవీని 7సిఎస్ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై తెరకెక్కించారు. ఈ చిత్రంలో విజయ్ సేతుపతికి జోడిగా రుక్మిణి వసంత్ నటించారు. ఈ చిత్రాన్ని మే 23న రిలీజ్ చేయబోతున్నారు. ఈ సినిమాను శ్రీ పద్మిణి సినిమాస్ బ్యానర్ మీద బి. శివ ప్రసాద్ తెలుగులో విడుదల చేస్తున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రిరిలీజ్ ఈవెంట్‌లో చిత్రయూనిట్ సందడి చేసింది. ఈఈవెంట్‌లో శ్రీ పద్మిణి సినిమాస్ అధినేత దర్శక, నిర్మాత బి. శివ ప్రసాద్ మాట్లాడుతూ, ఏస్ సినిమా ఆల్రెడీ బ్లాక్ బస్టర్ హిట్ అయినట్టు కనిపిస్తోంది. అందరి మొహాల్లో సంతోషం ఉంది. ఈ కథ, కారెక్టర్స్ అన్నీ అద్భుతంగా ఉండబోతున్నాయి. విజయ్ సేతుపతి గారు మళ్లీ అందరినీ ఆకట్టుకోబోతున్నారు. ఆయన చాలా మంచి వ్యక్తి. అన్నీ సెట్ అయితే రొమాంటిక్ డాన్ అనే సినిమాను ఆయనతో త్వరలోనే ప్రకటిస్తాను. ఏస్ సినిమాగానూ అందరికీ ముందుగానే కంగ్రాట్స్. మే 23న ఈ చిత్రం పెద్ద విజయం సాధించబోతోంది అని అన్నారు. మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి మాట్లాడుతూ, అరుముగ కుమార్ నాకు చాలా ఏళ్ల నుంచి తెలుసు. నాకు సినిమాలో మొదటి చాన్స్ ఇచ్చింది కూడా ఆయనే. మళ్లీ ఇప్పుడు ఆయనతో పని చేస్తుండటం ఆనందంగా ఉంది. ఇందులో యాక్షన్, రొమాన్స్ అన్నీ అంశాలు ఉంటాయి. ఈ చిత్రంలో పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. ఈ మూవీ అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది. తెలుగు డబ్బింగ్ చాలా బాగా ఉంది. బి.శివ ప్రసాద్ మల్టీ టాలెంటెడ్. ఆయనకు ఆల్ ది బెస్ట్. మే 23న మా సినిమాను అందరూ చూసి సక్సెస్ చేయండి అని అన్నారు. దర్శక, నిర్మాత అరుముగ కుమార్ మాట్లాడుతూ, ఏస్ సినిమాలో అన్ని రకాల అంశాలుంటాయి. యాక్షన్, రొమాన్స్, ఫన్ ఇలా అన్నీ రకాల ఎలిమెంట్స్ ఉంటాయి. ఫుల్ మీల్స్‌లా ఈ చిత్రం ఉంటుంది. అన్ని కమర్షియల్ అంశాలుంటాయి. విజయ్ సేతుపతి ఆల్ రౌండర్. ఆయన గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. మే 23న మా సినిమాను అందరూ చూడండి అని అన్నారు. దివ్యా పిళ్లై మాట్లాడుతూ, ఏస్ చిత్రంలో నటించడం నాకు ఎంతో ఆనందంగా ఉంది. నాకు ఈ అవకాశం ఇచ్చిన దర్శకుడికి థాంక్స్.




# 'థగ్ లైఫ్' నుంచి సెకండ్ సింగిల్ రిలీజ్



యూనివర్సల్ హీరో కమల్ హాసన్ గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామా 'థగ్‌లైఫ్‌లోని మ్యూజికల్ యూనివర్స్ మరింత స్వీట్ గా మారింది. మణిరత్నం దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ పాన్ ఇండియా మూవీ సింగిల్ "షుగర్ బేబీ" రిలీజ్ అయ్యింది. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ స్వరపరిచిన ఈ పాట ఆడియన్స్ మనసుల్ని కొల్లగొట్టింది. స్లిజీ చార్మ్‌తో పాటు, అదిరిపోయే వైబ్‌తో ఈ పాట, రిథమ్, అటిట్యూడ్ బ్లెండ్‌తో ఓ బోల్డ్ కాక్‌టెయిల్‌లా ఆకట్టుకుంటోంది. రెహమాన్ సంగీతంమ్యాజికల్‌గా వుంది. సాఫ్ట్, మెలోడిక్ బీట్స్ కట్టిపడేసింది. అలెగ్జాండ్రా జాయ్, శుభ, నకుల్ అభ్యంకర్ వోకల్స్‌తోసాంగ్‌ని మరింత లైవ్లీగా మార్చారు. ఒక్కో సింగర్ వారి స్వంత వాయిస్‌టెక్స్చర్‌తో పాటకు ప్రత్యేకఫ్లేవర్‌ను ఇచ్చారు. అనంత శ్రీరామ్ రాసిన సాహిత్యం అదిరిపోయింది. లిరిక్స్ మనసులో నిలిచిపోయేలా వున్నాయి. త్రిషా కృష్ణన్ మెస్మరైజింగ్ బ్యూటీతో కనువిందు చేసింది. ఆమె లుక్స్, గ్రేస్, అన్నీ కలసి తెరపై మ్యాజిక్‌ని సృష్టించాయి. రవికే చంద్రన్ అందించిన విజువల్ ఎస్టెటిక్ టచ్‌తో ప్రతి ఫ్రేమ్ విజువల్ ట్రీట్‌గా కనిపిస్తోంది. రాజ్ కమల్ ఫిలిమ్స్ ఇంటర్నేషనల్, మద్రాస్ టాకీస్, ఈ చిత్రం జూన్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

# 'కలాం' టైటిల్ పోస్టర్ ఆవిష్కరణ

జాతీయ అవార్డు గ్రహీత, మల్టీ టాలెంటెడ్ ధనుష్ మరోసారి తన నటనా ప్రతిభతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యాడు. ఈసారి ధనుష్ భారతదేశ ప్రియతమ మాజీ రాష్ట్రపతి, ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జీవితం ఆధారంగా రూపొందుతున్న ఒక భారీ బయోపిక్‌లో నటించనున్నాడు. ఈ సినిమా టైటిల్ పోస్టర్ ప్రతిష్ఠాత్మకమైన కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఆవిష్కరించబడింది. ఈ చిత్రానికి కలాం అనే టైటిల్‌తో పాటు "ది మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా" అనే ట్యాగ్‌లైన్ ఫిక్స్ చేశారు. ఈ చిత్రాన్ని తానాజీ: ది అన్‌సంగ్ వారియర్, ఆదిపురుష్ లాంటి విజయవంతమైన చిత్రాల దర్శకుడు ఓం రౌత్ రూపొందిస్తున్నారు. ఈ భారీ ప్రాజెక్ట్‌ను అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్, మరియు టీసిరీస్ ఫిల్మ్స్ బ్యానర్ల కింద అభిషేక్ అగర్వాల్, అనిల్ సుంకర, భూషణ్ కుమార్, కృషన్ కుమార్, గుల్షన్ కుమార్, తేజ్ నారాయణ్ అగర్వాల్, నిర్మిస్తున్నారు. డాక్టర్ కలాం జీవితం, భారత అంతరిక్ష, రక్షణ కార్యక్రమాలకు ఆయన చేసిన అమూల్యమైన సేవను ఈ చిత్రం ద్వారా ప్రేక్షకుల ముందుకు తీసుకు రానున్నారు. కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఆవిష్కరించిన కలాం సినిమా టైటిల్ పోస్టర్ అందరినీ ఆకర్షించింది. డాక్టర్ కలాం యొక్క సిల్హౌట్‌తో పాటు, ఒక మిస్సైల్ చిత్రం ఆవిష్కరణాత్మకంగా రూపొందించబడింది, ఇది ఆయన భారత మిస్సైల్ టెక్నాలజీకి చేసిన కృషిని సూచిస్తుంది. భారతీయ సినిమాలో మోస్ట్ టాలెంటెడ్ నటులలో ఒకరిగా గుర్తింపు పొందిన ధనుష్, డాక్టర్ కలాం పాత్రను పోషించేందుకు చాలా ఫిజికల్ బాడీ ట్రాన్స్ ఫర్ మిషన్ అయ్యాడు. ప్రస్తుతం ఈ చిత్రంలో ధనుష్ ప్రధాన పాత్రలో నటిస్తున్నట్లు ప్రకటించినా ఇతర తారాగణం, సాంకేతిక బృందం వివరాలు త్వరలో ప్రకటించబడనున్నాయి. ఈ చిత్రం డాక్టర్ కలాం జీవితాన్ని, ఆయన స్ఫూర్తిదాయకమైన జీవన ప్రయాణాన్ని ప్రపంచానికి చాటి చెప్పే ఒక గొప్ప సినిమాగా రూపొందనుంది.



సాంకేతిక వివరాలు
దర్శకుడు: ఓం రౌత్
నిర్మాతలు: అభిషేక్ అగర్వాల్, అనిల్ సుంకర, భూషణ్ కుమార్, కృషన్ కుమార్, బ్యానర్లు: అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్
ప్రెజెంటర్లు: గుల్షన్ కుమార్, తేజ్ నారాయణ్ అగర్వాల్, టీసిరీస్ ఫిల్మ్స్,
పీఆర్ఓ: వంశీ శేఖర్
మార్కెటింగ్: ఫస్ట్‌షో.




# 'వైభవం' ప్రిరిలీజ్ వేడుక

తమకు జన్మనిచ్చి, పెంచి పెద్ద చేసి ప్రయోజకుల్ని చేయడమే కాకుండా, కార్పొరేట్ ఉద్యోగాలను వదిలిపెట్టి, సినిమా రంగంలో తమ ఉనికిని చాటుకోవాలన్న తమ తపనను కూడా ప్రోత్సహించిన తమమాతృమూర్తిని సాదరంగా సత్కరించుకున్నారు దర్శకహీరో ద్వయం సాత్విక్ రుత్విక్ విద్యాధికులైన ఈ సోదరుల్లో.. తమ్ముడు సాత్విక్ దర్శకుడిగా అన్నయ్య రుత్విక్ హీరోగా పరిచయమవుతూ, తల్లి రమాదేవి నిర్మాతగా రమాదేవి ప్రొడక్షన్స్ పతాకంపై తెరకెక్కిన క్లీన్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ వైభవం ఈ శుక్రవారం (మే 23) ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్, ప్రసాద్ ల్యాబ్‌లో నిర్వహించిన వైభవం ప్రిరిలీజ్ వేడుకలో తమ మాతృమూర్తి రమాదేవిని సాదరంగా సత్కరించుకున్నారు హీరో రుత్విక్ డైరెక్టర్ సాత్విక్. అంతేకాదు తమ మాతృమూర్తే ముఖ్య అతిథిగా వేడుకను నిర్వహించుకు న్నారు. చిన్నప్పటి నుంచి చదువులో, ఆట పాటల్లో అన్నిటా ముందుండి, మంచి ఉద్యోగాలు సంపాదించుకుని, తనకు ఎనలేని పుత్రోత్సాహం పంచి.. తమ ప్యాషన్ కోసం ఉద్యోగాలు విడిచి పెట్టి వైభవం చిత్రంతో సినిమా రంగ ప్రవేశం చేస్తున్న తన బిడ్డలు ఈ రంగం లోనూవిజయబావుటా ఎగురవేస్తారనే నమ్మకం తనకుందనిఅన్నారు. స్వతహా లాయర్ అయిన రమాదేవి తమ మాతృమూర్తి తమ మీద పెట్టుకున్న నమ్మకంవమ్ముకాదని, వైభవం చిత్రం తమకు సినిమా రంగం లోనూ మంచి ఆరంభం ఇస్తుందని హీరోరుత్విక్, దర్శకుడు సాత్విక్ పేర్కొన్నారు.



# ఆకట్టుకుంటోన్న 'కొత్తలవాడి' టీజర్

రాకింగ్ స్టార్ యష్ గురించి ప్రత్యేకమైన పరిచయం అక్కర్లేదు. ఆయన అమ్మ శ్రీమతి పుష్ప అరుణ్‌కుమార్ ఇప్పుడు నిర్మాతగా మారారు. కొత్త టాలెంట్‌ను ఎంకరేజ్ చేయటానికి ఆమె పిఎ ప్రొడక్షన్స్ పేరుతో ఆమె చిత్ర నిర్మాణ రంగంలోకి అడుగు పెట్టారు. కన్నడ చిత్ర పరిశ్రమలో సుప్రసిద్ధ నటుడు డా.రాజ్‌కుమార్, ఆయన సతీమణి పార్వతమ్మ రాజ్‌కుమార్‌ల స్ఫూర్తితో కొత్త బ్యానర్‌ను స్థాపించి కొత్తవారికి అవకాశం ఇవ్వటానికి పుష్ప అరుణ్‌కుమార్ నిర్మాతగా మారారు. పుష్ప అరుణ్ కుమార్ నిర్మాతగా రూపొందించిన తొలి చిత్రం కొత్తలవాడి . టాలెంటెడ్ యాక్టర్ పృథ్వీ అంబార్ హీరోగా నటిస్తోన్న ఈ సినిమా ప్రామిసింగ్ ఫిల్మ్ మేకర్ సిరాజ్ రచన, దర్శకత్వంలో రూపొందుతోంది. గత నెలలో ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ పోస్టర్‌కు అద్భుతమైన స్పందన వచ్చి సినిమాపై అందరిలో ఆసక్తిని రేకెత్తించింది. కొత్తలవాడి సినిమాపై ఉన్న అంచనాలను మరింతగా పెంచుతూ మేకర్స్ టీజర్‌ను విడుదల చేశారు. టీజర్‌ను గమనిస్తే సినిమా పాత్రల్లోని ఇన్‌టెన్సిటీనీ తెలియజేసేలా ఓ సరికొత్త ప్రపంచాన్ని పరిచయం చేశారు. మాస్ అండ్ కమర్షియల్ ఎలిమెంట్స్‌తో టీజర్ ఆకట్టుకుంటోంది. సినిమాటోగ్రాఫర్ కార్తీక్ అందించిన సూపర్బ్ విజువల్స్, అభినందన్ కశ్యప్ కంపోజ్ చేసిన పవర్‌ఫుల్ బ్యాగ్రౌండ్ మ్యూజిక్ ఆడియెన్స్‌ను మెప్పిస్తున్నాయి. కథానాయకుడు పృథ్వీ అంబర్ రగ్డ్, ఎనర్జిటిక్ లుక్ ప్రేక్షకులను ఎంతో ప్రభావవంతంగా మెప్పిస్తోంది. 90 సెకన్ల పాటు ఉన్న ఈ టీజర్ సినిమాపై ఉన్న అంచనాలను మరింతగా పెంచింది. రూటెడ్, పవర్‌ఫుల్ కథతో కొత్తలవాడి సినిమాను మన ముందుకు డైరెక్టర్ సిరాజ్ తీసుకురాబోతున్నారనే విషయం అర్థమవుతుంది. కొత్తలవాడి అనేది కర్ణాటకలోని చామరాజనగర్ జిల్లాలోని గుండ్లుపేట్ తాలూకులో ఉన్న ఒక గ్రామం పేరు,. అందుకనే ఇక్కడ చిత్రం ఎక్కువ భాగాన్ని చిత్రీకరించారు. సినిమా కథకు సంబంధించిన స్థానికత, దాని మూలాలకు నిజమైన రీతిలో ఉండేలా బృందం స్థానిక యాసను కూడా సంభాషణల్లో ఉపయోగించారు. పృథ్వీ అంబార్ హీరోగా నటిస్తోన్న ఈ చిత్రంలో గోపాల్ దేశ్‌పాండే, రాజేష్ నటరంగ, అవినాష్, కావ్య శైవ, మన్సి సుధీర్, రఘు రమణ కొప్ప, చేతన్ గంధర్వ ఇతర పాత్రల్లో నటించారు. పా ప్రొడక్షన్స్ నిర్మిస్తోన్న కొత్తలవాడి చిత్రం ద్వారా ఇద్దరు కొత్త సంగీత దర్శకులను మేకర్స్ పరిచయం చేస్తున్నారు. వికాష్ వశిష్ట సినిమాలోని పాటలకు సంగీతాన్ని అందిస్తుంటే, అభినందన్ కశ్యప్ బ్యాగ్రౌండ్ స్కోర్‌ను అందిస్తున్నారు. రఘు నీనందల్లి సినిమాకు మాటలు రాశారు. రామిశెట్టి పవన్ ఎడిటర్‌గా, దినేష్ అశోక్ పోస్టర్ డిజైనర్‌గా వర్క్ చేస్తున్నారు. రా కంటెంట్‌తో తెరకెక్కుతోన్న కొత్తలవాడి చిత్రంలో భావోద్వేగాలు ప్రధానంగా ఉంటాయి. అలాగే ప్రేక్షకులకు కావాల్సిన కమర్షియల్ ఎలిమెంట్స్ సినిమా రూపొందుతోంది.



# నేడే 'నిశ్శబ్ద ప్రేమ' విడుదల

పలు సూపర్ హిట్ సినిమాలు, వెబ్ సిరీస్‌లతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన హీరో శ్రీరామ్. ఆయన నటించిన కొత్త సినిమా నిశ్శబ్ద ప్రేమ. ఈ చిత్రంలో ప్రియాంక తిమ్మేష్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమాను సెలబ్రైట్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మాత కార్తికేయన్.ఎస్ నిర్మించారు. లవ్ అండ్ రొమాంటిక్ యాక్షన్ ఎంటర్ టైనర్‌గా దర్శకుడు రాజ్ దేవ్ రూపొందించారు. నిశ్శబ్ద ప్రేమ సినిమా ఈ నెల 23న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ సినిమా ట్రైలర్, సాంగ్ లాంచ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొడ్యూసర్ కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్నకుమార్, డైరెక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వీరశంకర్, నిర్మాత చింతపల్లి రామారావు నిర్మాత రాజేశ్ పుత్ర, డిస్ట్రిబ్యూటర్ సుబ్బారెడ్డి తదితరులు అతిథులుగా పాల్గొన్నారు. ప్రొడ్యూసర్ కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్నకుమార్ ట్రైలర్ లాంచ్ చేయగా, డైరెక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వీరశంకర్ సాంగ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వీరశంకర్ మాట్లాడుతూ, నిశ్శబ్ద ప్రేమ చిత్రంతో మా పరిటాల రాంబాబు డిస్ట్రిబ్యూటర్‌గా మారడం సంతోషంగా ఉంది. తమిళంలో ఈ సినిమా పెద్ద సక్సెస్ సాధించింది. 50 కోట్ల రూపాయలకు పైగా వసూళ్లు చేసింది. లవ్ రొమాంటిక్ థ్రిల్లర్‌గా తెలుగు ప్రేక్షకుల్ని కూడా ఆకట్టుకుంటుందని నమ్ముతున్నా. హీరో శ్రీరామ్ మరో మంచి మూవీతో మన ముందుకు రాబోతున్నారు. నిశ్శబ్ద ప్రేమ సినిమా విజయం సాధించాలని కోరుకుంటున్నా అన్నారు. ప్రొడ్యూసర్ కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ, నిశ్శబ్దప్రేమ చాలా మంచి టైటిల్. శ్రీరామ్ మన తెలుగు హీరో. ఆయన రోజాపూలు సినిమా అప్పట్లో సెన్సేషనల్ హిట్ అయ్యింది. వయలెన్స్ కంటే సైలెన్స్‌శక్తి ఉన్నది. నిశ్శబ్ద ప్రేమ సినిమాలో ఒక మంచి మూవీకి కావాల్సిన అన్ని ఎలిమెంట్స్ ఉన్నాయి. ఈ చిత్రం పెద్ద విజయం సాధించాలి. అలాగే నిర్మాత కార్తికేయన్ ఫారెన్‌లో జాబ్ చేస్తూ సినిమా మీద ఫ్యాషన్‌తో వచ్చి ఈ సినిమా రూపొందించారు. ఆయన మంచి అభిరుచి గల నిర్మాత అని అర్థమవుతుంది. అటువంటి ఆయన త్వరలో తెలుగులో కూడా సినిమా తీయాలని కోరుకుంటున్నాను.



# 'రానా నాయుడు సీజన్2' పోస్టర్ లాంచ్

హైదరాబాద్‌లో ప్రముఖమైన ప్రసాద్ సినిమాస్ దగ్గర అభిమానులు, ప్రేక్షకులు భారీగా హాజరయ్యారు. అందరిలో ఉత్సాహం ఉరకలేస్తుంది. ఈ ప్రత్యేకమైన వేడుకలకు విలక్షణ నటుడు రానా దగ్గుబాటి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. వెర్సటైల్, డైనమిక్ యాక్టర్ అర్జున్ రాంపాల్ కూడా ఈ వేడుకల్లో భాగమయ్యారు. నెట్‌ఫిక్స్‌లో సూపర్ హిట్ అయిన సిరీస్ రానా నాయుడు సీజన్2 కోసం ఈ ఇద్దరు స్టార్స్ తమదైన స్టైల్‌లో ఎంట్రీ ఇచ్చేసి రానా నాయుడు సీజన్2 భారీ పోస్టర్‌ను విడుదల చేశారు. రానా నాయుడు సీజన్2 కోసం ఫ్యాన్స్ ఉత్సాహాన్ని మరింత పెంచుతూ సరికొత్త ఫస్ట్‌లుక్‌ను విడుదల చేయటం విశేషం. జూన్13 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానున్న రానానాయుడు సీజన్2పై భారీ అంచనాలు నెలకొన్నాయి. సీజన్ వన్ కంటే సీజన్2 మరింత వైల్డ్‌గా ఉంటుంది అని పేర్కొన్నారు రానా. ఈ సీజన్ మరింత పెద్దదిగా, వ్యక్తిగతంగా ఉంటుంది. రానానాయుడు సీజన్2 కోసం మరోసారి టీమ్‌ను కలవటం చాలా ఆనందంగా ఉంది. పాత్రలు మరింత లోతుగా ఉంటాయి. అవన్నీ గందరగోళంగా అనిపిస్తాయి. అన్నీ విషయాల్లో హద్దులను మరింతగా పెంచాం. మీరు ఇష్టపడిన విషయాలను మరో లెవల్‌కు తీసుకెళ్లాం. మొదటి సీజన్‌కు అభిమానుల నుంచి గొప్ప స్పందన వచ్చింది. ఇప్పుడు సీజన్2కి సంబంధించిన ఫస్ట్ లుక్‌ను అభిమానుల సమక్షంలో ఎక్స్‌క్లూజివ్‌గా విడుదల చేయటం ఆనందంగా ఉంది. నేను నేను రానా నాయుడుగా నటిస్తే, రవుఫ్ పాత్రలో అర్జున్ రాంపాల్ నటించారు. ఇద్దరం ఢీ అంటే ఢీ అనేలా నటించాం. కానీ హైదరాబాద్‌లో నేను హోస్ట్‌గా వ్యవహరిస్తున్నాన్న అని రానా తెలిపారు. అర్జున్ రాంపాల్ మాట్లాడుతూ, రవుఫ్ పాత్రకు జీవం పోయటం చాలా కష్టమైంది. అయితే కరణ్ అన్షుమన్ పట్టుదల, అంకితభావంతో అది సాధ్యమైంది. ఆయన పాత్రల్లో అనేక వేరియేషన్స్ చూపిస్తూ చక్కగా రాశారు. దీని వల్ల నా పాత్రను నేను చేయటం చాలా సులభమైంది. చాలా ఎంజాయ్ చేశాను. ఎలాంటి భయం లేని రానా నాయుడుకి ఈ సీజన్‌లో చాలా కష్టాలుంటాయి. పాత్ర పరంగా నేను చాలా కఠినంగా నటించినప్పటికీ షూటింగ్ సమయంలో నేను రానాతో చక్కగా కలిసిపోయాను. తను చాలా మంచి కోస్టార్. తనతో వర్క్ చేయటం ఎంతో సంతోషాన్నిచ్చింది. ఇక వెంకటేష్ కూడా అలాంటి సరదా వ్యక్తే. సూపర్ టాలెంటెడ్ టీమ్‌తో కలిసి పనిచేశాను. నెట్‌ఫ్లిక్స్‌లో నేను చేసిన మొదటి సిరీస్ కావటంతో చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను. ఈ సీజన్ గొప్పగా రావటానికి మేకర్స్ ఎంతగానో ఇన్‌వాల్వ్ అయ్యారు. మంచి ఔట్‌పుట్ రావటం కోసం దోహదపడ్డారు. కరణ్, సుపర్ణ్, అభయ్.. ఇలా ముగ్గురు దర్శకులతో ఒకేసారి పని చేయటం నాకు కూడా మొదటిసారే. ముగ్గురు వేర్వేరు వ్యక్తులైనప్పటికీ వారి ఆలోచనలు, మేకింగ్ సరిగ్గా ఒకటే అన్నట్లున్నాయి. ఇప్పుడు రానా నాయుడు సీజన్2 ఫస్ట్ లుక్‌తో అభిమానులు సంతోషపడుంటారు. జూన్13కి ఎంతో సమయం లేదు. నెట్‌ఫ్లిక్స్‌ను ట్యూన్ చేసుకోండి అన్నారు. రానా దగ్గుబాటి, వెంకటేష్ దగ్గుబాటి, అర్జున్ రాంపాల్, సుర్వీన్ చావ్లా, కృతి కర్బందా, సుశాంత్ సింగ్, అభిషేక్ బెనర్జీ, డినో మోరియా వంటి తారాగణంతో, రానా నాయుడు సీజన్ 2 ప్రేక్షకులు కోరుకునేడ్రామా, సంఘర్షణ, భావోద్వేగాలతో తుఫాను సందడిని సృష్టించటానికి సిద్ధంగా ఉంది. సుందర్ ఆరోన్ మరియు లోకోమోటివ్ గ్లోబల్ నిర్మించిన ఈ సిరీస్‌ను కరణ్ అన్షుమాన్ క్రియేట్ చేయగా, కరణ్ అన్షుమాన్, సుపర్ణ్ ఎస్. వర్మ, మరియు అభయ్ చోప్రా దర్శకత్వం వహించారు.





మీడియాకు వివరాలు వెల్లడిస్తున్న భూపతిరాజు రవీంద్ర రాజు

# జిఒ నం.4 తో తీవ్ర అన్యాయం

**విజయవాడ, మే 22, ప్రభాతవార్త:** ప్రభుత్వ జారీ చేసిన జీవోనెం.4తో వీఆర్ఓలు, వీఎస్ఎలు, వీఆర్ఏలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆంధ్రప్రదేశ్ విలేజ్ రెవెన్యూ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్ర రాజు అన్నారు. గురువారం విజయవాడలో జరిగిన అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేషనలైజేషన్ ద్వారా వీఆర్ఓలు, వీఎస్ఎలు, వీఆర్ఏలకు డిపార్ట్మెంట్ల హెడ్ల ప్రమేయం లేకుండా సిబ్బందిని తగ్గిస్తూ జీఎస్‌డబ్ల్యూఎస్ వారు జీఓ నెం.4 జీవోను జారీ చేయడం దారుణమన్నారు. నెం.4 జీఓ ప్రకారం క్లస్టర్ విధానం తెచ్చి, రెండు మూడు సచివాలయాలను కలిపి ఒక క్లస్టర్‌గా ఏర్పాటు చేస్తూ, ఒక క్లస్టర్‌కు వీఆర్ఏను, లేదా సచివాలయానికి ఒక విలేజ్ సర్వేయర్‌ను కేటాయిస్తూ ఆదేశాలిచ్చారని, దీనివల్ల రాష్ట్రంలో సుమారు 7500 మంది గ్రామ రెవెన్యూ అధికారులను, మరియు 4722 విలేజ్ సర్వేయర్లను తగ్గిస్తూ ఏ సచివాలయంలోనూ చూపలేదన్నారు. దీంతో పదోన్నతులకు అర్హులైన వీఆర్ఏలకు అన్యాయం జరుగుతుందన్నారు. గ్రామ రెవెన్యూ అధికారులకు రెవెన్యూ శాఖలో ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. ఇప్పటికే రెవెన్యూ శాఖలో వున్న అనేక సమస్యలున్నాయని, వీఆర్వోలను, వీఎస్ఎలను తగ్గించడంతో తమ భవిష్యత్తుపై వారు ఆందోళనలో వున్నారన్నారు. రెవెన్యూ సమస్యలను సర్వేయర్లపై యుద్ధం దారుణమన్నారు. జనాభా ప్రాతిపదికన రైతులు, ప్రజలకు సేవలందించే విషయంలో ఇబ్బందులెదురవుతాయని పలు మార్లు సంబంధిత అధికారులు, మంత్రులందరి దృష్టికి తాము తీసుకెళ్లామన్నారు. ఈ జీవో నెం.4 ప్రకారం ఉంటే ఆయా క్లస్టర్ విధానం ద్వారా తమకు తీవ్రమైన పనిఒత్తిడికి గురై అనారోగ్య సమస్యలొస్తాయని వెంటనే జీఓ నెం4 అమలుపై ప్రభుత్వ పునరాలోచించాలన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఖాళీగా వున్న సీనియర్ అసిస్టెంట్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ పోస్టులను అన్ని టెస్టులు పాసైన గ్రేడ్ 1, గ్రామ రెవెన్యూ అధికారులతో సుమారు 3వేల పోస్టులు భర్తీ చేయాలని, గతంలో ప్రతి తహశీల్దార్‌కు రెండు రెవెన్యూ ఇన్స్పెక్టర్ పుంటే ఇప్పుడు ఒక ఇన్స్పెక్టర్ పున్నారని, దాంతో పలు అర్జీలు, ఎంక్వైరీలు ఆలస్యమవుతాయని, కాబట్టి రెవెన్యూ ఇన్స్పెక్టర్-2 పోస్టులు పునరుద్ధరించాలని, అప్పుడు గ్రేడ్ 1 వీఆర్వోలందరికి న్యాయం జరుగుతుందన్నారు. ఇపుడు పనిచేస్తున్న సుమారు 14వేల మంది గ్రామరెవెన్యూ అధికారుల్లో సుమారు 3వేల మందికి సీనియర్ అసిస్టెంట్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లుగా ప్రమోషన్లిస్తే ప్రభుత్వానికి ఎటువంటి ఆర్థిక భారం పుండదని, ఎందుకంటే ఇప్పటికే గ్రేడ్ 1న, గ్రామ రెవెన్యూ అధికారులంతా సీనియర్ అసిస్టెంట్ స్కేల్లో పున్నందున ఈ ఆర్థిక భారం పుండదన్నారు. ప్రస్తుతం పనిచేస్తున్న గ్రేడ్2 వీఆర్ఓలందరికి గ్రేడ్1, వీఆర్వోలుగా వన్‌టైం సెటిల్మెంట్‌గా ప్రమోషన్లు కల్పించి 2019 ముందు వున్న రెవెన్యూ ఇన్స్పెక్టర్ విధానం ద్వారా ప్రతి రెవెన్యూ విలేజ్‌కు ఒక వీఆర్వోను కొనసాగిస్తే అటు రైతులకు, ప్రజలకు అందుబాటులో వుండి రెవెన్యూ సేవలు పూర్తిస్థాయిలో అందించే అవకాశం వుంటుందని తద్వారా ప్రభుత్వానికి మంచి పేరు తేవడానికి అవకాశం వుంటుందన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అప్పలనాయుడు, కోశాధికారి ఎ మౌళి భాష, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు లక్ష్మి నారాయణ, డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ వీఆర్ఓస్ రాష్ట్ర అధ్యక్షుడు పి ప్రసన్న కుమార్, విలేజ్ సర్వేయర్ రాష్ట్ర నేత బి మధు, జీఎస్‌డబ్ల్యూఎస్ నేత అజయ్‌కుమార్, గ్రేడ్2 వీఆర్ఓ నేత రాజేష్, జోషి, వీఆర్ఏ నాయకులు, రాష్ట్ర నాయకులు నర్సరాజు, అన్ని జిల్లాల అధ్యక్షులు కార్యదర్శులు, అర్జునరావు, నాగేశ్వరరావు, అప్పలనాయుడు, రాంబాబు రంగయ్య, అశోకరెడ్డి, రాజశేఖర్, ఏలేశ్వరరావు, రాష్ట్రంలోని గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితుడి అరెస్ట్

## అవమానభారం భరించలేకే హత్య చేసినట్లు ఒప్పుకున్న వైనం

**విజయవాడ క్రైం,మే 22,ప్రభాతవార్త:** విజయవాడ, మాచవరం పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ నెల 15న జరిగిన హత్య కేసులో నిందితుడైన బుడ్డా మల్లేష్‌ను మాచవరం పోలీసులు గురువారం అదుపులోకి తీసుకున్నారు. విచారణలో శ్రీకాకుళం జిల్లా నందిగామ మండలం ముంద్రా యవలస గ్రామానికి చెందిన నిందితుడు బుడ్డా మల్లేశుకు సుమారు 10 సంవత్సరాల క్రితం హైదరాబాద్‌లో సెంట్రింగ్ పనులు చేస్తున్న శ్రీకాకుళం జిల్లా, పలాస గ్రామానికి చెందిన లక్ష్మణ పరిచయమయ్యాడు. వీరిద్దరూ బాగా స్నేహంగా ఉండేవారు. ఇద్దరు విజయవాడ లోని విజయ్‌నగర్ కాలనీలో నివాసం ఉంటూ ఇద్దరు కలిసి పనులలోకి వెళ్తుండేవారు. లక్ష్మణ ఇంటి లోనే నివసించే మల్లేష్ డబ్బులు ఇవ్వడం లేదని పక్కన పనిచేసే వారి వద్ద అవమానకరంగా లక్ష్మణ మాట్లాడటంతో వారిద్దరు రాత్రి సమయంలో ఇంటిలో ఘర్షణకు దిగగా, క్రింద నివసించే వారు వారిని మందలించి, ఏదైనా ఉంటే ఉదయం చూసుకోమని చెప్పారు. దీంతో మల్లేష్ ఏ విధంగా నైనా తనను హేళన చేస్తున్న లక్ష్మణను చంపేయాలనే ఉద్దేశ్యంతో బయట ఉన్న గడ్డకట్టిన సిమెంట్ దిమ్మను లక్ష్మణ తలపై వేసి చంపి అక్కడి నుండి నర్సాపురం పరారయ్యాడు.


నరసాపురంలో ఉంటే పోలీసులు పట్టుకుంటారని హైదరాబాద్ వెళ్ళిపోదామని నరసాపురంలో లారీ ఎక్కి విజయవాడ వారధి వద్ద దిగి హైదరాబాద్‌కు వెళ్ళటానికి బస్టాండు వైపుకు వెళ్ళే సమయంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతనిని నేడు కోర్టుకు హాజరు పర్చనున్నట్లు పోలీసుల తెలిపారు.

## సరస్వతి పుష్కరాల్లో 8వ రోజు కొనసాగుతున్న భక్తుల రద్దీ

**హైదరాబాద్, మే 22, ప్రభాతవార్త:** భక్తుల రద్దీ కొనసాగుతోంది. సరస్వతి నదీ పుష్కర మహోత్సవాల్లో భాగంగా గురువారం 8వ రోజు ఘనంగా కొనసాగుతోంది. తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద ఎత్తున మన రాష్ట్రం నుండే కాక ఇతర రాష్ట్రాల నుండి పెద్దఎత్తున తరలివచ్చి పుష్కరస్నానాలు ఆచరిస్తున్నారు. పుణ్యస్నానాలు, ప్రత్యేక పూజలు, హారతులతో ఘాట్‌ల పరిసరాలు భక్తిశ్రద్ధలతో మార్మోగుతున్నాయి. భక్తులు అమ్మవారి దర్శనార్థం బారీ క్యూలైన్లలో నిలబడి భక్తినిచాటుకుంటున్నారు. పుష్కర స్నానానికి భద్ర తాదళాలు, పోలీసు సిబ్బంది, వైద్యసిబ్బంది సహా వాలంటీర్లు సమ ర్థంగా సేవలందిస్తున్నారు. భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశమున్న నేప థ్యంలో, అధికారులు అదనపు ఏర్పాట్లు చేపట్టారు. ట్రాఫిక్ నియంత్రణ, నీటి సరఫరా, వైద్యసహాయ కేంద్రాలు, విస్తృతంగా అందుబాటులో తెచ్చారు. పుష్కరాల ముగింపునకు ఇంకా 4రోజులు సమయం ఉన్నందున భక్తులు అధిక సంఖ్యలో వచ్చేఅవకాశం ఉన్న నేపథ్యంలో యంత్రాంగం అన్నిఏర్పా ట్లలో నిమగ్నమయ్యారు. భక్తులు పుష్కరాల్లో పాల్గొనాలని, సూచించిన మార్గదర్శకా లను పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ విజ్ఞప్తి చేశారు.

# దివ్యాంగుల సంక్షేమం కోసం మరిన్ని పథకాలు అమలు చేస్తాం

## తెలంగాణ పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్క



**హైదరాబాద్,మే 22 ,ప్రభాతవార్త:** దివ్యాంగుల సంక్షేమము, ఉన్నతి కోసం మరిన్ని పథకాలు అమలు చేసేందుకు కృషి చేస్తామని పంచాయితీరాజ్‌శాఖ మంత్రి సీతక్క అన్నారు. గురువారం దివ్యాంగుల సంఘం నాయకులు సచివాయంలో కలిశారు. ఇద్దరు దివ్యాంగులు వివాహం చేసుకుంటే రూ లక్ష పథకం అమలు చేసినందుకు ఆమెకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఆర్టీసీ బస్సులు దివ్యాంగులకు ఉచిత రవాణా అంశము ప్రభుత్వ పరిశీలనలో ఉందన్నారు. అర్హుల జాబితాలో దివ్యాంగులుంటే, వారి పేరు మీద ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసేలా నిబంధనలు రూపొందించి ప్రభుత్వానికి నివేదించాలని మహిళా సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్ కు ఆదేశాలు జారీ చేశారు. దివ్యాంగుల పేరు పైన ఇద్దరమ్మ ఇండ్ల మంజూరు, ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే అంశాలను సంబంధిత శాఖ మంత్రులతో, ప్రభుత్వంతో చర్చించి త్వరలో నిర్ణయం తీసుకుంటామన్నారు. దివ్యాంగుల సమస్యలను పరిష్కరిస్తున్న మంత్రి సీతక్కకు దివ్యాంగ సంఘ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక, తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు ధైనంపల్లి మల్లికార్జున్, వికలాంగుల హక్కుల కార్యకర్త రాజేందర్‌తో పాటు దివ్యాంగ సంఘాల ప్రతినిధులు ఉన్నారు.

## అచ్యుతాపురంలో అంతర్జాతీయ సైబర్ నేరగాళ్లు..

# కాల్ సెంటర్ ముసుగులో కార్యకలాపాలు: 33మంది అరెస్టు

## నెలకు 15 నుంచి 20 కోట్లు ఆన్‌లైన్ ఫ్రాడ్స్: జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

**అనకాపల్లి, మే 22, ప్రభాతవార్త:** అచ్యుతాపురంలో అంతర్జాతీయ సైబర్ నేరగాళ్లు ఉలిక్కిపడ్డ పోలీస్ శాఖ.. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రెండేళ్ల నుంచి కార్యకలాపాలు.. నెలకు 15 నుంచి 20 కోట్ల వరకూ ఆన్ లైన్‌లో మోసాలు చేస్తూ నేరగాళ్ల దర్జాగా చేస్తున్న సంపాదన...రెండేళ్లుగా సాగుతున్నా పసిగట్టని వైనం...పోలీస్ నిఘా వ్యవస్థ ఏ తీరుగ ఉందో చెప్పడానికి ఇది ఒక ఉదాహరణ. జిల్లాలోని అచ్యుతాపురం కేంద్రంగా రెండేళ్లుగా నిర్వహిస్తున్న ఫేక్ కాల్ సెంటర్, అంతర్జాతీయ ఇల్లీగల్ సైబర్ సిండికేట్ పై జిల్లా పోలీసులు మంగళవారం దాడులు నిర్వహించి 33 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఇందుకు సంబంధించి గురువారం సాయంత్రం అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మీడియా సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. అచ్యుతాపురం పోలిస్ స్టేషన్ పరిధి లోని భోగాపురం వద్ద చట్టవ్యతిరేక కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని అందిన సమాచారం మేరకు జిల్లా పోలీసు బృందాలు రామన్నపాలెం, ఎదురువాడ, కుమారపురం తదితర మూడు ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించి 30 పురుషులు, 3 మహిళలు వెరసి 33 మందిని అరెస్టు చేశారని తెలిపారు. అచ్యుతాపురం కేంద్రంగా గత రెండేళ్లుగా ఫేక్ కాల్ సెంటర్ నిర్వహిస్తూ యూఎస్ సిటిజన్స్ ను టార్గెట్ చేస్తూ నెలకు రూ.15 నుంచి 20 కోట్ల రూపాయల వరకు ఆన్లైన్ లో మోసాలను చేస్తున్నారని అన్నారు. నార్త్ ఇండియన్స్ ను ఉద్యోగస్తులుగా నియమించుకుని ప్రతి ఉద్యోగికి అమెరికన్లతో ఏ విధంగా మాట్లాడాలో, ఎలా మోసాగించాలో కూడా ట్రైనింగ్ ఇచ్చి ఆన్లైన్ మోసాలు చేస్తున్నారని అన్నారు. వీరికి ట్రైనింగ్ కోసం మిగిలిన రెండు భవనాలను వినియోగిస్తూ మరోక దానిలో రెసిడెన్స్ నిర్వహిస్తున్నారని అన్నారు. మొదట ఫోన్ డైలర్స్ కొంతమంది మాయ మాటలతో మోసం చేయడం తర్వాత బ్యాంకర్ల స్థాయిలో మరి కొంతమంది ఫారెన్ ట్రేడ్ సెంటర్ నిర్వాహకులు వలే మాట్లాడి భయభ్రాంతులకు గురుచేసి తదుపరి ఆన్లైన్ ద్వారా మని లాండరింగ్ చేస్తున్నారని అన్నారు. సదరు కంపెనీలో సుమారుగా 250 వరకు ఉద్యోగస్థులుగా ఉన్నట్లు అంచనా వేస్తున్నామని, ప్రాథమికంగా ఇద్దరు ఫ్లోర్ మేనేజర్లు సహా 33 మందిని అదుపులోకి తీసుకొని విచారణ కొనసాగిస్తున్నామని త్వరలోనే పూర్తి సమాచారాన్ని తెలియజేస్తామని అన్నారు.



మీడియా సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

ఈ కేసు విషయంలో రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్, సీఐడీ, కేంద్ర ప్రభుత్వ బలగాలు పూర్తి సహకారాలు అందిస్తున్నాయని అన్నారు. త్వరలో ఇటువంటి కాల్ సెంటర్ లపై ఉమ్మడి దాడులు నిర్వహించనున్నామని అన్నారు. ఈ సందర్భంగా పరవాడ సబ్ డీఎస్పీ టీమ్ ను అభినందించారు.

ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్, ఈ కేసు దర్యాప్తులో భాగం పంచుకున్న పరవాడడిఎస్పీ వి.విష్ణు స్వరూప్, అచ్యుతాపురం ఎస్.హెచ్.ఓ ఎన్. గణేష్, ఐ.టి కోర్ ఎస్సై సురేష్ బాబు, ఇతరజిల్లా పోలీసు అధికారులు, సిబ్బందిని అభినందించారు.

# పరిపాలనాదక్షుడు చంద్రబాబు నాయుడు: మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

**ఆత్మకూరు (నెల్లూరు), మే 22, ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టీకి పేదరికం నిర్మూలన లక్ష్యంకాగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి, ప్రజాసంక్షేమం రెండుకళ్ళుగా పాలన సాగిస్తున్న పరిపాలనా దక్షుడు చంద్రబాబు నాయుడు అని స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర దేవాదాయ-ధర్మాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన ఆధ్వర్యంలో ఆత్మకూరులో నియోజకవర్గ స్థాయి నిర్వహించిన మినీమహానాడు కార్యక్రమం భారీ ఎత్తున నర్విహించారు. ఈకార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంవిధ్వంసం పాలన సాగించి అప్పులు, ఆర్థిక సంక్షోభం నెలకొనగా కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి తన అనుభవంతో అన్నింటిని సరిచేస్తూ ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ అభివృద్ధి సాధిస్తున్నారన్నారు. అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్ట్ పనులను ప్రారంభించారని, అన్ని ప్రాంతాల్లో మౌళిక వసతులుకల్పిస్తున్నా రన్నారు. పార్టీ పరంగా ఆత్మకూరులో గతంలో నాయకత్వం సరిగా లేక నాయకులు, కార్యకర్తలు అయోమయపరిస్థితిలో ఉండగాచంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తాను ఇక్కడ పోటీ చేయగా పార్టీని గతంలో తాను చేసిన అభివృద్ధిని గుర్తించి ప్రజలు విజయం చేకూర్చారని , ఈ ఏడాదిలో తాను పార్టీపరంగా , అభివృద్ధి, సంక్షేమం పరంగా అందరి సమిష్టి సహకారంతో ప్రత్యేక శ్రద్ధతో కృషి చేస్తున్నానని , సభ్యత్వంలో లక్షా 49వేలతో రాష్ట్రంలో తృతీయ స్థానంలో ఉన్నామని, శాశ్వత సభ్యత్వంలో రాష్ట్రంలో 2వ స్థానంలో ఉన్నామన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వంతో అప్పులు , ఆర్థికసంక్షోభం, విధ్వంస పాలన నెలకొందని , పాలనాదక్షుడు చంద్రబాబు నాయుడు పరిస్థితిని గాడిన పెడుతూ అభివృద్ధి , సంక్షేమం సాధిస్తున్నారని తన వంతు ఆత్మకూరు అభివృద్ధికి బాధ్యతాయుతంగా ఇప్పటికే రోడ్లు, డ్రైన్లు , వసతిగృహాలు ,అతిథిగృహాలు, బైపాస్ రోడ్, సోమశిల ప్రాజెక్ట్ , పలు దేవాలయాలు తదితరాలకు దాదాపు 450కోట్ల రూపాయలు మంజూరు చేయించామని ఆత్మకూరు మున్సిపాల్టీకి ఇప్పటికే 43కోట్లు మంజూరు చేయించగా మరో 100కోట్లతో బైపాస్‌రోడ్, అంతర్గత రోడ్లు తదితరాలకు ప్రతిపాధించానని రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు 37కోట్లుతో పనులు పూర్తిచేయించిన నారంపేట వద్ద ఎంఎస్ఎంఇ పార్క్‌ను ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించారన్నారు. ఆత్మకూరులో విక్రమసింహపురి యూనివర్శిటీ ఏర్పాటు కు , బిసి గురుకుల జూనియర్ కాలేజీ ఏర్పాటుకు , సోమశిల హైలెవల్ కెనాల్ పూర్తిచేసేందుకు ఇతరత్రా అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి చందద్రాబు నాయుడు హామీ ఇచ్చారన్నారు. తొలుత పార్టీ పతాకాన్ని ఎగురవేసిన మంత్రి ఆనం , ఎంపి వేమిరెడ్డి , అబ్దుల్ అజీజ్‌లు పలువురికి సిఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. టిడిపి సభ్యత్వాన్ని స్వీకరించి ఇటీవల మృతిచెందిన ఓ కార్యకర్తకు నారా లోకేష్ ఇచ్చిన హామీ ప్రకారం సమకూర్చిన 5లక్షల రూపాయల చెక్కును మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈసమావేశంలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్ చైర్మెన్ అబ్దుల్ అజీజ్, డిసిసిబి చైర్మెన్ మెటుకూరు ధనుంజయరెడ్డి, రాష్ట్ర తెలుగుమహిళా కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, రాష్ట్ర టిడిపి కార్యదర్శి దావా పెంచలరావ్, టిడిపి నాయకులు వేలూరు కేశవచౌదరి, మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు కేతా విజయభాస్కర్‌రెడ్డి, మునగపాటి సునీత, మెటుకూరు కృష్ణారెడ్డి, కాటంరెడ్డి నర్సింహారెడ్డి, ఆరికట్ల జనార్ధన్‌నాయుడు, చీర్ల వెంకటేశ్వర్లు , కటారి రమణయ్య, గుండ్లపల్లి శ్రీనివాసులుయాదవ్ తదితరులు ప్రసంగించగా మున్సిపల్ చైర్‌పర్సన్ గోపవరం వెంకటరమణమ్మ, వైస్‌చైర్మెన్ సర్దార్, కౌన్సిలర్లు గౌస్‌బాషా, మాదాల శ్రీనివాసులు నాయుడు, కొప్పోలు రమాదేవి, సూరాభాస్కర్‌రెడ్డి, పొడమేకల పెంచలయ్య ,షేక్ మహబూబ్‌బాషా, టిడిపి నాయకులు నలిశెట్టి శీనయ్య, ఏలూరు మాల్యాద్రినాయుడు, కొమ్మి సిద్దులునాయుడు, కొమ్మి రమేష్‌నాయుడు, గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, ఆత్మకూరు మున్సి పాల్టీ, ఆత్మకూరు , ఏఎస్‌పేట, అనంత సాగరం మండల కార్యకర్తలు పాల్గొన్నారు.



గురువారం ఆత్మకూర నియోజకవర్గ మినీ మహానాడులో మాట్లాడుతున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

# విక్టోరియా హోమ్‌ను సందర్శించిన మిస్ వరల్డ్ పోటీదారులు

**హైదరాబాద్, మే 22, ప్రభాతవార్త :** సరూర్‌నగర్‌లోని హెరిటేజ్ భవనం విక్టోరియా హోమ్‌లో 107 దేశాల మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు గురువారం సందడి చేశారు. వారికి అధికారులు, రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. 122 సంవత్సరాల పురాతన విక్టోరియా హోమ్ భవన నిర్మాణాన్ని చూసి అందాల భామలు అబ్బురపడ్డారు. చిన్నారులతో కలిసి సుందరీ మణులు సందడి చేశారు. ఫార్చునర్ హాస్పిటల్ టీ అండ్ ఇన్ఫ్రా లాప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఛారిటీ ఈవెంట్‌లో పాల్గొన్న ముద్దుగుమ్మలు, వీఎం హోమ్‌లో వరల్డ్ లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్, ఏవీ రూమ్‌ను ప్రారంభించారు. వీఎం హోమ్‌లో చదువుకునే అనాథ పిల్లలతో ముచ్చటించిన ముద్దుగుమ్మలు, హోమ్‌లో చదువుకునే 300 మంది అనాథ పిల్లలకు డ్రెస్‌లు, సూట్‌కేస్‌లు, బుక్స్, స్టేషనరీ ఐటమ్స్, కాళ్లకు పట్టగొలుసులు అందించారు. విక్టోరియా హోమ్‌కు వచ్చిన అందగత్తెలను చీర, గోల్డ్ కాయిన్‌తో సత్కరించారు. అంతకుముందు శిల్పారామంలో మిస్ వరల్డ్ కంటెస్టెంట్‌లు సందడి చేశారు.

**ఇందిరా మహిళా శక్తిబజార్‌ను సందర్శించిన మిస్ వరల్డ్ పోటీదారులు**

ఎర్న్,ఎంపవర్, ఎవాల్వ్ సాధనే మా లక్ష్యమని మంత్రి సీతక్క అన్నారు. గురువారం మాదాపూర్ లోని శిల్పారామంలో ఇందిరా మహిళా శక్తి బజారును మిస్ వరల్డ్ పోటీదారులు సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మిస్ వరల్డ్ పోటీదారులను ఉద్దేశించి మంత్రి సీతక్క మాట్లాడుతూ.. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేసే సంకల్పంతో సిఎంరేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. మహిళలకు ఆర్థికస్వేచ్ఛ కల్పించేందుకు మహిళా సంఘాల ద్వారా ఎన్నో రకాల వ్యాపారాలను ఏర్పాటు చేస్తున్నా మన్నారు. మహిళా ప్రగతి సమాజ ప్రగతిఅన్న అంబేద్కర్ ఆశయాన్ని ఆచరణలో చేసి చూపిస్తున్నామన్నారు. మిస్ వరల్డ్ పోటీదారులు తెలంగాణ చారిత్రక సాంస్కృతిక వారసత్వ ప్రదేశాలను సందర్శించడం అభినందనీయమన్నారు. అవి కేవలం చారిత్రక ప్రదేశాలే కావు. కష్టానికి, తెగింపునకు, పోరాటానికి కేంద్రాలన్నారు. నాగరిక చరిత్రలో మొదట మాతృస్వామ్య వ్యవస్థ ఉండేదని, కానీ ప్రపంచం మొత్తం పితృస్వామ్య వ్యవస్థలోకి వెళ్లింద న్నారు. దీంతో మహిళలు తమ ఆర్థిక స్వతంత్రతను కోల్పోయారన్నారు. కానీ కాలం మారిందని, అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. మిస్ వరల్డ్ పోటీలను 72 ఏళ్ళ తర్వాతఏళ్ల తర్వాత తెలంగాణ వేదికవ్వడం మార్పుకు సంకేతమన్నారు. అందం అంటే బాహ్య సౌందర్యం కాదని, అందమంటే అంతర్గత శక్తి సామర్థ్యాలు, మేదస్సు, స్వేచ్ఛ భావన, స్థితప్రజ్ఞత అని వివరించారు. మహిళలు కోల్పోయిన ఆర్థిక స్వతంత్రతను, సాధికారతను తిరిగి సాధించేందుకు ఇందిరా మహిళాశక్తి విధానాన్ని అమలుచేస్తున్నామన్నారు. సాధికారత అంటే విద్యకు, ఉపాధికి, ఆర్థిక శక్తికి, సమాన హక్కులకు అవకాశాలు కల్పించడమని, గ్రామీణ పేదరిక మహిళలకు ఆర్థికంగా చేయూత నిచ్చేందుకు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ మహిళల కలలు, నైపుణ్యం, కష్టపడే తత్వానికి కలబోతగా నిలుస్తోందన్నారు. సుందరీమణులు, గ్రామీణ శ్రామిక మహిళలు సమానమే అని చాటి చెప్పేందుకు మిస్ వరల్డ్ పోటీదారులను ఆహ్వానించామన్నారు.



## కెఆర్ఎంబి ఆదేశాలకు అనుగుణంగా ఎన్ఎస్‌పి నుంచి నీటి విడుదల

**హైదరాబాద్, మే 22,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలకు నాగార్జునసాగర్ ప్రాజెక్టుల నుంచి గురువారం తాగునీటి నీరు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం, నాగార్జునసాగర్‌లో 16.972టిఎంసిలు వినియోగానికి అందుబాటులో ఉన్నాయి. ఇందులో 10.26టిఎంసిలు తెలంగాణకు ,4టిఎంసిలు ఆంధ్రప్రదేశ్‌కు విడుదల చేస్తారు. ఈమేరకు కెఆర్ఎంబి చైర్మన్ ఉత్తర్వులు జారీచేశారు. జూలై 31వరకు శ్రీశైలం రిజర్వాయర్ 800అడుగులు నీటి నిల్వఉండలా చూసుకోవాలని కెఆర్ఎంబి తెలిపింది.

## నాకు ఎలాంటి షోకాజు నోటీసులు రాలేదు

తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుసునీతారావు

**హైదరాబాద్, మే 22, ప్రభాతవార్త:** ఆలిండియా మహిళా కాంగ్రెస్ నుంచి ఇప్పటి వరకు తనకు ఎలాంటి షోకాజు నోటిసులు అందలేదని తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతరావు అన్నారు. గురువారం గాంధీ భవన్‌కు వచ్చిన సునీతరావు మాట్లాడుతూ తనపై కొందరు తప్పుడు ప్రచారం చేస్తు న్నారని, అసలు తాను చేసిన తప్పేందో పార్టీ పెద్దలే చెప్పాలని సునీత రావు కోరారు.

# భూవిస్తీర్ణం, లావాదేవీల మేరకు సర్వేయర్ల నియామకం



## ప్రతి మండలానికి 6 నుంచి 8 మంది సర్వేయర్లు

## నక్షా లేని గ్రామాల్లో గ్రామసభలు పూర్తి: తెలంగాణ మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, మే 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా లైసెన్స్‌డ్ సర్వేయర్ల నియామకం చేపడుతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. తొలివిడతలో ఐదువేల మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లను తీసుకోనున్నట్లు తెలిపారు. నక్షా లేని గ్రామాలు, లైసెన్స్‌డ్ సర్వే యర్ల శిక్షణపై గురువారం మంత్రి అధికారులతో సమీక్షించారు. వీరికి ఈనెల 26వ తేదీ నుంచి ఆయా జిల్లా కేంద్రాల్లోనే శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. రెండు నెలల పాటు వీరికి శిక్షణ ఇస్తామని, దరఖాస్తుదారులు సోమవారం ఆయా జిల్లాసర్వే అధికారులను సంప్రదిం చాలన్నారు. శిక్షణ పూర్తయినవెంటనే ఆయా మండలాల్లో భూవిస్తీర్ణం, భూ లావాదేవీలనుబట్టి 6 నుంచి 8మంది సర్వేయర్లను నియమిస్తామన్నారు. రాబోయే రోజుల్లో ప్రతిగ్రామంలో, మండలంలో, రెవెన్యూ డివిజన్‌లో పట్టణ ప్రాంతాల్లో భూములకు సంబంధించిన అనేక పంచాయితీలను ఈ సర్వేయర్ల ద్వారా శాశ్వత భూ పరిష్కారం చూపుతామన్నారు. రిజిస్ట్రేషన్ సమయంలో ఎమ్మార్వో, సబ్‌రిజిస్ట్రార్ దగ్గర భూములకు సంబంధించిన డాక్యుమెంట్లతో పాటు సర్వే పత్రాన్ని కూడా జతపరచాలని భూభారతి చట్టంలో పేర్కొన్న మంత్రి ఇందుకు అనుగుణంగానే సర్వే విభాగాన్ని పూర్తిస్థాయిలో బలోపేతం చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో నిజాం కాలం నుంచి సర్వే జరగని ఇప్పటివరకు సర్వే రికార్డులు లేని 413 నక్షా గ్రామాలలో రీసర్వే చేపడుతున్నామని ఇందులో భాగంగా ప్రయోగాత్మకంగా మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలం సలార్ నగర్, జగిత్యాల జిల్లా భీర్పూర్ మండలం కొమ్మనాపల్లి (కొత్తది) గ్రామం, ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగుమడ ,ములుగు జిల్లా వెంకటాపురం మండలం నూగురు, సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండలం షాహిద్ నగర్ గ్రామాలను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఐదు గ్రామాల్లో ముందుగా గ్రామసభలు నిర్వహించి సర్వేకు సంబంధించిన అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించామన్నారు. నెలరోజుల్లో ఈ సర్వే ప్రక్రియ పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి నిర్ణయాలు తీసుకున్నా ఏ సంస్కరణలు చేపట్టినా ప్రజాకోణంలో ఆలోచించి తీసుకుంటుందని ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో అధికారులు పనిచేయాలని మంత్రి పొంగులేటి సూచించారు.




# చరిత్ర సృష్టించిన యుఎఇ

## బంగ్లాపై టి20 సిరీస్ విజయం

**న్యూఢిల్లీ:** చారిత్రక ఘట్టానికి షార్జా క్రికెట్ స్టేడియం వేదికైంది. పటిష్టమైన బంగ్లాదేశ్ జట్టును మట్టికరిపించి, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) క్రికెట్ జట్టు తమ మొట్టమొదటి టీ20 అంతర్జాతీయ సిరీస్‌ను కైవసం చేసుకుంది. 3 మ్యాచ్‌ల సిరీస్‌ను 2-1 తేడాతో గెలుచుకుని, యూఏఈ క్రికెట్ చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. ఈ చారిత్రక విజయం యావత్ క్రికెట్ ప్రపంచాన్ని ఆబ్బురపరిచింది. షార్జాలో జరిగిన సిరీస్ నిర్ణయాత్మక మూడో టీ20 మ్యాచ్‌లో యూఏఈ అద్భుతమైన ప్రదర్శనతో బంగ్లాదేశ్‌ను 7 వికెట్ల తేడాతో చిత్తు చేసింది. ఈ విజయంతో టెస్టు హోదా కలిగిన జట్టుపై ద్వైపాక్షి క టీ20 సిరీస్ గెలిచిన తొలి అసోసియేట్ జట్టుగా యూఏఈ రికార్డు సృష్టించింది. షార్జాలో జరిగిన ఆఖరి మ్యాచ్‌లో టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న యూఏఈ, బంగ్లాదేశ్‌ను కట్టడి చేసింది. యువ ఎడమచేతి వాటం స్పిన్నర్ హైదర్ అలీ (3/7) అద్భుత బౌలింగ్‌తో బంగ్లా టాప్ ఆర్డర్‌ను కుప్పకూల్చాడు. తంజిద్ హసన్ (40), జాకర్ అలీ (41) రాణించినప్పటికీ, బంగ్లాదేశ్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 162 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఇక లక్ష్య ఛేదనలో యూఏఈ ఆత్మవిశ్వాసంతో ఆడింది. కెప్టెన్ ముహమ్మద్ వసీమ్ (ప్లేయర్ ఆఫ్ ది సిరీస్-145 పరుగులు) త్వరగానే ఔటైనా, యువ ఆటగాడు అలీషన్ షరాఫు (68 పరుగులు, 47 బంతుల్లో; 5 ఫోర్లు, 3 సిక్సర్లు) అద్భుతమైన ఇన్నింగ్స్‌తో జట్టును విజయతీరాలకు చేర్చాడు. అతనికి ఆసిఫ్ ఖాన్ (41 పరుగులు) చక్కటి సహకారం అందించాడు. వీరిద్దరూ కలిసి అజేయంగా 87 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పడంతో యూఏఈ 19.1 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని అందుకుంది. అలీషన్ షరాఫుకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. కాగా ఈ సిరీస్ ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగింది. తొలి టీ20లో బంగ్లాదేశ్ 27 పరుగుల తేడాతో గెలుపొంది సిరీస్‌లో బోణీ కొట్టింది. అయితే, రెండో టీ20లో యూఏఈ సంచలన ప్రదర్శన చేసింది. బంగ్లాదేశ్ నిర్దేశించిన 206 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించి చారిత్రక విజయాన్ని నమోదు చేసింది. ఇది టీ20ల్లో యూఏఈకి అత్యధిక పరుగుల ఛేదన కావడం విశేషం. దీంతో సిరీస్ 1-1తో సమం అయింది.




# జోకోవిచ్ తొలి విజయం

**న్యూఢిల్లీ:** ఎటిపి 250 జెనీవా ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్‌లో సెర్బియా ప్లేయర్ నోవాక్ జోకోవిచ్ తొలి విజయాన్ని సాధించాడు. ఎటిపి ర్యాంకిగ్స్‌లో 6వ స్థానంలో ఉన్న జోకోవిచ్ ప్రపంచ 134 ర్యాంకర్ పుక్సోవిక్స్‌పై ఆధిపత్య విజయంలో ఒక్క బ్రేక్ పాయింట్ కూడా ఎదుర్కోలేదు. గురువారంతో 38 ఏళ్లు నిండిన జనోకోవిచ్ 24 సార్లు గ్రాండ్ స్లామ్ ఛాంపియన్ నిలిచాడు. జెనీవాలోని క్లే కోర్ట్ సీజన్‌లో గురువారం జరిగిన టోర్నమెంట్‌లో రౌండ్ ఆఫ్ 16 మ్యాచ్‌లో జోకోవిచ్ హంగేరి ఆటగాడు మార్టన్ పుక్సోవిక్స్‌ను ఖంగుతినిపించాడు. పుక్సోవిక్స్‌పై 6-2, 6-3 తేడాతో విజయం సాధించి క్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్నాడు.
ఇక గత నెలలో జరిగిన మాడ్రిడ్ మాస్టర్స్‌లో తన తొలి మ్యాచ్‌లో ఇటాలియన్ అర్నాల్డి జోకోవిచ్‌ను బయటకు పంపాడు. మోంటెకార్లోలో జరిగిన తన తొలి మ్యాచ్‌లో అలెజాండ్రో టాబిలో చేతిలో సెర్బియన్ ఓటమి చెందాడు. కాగా అమెరికన్ టాప్ సీడ్ టేలర్ ఫ్రిట్జ్ కూడా చివరి ఎనిమిది స్థానాన్ని బుక్ చేసుకున్నాడు. ఫ్రెంచ్ ఆటగాడు క్వెంటిన్ హాలిస్‌ను 6-4, 7-6 (7/5) తేడాతో ఓడించాడు.

### మలేసియా మాస్టర్స్‌లో..

# క్వార్టర్ ఫైనల్స్‌కు శ్రీకాంత్

## ఆయుష్, కరుణాకరన్ నిష్క్రమణ

## మిక్స్‌డ్ డబుల్స్‌లో తనీషా-ధ్రువ్ విజయం




**న్యూఢిల్లీ:** మలేషియా మాస్టర్స్- 2025 టోర్నీలో భారత్ ఆటగాడు కిదాంబి శ్రీకాంత్ దూసుకుపోతున్నాడు. ఈ టోర్నమెంట్‌లో శ్రీకాంత్ క్వార్టర్ ఫైనల్స్‌లోకి ప్రవేశించాడు. అయితే ఇదే సమయంలో మరో భారత్ ప్లేయర్లు ఆయుష్ శెట్టి, సతీష్ కరుణాకరన్ టోర్నీ నుండి నిష్క్రమించారు. కౌలాలంపూర్‌లో గురువారం జరిగిన తన రెండో రౌండ్ మ్యాచ్‌లో ఐర్లాండ్‌కు చెందిన నాట్‌న్గన్‌ను భారత్ సీజన్డ్ షట్లర్ ఓడించాడు. ప్రపంచ 33వ ర్యాంక్‌తో 59 నిముషాల పోరాటంలో శ్రీకాంత్ 23-21, 21-17 తేడాతో విజయం సాధించాడు. చాలా కాలంగా ఫామ్‌లో వెనుకబడి ఉండటం వల్ల ప్రస్తుతం ప్రపంచ ర్యాంక్‌లో 65వ స్థానంలో ఉన్న శ్రీకాంత్, చివరి ఎనిమిదవ దశలో ఫ్రాన్స్‌కు చెందిన తోమా జూనియర్ పోపోవ్‌తో తలపడనున్నాడు. కాగా పోపోవ్ మరో భారత్ ఆటగాడు ఆయుష్ శెట్టిని 21-13, 21-17 తేడాతో ఓడించి క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నాడు. అలాగే భారత్‌కు చెందిన మరో ప్లేయర్ సతీస్ కరుణాకరన్ కూడా డబుల్స్ భాగస్వామి క్రిస్టో పోపోవ్ చేతిలో 14-21, 16-21 తేడాతో ఓడి టోర్నమెంట్ నుండి నిష్క్రమించాడు.
ఇక మిక్స్‌డ్ డబుల్స్‌లో తనీషా క్రాస్టో-ధ్రువ్ కపిల ద్వయం 21-17, 18-21, 21-15 తేడాతో ఫ్రాన్స్‌కు చెందిన లియా పలెర్మో-జూలియన్ మైయోపై విజయం సాధించి క్వార్టర్ ఫైనల్‌కు చేరుకుంది. తదపరి ఈ భరత్ ద్వయం చైనా జంట జియాంగ్ జెన్ బ్యాంగ్-వీయా జిన్‌తో తలపడనున్నారు.

# ఇంగ్లండ్ టూర్‌కు భారత్ జట్టు కన్ఫర్మ్

## కెప్టెన్‌గా ఆయుష్, డిప్యూటీగా అభిజ్ఞాన్

**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లే అండర్-19 భారత్ జట్టు ఖరారైంది. జూన్ 24 నుండి జూలై 23 వరకూ సుదీర్ఘ కాలం పాటు భారత్ జట్టు ఇంగ్లండ్‌లో పర్యటించనుంది. ఈ మేరకు దీనికి సంబంధించి 16 మందితో కూడిన జట్టును భారత్ క్రికెట్ నియంత్రణ మండలికి చెందిన జూనియర్ సెలక్షన్ కమిటీ గురువారం ప్రకటించింది. 5 వన్డేలు, 2 మల్టీ డే మ్యాచ్‌లు ఆడేందుకు సెలక్టర్లు 16 మందితో కూడిన జట్టును ఎంపిక చేశారు. ఇందులో భాగంగా తొలుత 50 ఓవర్ల ఫార్మాట్లో వార్మప్ మ్యాచ్ జరగనుంది. అనంతరం ఐదు మ్యాచ్‌ల యూత్ వన్డే సిరీస్‌కు ఇంగ్లండ్ ఆతిథ్యం ఇవ్వనుంది. తదుపరి ఇరు జట్ల మధ్య రెండు మల్టీ డే మ్యాచ్‌లు జరుగుతాయి.
కాగా ఇంగ్లండ్‌లో పర్యటించే భారత్ జట్టుకు ముంబై ఆటగాడు, చెన్నై సూపర్ కింగ్స్ యువ సంచలనం ఆయుష్ మాత్రే కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. అతడికి డిప్యూటీగా అభిజ్ఞాన్ కుందును సెలక్ట్ చేశారు. అలాగే ప్రస్తుత ఐపీఎల్‌లో దుమ్ము రేపిన రాజస్థాన్ రాయల్స్ ప్లేయర్ వైభవ్ సూర్యవంశీకి ఈ జట్టులో చోటు దక్కింది. భారత్ జట్టులో ఆయుష్ మాత్రే (కెప్టెన్), అభిజ్ఞాన్ కుందు (వైస్ కెప్టెన్, వికెట్ కీపర్), హర్వన్ష్ సింగ్ (వికెట్ కీపర్), విహాన్ మల్హోత్రా, మౌల్యరాజ్ సింగ్ చావ్డా, రాహుల్ కుమార్, వైభవ్ సూర్యవంశీ, ఆర్ఎస్ అంబరీష్, కనిష్క్ చౌహాన్, జలాన్ పటేల్, హెనిల్ పటేల్, యుధాజిత్ గుహ, ప్రణవ్ రాఘవేంద్ర, మొహమ్మద్ ఇనాన్, ఆదిత్య రానా, అన్మోల్‌జిత్ సింగ్, స్టాండ్ బై ప్లేయర్లుగా నమన్ పుష్కక్, దీపేశ్, వేదాంత్ త్రివేది, వికస్ల్స్ తివారి, అలంకృత్ రాపోలే (వికెట్ కీపర్) ఉన్నారు.




# ఈ స్టార్స్‌కు ఇదే లాస్ట్ ఐపిఎల్

## ఈ సీజన్ తర్వాత రిటైర్మెంట్




**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ ( ఐపీఎల్)-2025, సీజను 18 జూన్ 3న ముగుస్తుంది. ఇలాంటి పరిస్థితిలో చాలా మంది స్టార్ ఆటగాళ్ళు టోర్నమెంట్‌కు వీడ్కోలు పలికే అవకాశం ఉందని ఊహాగానాలు వస్తున్నాయి. ఈ సంవత్సరం ఐపీఎల్ లీగ్ నుంచి ఏడుగురు క్రికెటర్లు రిటైర్ కావొచ్చని తెలుస్తోంది. ఈ ఏడుగురు క్రికెటర్ల ప్రదర్శన చాలా పేలవంగా ఉంది. దీంతో వచ్చే సీజన్‌కు ముందు ఫ్యాన్స్‌కు బిగ్ షాక్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా ఈ సీజన్ ఎంఎస్ ధోనికి భారీ పరాజయమే మిగిలింది. ధోని బ్యాటింగ్‌లో బాగా రాణించలేకపోయాడు. అలాగే, కెప్టెన్సీలో ప్రత్యేకంగా ఏమీ చూపించలేకపోయాడు. ధోని జట్టు ఐపీఎల్ 2025 నుంచి నిష్క్రమించింది. ఇటువంటి పరిస్థితిలో, ఈ సీజన్ ఎంఎస్ ధోనికి చివరి సీజన్ అని, అతను రిటైర్ కావచ్చునని చెబుతున్నారు. అలాగే ఈ సీజన్ కర్ణ్ శర్మకు చాలా చెడ్డది. బౌలింగ్‌లో అతను పెద్దగా మ్యాజిక్ చూపించలేకపోయాడు. కర్ణ్ వయసు 37 సంవత్సరాలు. దేశవాళీ క్రికెట్ ఆడుతున్నాడు. ఇటువంటి పరిస్థితిలో, ఈ సంవత్సరం తర్వాత రిటైర్మెంట్ ప్రకటించే ఛాన్స్ ఉంది. అలాగే డు ప్లెసిస్ ఈ ఐపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ తరపున ఆడుతున్నాడు. అయితే ఢిల్లీకి ఈ ఆటగాడు పూర్తిగా పరాజయం పాలయ్యాడు. డు ప్లెసిస్ అనేక ఐపీఎల్ జట్ల తరపున ఆడాడు. కానీ ఈ సంవత్సరం అతనికి ఏమాత్రం కలసిరాలేదు. ఇక ఐపీఎల్ 2025 సీజన్ ఇషాంత్ శర్మకు అంత ప్రత్యేకమైనది కాదు. అతనికి అవకాశం వచ్చిన మ్యాచ్‌లలో దారుణంగా విఫలమయ్యాడు. ఇషాంత్‌ను టీం ఇండియా నుంచి కూడా తొలగించారు. ఇటువంటి పరిస్థితిలో, అతను ఇప్పుడు పదవీ విరమణ చేయవచ్చు అని తెలుస్తోంది. మోయిన్ అలీ మోయిన్ అలీ కేకేఆర్ తరపున ఆడాడు. కానీ, అతను విఫలమయ్యాడు. అలీ ఎక్కువ మ్యాచ్‌లు ఆడలేదు. ఆడిన మ్యాచ్‌ల్లో ఈ ఇంగ్లాండ్ స్పిన్నర్ అద్భుతాలు చేస్తాడని భావించారు, కానీ అది జరగలేదు. ఇది అలీకి చివరి సీజన్ కావొచ్చని అంతా భావిస్తున్నారు. ఆర్ అశ్విన్ పదవీ విరమణ చేసిన సంగతి తెలిసిందే. అశ్విన్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. ఈ సంవత్సరం అశ్విన్ చెన్నై జట్టులో చోటు దక్కించుకున్నాడు. కానీ, అతను ప్రత్యేకంగా ఏమీ చేయలేకపోయాడు. ఎక్కువ మ్యాచ్‌లు ఆడే అవకాశం కూడా రాలేదు. ఇటువంటి పరిస్థితిలో, అశ్విన్ ఇప్పుడు ఐపీఎల్ నుంచి రిటైర్ కావొచ్చు. అజింక్య రహానే కోల్‌కతా నైట్ రైడర్స్‌కు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. రహానే కెప్టెన్సీ, బ్యాటింగ్‌లో బాగా రాణించాడు. కానీ అతని జట్టు ఎలిమినేట్ అయింది. కోల్‌కతా నైట్ రైడర్స్ డిఫెండింగ్ ఛాంపియన్‌గా నిలిచింది. ఇటువంటి పరిస్థితిలో, రహానే టీం ఇండియాకు తిరిగి రావడం కష్టమే. కానీ, అతను ఐపీఎల్ నుంచి కూడా నిష్క్రమించవచ్చని కూడా చెబుతున్నారు.

# జానీ ఐవ్ 'ఐఓ'ను ఓపెన్ ఎఐ కొనుగోలు!

**వాషింగ్టన్, మే 22:** చాట్‌జీపీటీ మాతృ సంస్థ ఓపెన్‌ఏఐ (ఓపెన్ ఎఐ), ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) హార్డ్‌వేర్‌లను రూపొందించేందుకు సిద్ధమవుతోంది. అందులో భాగంగానే ఆపిల్ సంస్థ మాజీ డిజైనర్ జానీ ఐవ్ స్థాపించిన ఏఐ డివైజ్ స్టార్టప్ ఐఓను కొనుగోలు చేసింది. దీనికోసం 6.5 బిలియన్ డాలర్లు ఖర్చు ఉత్పత్తులను రూపొందించనుంది. ఐఫోన్, ఐప్యాడ్, మ్యాక్‌బుక్ వంటి ఆపిల్ ఉత్పత్తుల డిజైన్‌లో జానీ ఐవ్ కీలకపాత్ర పోషించారు. ఆయన స్థాపించిన స్టార్టప్‌యే ఐఓ. ఇది ఏఐ ఆధారిత హార్డ్‌వేర్ ఉత్పత్తుల అభివృద్ధిపై పనిచేస్తోంది. ఈసంస్థ కొనుగోలుతో ఓపెన్ ఏఐ హార్డ్‌వేర్ రంగంలో బలమైన పోటీదారుగా నిలవనుంది. అయితే ఎలాంటి హార్డ్‌వేర్‌ను రూపొందించబోతున్నారనే విషయంపై కంపెనీ స్పష్టత ఇవ్వలేదు. తాజా కొనుగోలుపై ఓపెన్‌ఏఐ సీఈఓ శామ్‌ఆల్ట్‌మన్ స్పందించారు. ఇప్పటివరకు కంపెనీ చేసిన అతిపెద్ద



చర్యగా అభివర్ణించారు. దీంతో ఓపెన్‌ఏఐ విలువ లక్ష కోట్ల డాలర్ల వరకు పెరిగే అవకాశం ఉందన్నారు. ఐఓ విభాగానికి ఓపెన్‌ఏఐ ఎగ్జిక్యూటివ్ పీటర్ వెలిండర్ నాయకత్వం వహించనున్నారు. ఈ కొనుగోలు కోసం ఓపెన్ ఏఐ 5 బిలియన్ డాలర్లను ఈక్విటీ రూపంలో చెల్లిస్తోంది. గతంలో ఐఓలో ఓపెన్‌ఏఐ 23 శాతం వాటా కలిగిఉండగా, తాజా నిర్ణయంతో కంపెనీ పూర్తి యాజమాన్యాన్ని సొంతం చేసుకుంది. ఈ కొనుగోలు ద్వారా చాట్‌జీ పీటీ సాంకేతికతను ఉపయోగించి వినూత్న హార్డ్‌వేర్

# భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 22:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. వరుస నష్టాల తర్వాత బుధవారం లాభాలు చవిచూసినసూచీలు.. గురువారం మరోసారి నష్టాల బాట పట్టాయి. రిలయన్స్, ఐటీసీ, ఇన్ఫోసిస్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లలో అమ్మకాల ఒత్తిడి కనిపించింది. ఇంట్రాడేలో సెన్సెక్స్ దాదాపు 1100 పాయింట్ల మేర నష్టపోగా.. నిఫ్టీ 24,500 పాయింట్ల దిగువకు చేరింది. ట్రేడింగ్ చివర్లో కొన్ని రంగాల్లో కొనుగోళ్ల మద్దతు సూచీలను కొంత మేర కోలుకున్నట్టు చేసింది. అయితే ఇండస్ఇండ్ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, అల్ట్రాటెక్ సిమెంట్ మాత్రమే పాజిటివ్ ముగిసిన షేర్లుగా నిలిచాయి. ఆఖర్లో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు కోలుకోవడం ఊరటనిచ్చే అంశం. దిగుమతి ఆధారిత కంపెనీలపై ఇది ప్రతికూల ప్రభావం చూపవచ్చని నిపుణులు భావిస్తున్నారు. సెన్సెక్స్ ఉదయం 81,323.05 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లో కదలాడిన సూచి ఇంట్రాడేలో 80,489.92 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 644.64 పాయింట్ల



నష్టంతో 80,951.99 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 203.75 పాయింట్ల నష్టంతో 24,609.70 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ మరో 42 పైసలు క్షీణించి 86.01గా ఉంది. ఇండస్ ఇండ్ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, అల్ట్రాటెక్ సిమెంట్ మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫిన్‌సర్వ్, టెక్ మహీంద్రా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, ఐటీసీ షేర్లు ప్రధానంగా నష్ట పోయాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 63.99 డాలర్ల వద్ద ట్రేడవగా, బంగారం ఔన్సు 3305 డాలర్ల వద్ద కొనసాగింది. కానీ, మూలధన మద్దతు ఉన్న రంగాల్లో నెమ్మదిగా రికవరీ ఉండొచ్చని విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. ముఖ్యంగా బ్యాంకింగ్, ఎఫ్ఎంసీజీ, ఐటీ రంగాలు కీలకం.

# త్వరలోనే ఎన్ఎస్ఇ ఐపిఒ!

**ముంబై, మే 22:** ఇన్వెస్టర్లు చాలా కాలంగా ఎదురుచూస్తున్న నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఇ ఐపిఒ) పబ్లిక్ ఇష్యూకి మార్గం సుగమం కానున్నట్లు తెలుస్తోంది. మార్కెట్ నియంత్రణ సంస్థ నుంచి త్వరలోనే గ్రీన్ సిగ్నల్ పొందే అవకాశం ఉందని సెబి ఛైర్మన్ తుహిన్ కాంత పాండే స్వయంగా తెలిపారు. ఎన్ఎస్ఈ ఐపీఓకు సంబంధించిన అన్ని పెండింగ్ సమస్యలు త్వరలోనే తొలగనున్నాయన్నారు. ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న సెబి చీఫ్ ఎన్ఎస్ఈ ఐపీఓ గురించి ప్రస్తావించారు. త్వరలోనే అన్ని అవాంతరాలు దాటుకొని ఎన్ఎస్ఈ ఐపీఓకు వస్తుందని తెలిపారు. అయితే ఎప్పటిలోగా ఈ సమస్యలు పరిష్కారమవుతాయనే విషయాన్ని మాత్రం ఆయన వెల్లడించలేదు. రెగ్యులేటరీ ఆందోళన నేపథ్యంలో ఎన్ఎస్ఈ ఐపీఓ ప్రతిపాదన గత ఎనిమిదేళ్లకు పైగా మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి వద్దనే పెండింగ్‌లో ఉంది. సిబ్బందికి ఇచ్చే పరిహారం, క్లియరింగ్ కార్పొరేషన్‌లో యాజమాన్యం, టెక్నాలజీ వంటి అనేక అంశాలపై సెబి పలు ప్రశ్నలు సంధించింది. దీని కారణంగా ఐపీఓ రాక ఆలస్యం అవుతూనే వస్తోంది. అయితే తాజాగా ఎన్ఎస్ఈ తన లిస్టింగ్ ప్రక్రియను పునఃప్రారంభించింది. సెబి వద్ద నో ఆబ్జెక్షన్ సర్టిఫికేట్ (ఎన్ఓసి) కోసం దరఖాస్తు చేసింది. ఎన్ఎస్ఈ 2016 నుంచి ఐపీఓకు రావాలని చూస్తోంది. రెగ్యులేటరీ ఆందోళనల కారణంగా ఈ ప్రక్రియ ఆలస్యం అవుతూ వస్తోంది. 2019లో ఒకసారి, 2020లో రెండు సార్లు, 2024 ఆగస్టులో కూడా ఐపీఓ కోసం అభ్యర్థనలు చేసింది. ఇలా ఐపీఓ ప్రతిపాదన సెబి వద్ద ఎనిమిది సంవత్సరాలకు పైగా నిలిచిపోయింది. ఇదిలా ఉండగా, 2024 బుర్గండీ ప్రైవేట్ హురూన్ ఇండియా 500 జాబితా ప్రకారం, ఎన్ఎస్ఈ విలువ సుమారు రూ.4.7 లక్షల కోట్లుగా ఉంది. దీంతో భారత్‌లోనే 10వ అత్యంత విలువైన ప్రైవేటు కంపెనీగా నిలిచింది. ప్రముఖ స్టాక్ ఎక్స్ఛేంజీలు ఎన్ఎస్ఈ, బీఎస్ఈలు తరచుగా కాంట్రాక్ట్‌ల గడువును మార్చుకుంటున్న విషయం తెలిసిందే. తాజాగా ఎన్ఎస్ఈ ప్రస్తుతం ఉన్న గురువారంగా ఉన్న కాంట్రాక్ట్ ఎక్స్‌పైరీని




మంగళవారానికి మార్చాలని సెబీని కోరినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ఈ కాంట్రాక్ట్ ఎక్స్‌పైరీలపై ఈ నెలలోపు సెబి మార్గదర్శకాలు జారీ చేయనున్నట్లు సమాచారం. ఈ వార్తల నేపథ్యంలో గురువారం మార్కెట్ ముగిసే సమయానికి బీఎస్ఈ షేర్లు 3 శాతం మేర నష్టపోయాయి.

# తయారీ రంగంలో భారత్ ముందడుగు

**న్యూఢిల్లీ, మే 22:** తయారీ రంగంలో భారత్ ఎంతో పురోగతి సాధించిందని, అంతర్జాతీయ ఇన్వెస్టర్లకు ఎంతో ఆకర్షణీయంగా మార్చిందని ఎస్అండ్‌పి గ్లోబల్ పేర్కొంది. అంతర్జాతీయ వాణిజ్యంలో ప్రస్తుతం జరుగుతున్న మార్పులు దీర్ఘకాలంలో భారత్‌కు ప్రయోజనం కలిగిస్తాయని అభిప్రాయపడింది. అభివృద్ధి చెందుతున్న పరిణామాలు, వాణిజ్య సవాల్లకు అనుగుణంగా ఆర్థిక వ్యవస్థలు మారుతున్నందున ఈ అవకాశాన్ని భారత్ సద్వినియోగం చేసుకుని తన తయారీ వృద్ధిని వేగవంతం చేసుకోగలదని, అంతర్జాతీయ సరఫరా వ్యవస్థతో మరింత బలంగా అనుసంధానం కాగలదని ఈ నివేదిక అంచనా వేసింది. స్థానికంగానే విడిభాగాల సమీకరణ, తుది మార్కెట్ల అవసరాలకు అనుగుణంగా ఉండడం, ప్రాంతీయ అనుసంధానత పెంచుకోవడం ద్వారా భారత్ తయారీ రంగం మరిన్ని అదనపు పెట్టుబడులను ఆకర్షించొచ్చని సూచించింది. భారత్ అత్యాధునిక టెక్నాలజీ సామర్థ్యాలు, తయారీ పోటీతత్వాన్ని పెంచుకోవడం ద్వారా తయారీలో అదనపు ఉపాధి అవకాశాలను కల్పించొచ్చని పేర్కొంది. సరఫరా వ్యవస్థ వైవిధ్యంలో భాగంగా మధ్యకాలం నుంచి దీర్ఘకాలంలో భారత్‌కు ప్రయోజనం లభిస్తుందని వివరించింది. 2024-25లో భారత జిడిపి వృద్ధి నిదానించినప్పటికీ ప్రపంచంలో వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా ఉన్నట్లు గుర్తు చేసింది. భారత వృద్ధిలో ఎగుమతులపై ఆధారపడడం మోస్తరుగానే ఉన్నట్లు తెలిపింది. ఈ సానుకూలత వల్లే అంతర్జాతీయ వాణిజ్యం, టారిఫ్ విధానాల్లో ప్రస్తుతం కొనసాగుతున్న మార్పుల ప్రభావం భారత్‌పై పెద్దగా ఉండబోదని పేర్కొంది. భారత స్థూల జిడిపిలో తయారీ విలువ 17.2 శాతంగా ఉన్నట్లు తెలిపింది. ఇటీవలి తయారీ పిఎంఐ గణాంకాలు పటిష్టంగా ఉండడాన్ని ప్రస్తావించింది.



# వాణిజ్యం

## చమురుకు పెరిగిన డిమాండ్

**న్యూఢిల్లీ, మే 22:** దేశీయంగా చమురు వినియోగం వచ్చే దశాబ్ద కాలం పాటు గణనీయంగా పెరగనుంది. వార్షికంగా 4శాతం చొప్పున వృద్ధి చెందనుంది. ఎస్అండ్‌పి గ్లోబల్‌లో కమోడిటీ ఇన్‌సైట్స్ ఈ మేరకు అంచనాలు వెలువరించింది. దీని ప్రకారం 2025లో ఇప్పటి వరకు ఆయిల్ వినియోగం రోజుకు 4.8మిలియన్ బ్యారెళ్లుగా ఉంది. గతేడాది ఇదే వ్యవధితో పోలీస్తే 4.3శాతం పెరిగింది. చమురు ఎగుమతి దేశాల నుంచి సరఫరా పెరగడం, అంతర్జాతీయంగా డిమాండ్ కాస్త మందగించడం వంటి అంశాల కారణంగా ఈ యేడాది చమురు రేట్లు కొంత నెమ్మదించినట్లు సంస్థ హెచ్ ఆఫ్ ఇండియా కంటెంట్ (క్రాస్ కమోడిటీస్) పులకిత్




అగర్వాల్ తెలిపారు. మెరుగైన ఆర్థిక వృద్ధి వంటి సానుకూలాంశాలతో భారత్‌లో ఆయిల్‌కు డిమాండ్ పెరుగుతోందన్నారు. అంతర్జాతీయంగా భారత్‌కి మరింత ప్రాధాన్యం లభిస్తోందని వివరించారు. రష్యా నుంచి వరుసగా నాలుగో యేడాది కూడా నిరాటంకంగా సరఫరా కొనసాగుతున్న నేపథ్యంలో ముడి చమురు కొనుగోళ్లకు మనకు మరిన్ని వనరులు అందుబాటులో ఉంటున్నాయని పేర్కొన్నారు. పర్యావరణహిత ఇంధనాల వ్యయాలు ఎంత తక్కువగా ఉంటే అంత వేగంగా వాటి వైపు మళ్లడం ఉంటుందని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గౌరి జోహార్ చెప్పారు. ఈ విషయంలో వివిధ టెక్నాలజీలను వినియోగంలోకి తెచ్చేందుకు ప్రభుత్వ విధానాలు, నియంత్రణ సంస్థల నిబంధనలు, కార్పొరేట్ల చొరవ మొదలైన అంశాలన్నీ కీలక పాత్ర పోషిస్తాయన్నారు. అయితే హరిత ఇంధనాల వైపు మళ్లినంత మాత్రాన పాత ఇంధనాల వినియోగం పూర్తిగా నిలిచిపోతుందడానికి లేదని తెలిపారు. బొగ్గు నుంచి చమురుకు మారినప్పటికీ ప్రపంచంలో బొగ్గు వినియోగం ఆగిపోలేదన్నారు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.